


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 296 పేజీలు: 12 వెల: 8.00

26న 'మహా' సిఎం ప్రమాణ స్వీకారం 5

15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా 6

# ఎవరిది వారికే

## అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

### వయనాడ్‌లో 4.08 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపు



**వాయనాడు, నవంబరు 23:** ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించి అరంగేట్రంలోనే అపూర్వ విజయం సాధించి ప్రియాంక గాంధీ వాద్రా పార్లమెంటులోకి అడుగుపెడుతున్నారు. గాంధీనెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాలకు పరిచయమైన ప్రియాంక తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసి ఘనవిజయం సాధించారు. నానమ్మ ఇందిరాగాంధీ పోలికలతో నేత చీరల్లోప్రచారక్తగా ప్రారంభించిన ఆమె రాజకీయ ప్రయాణం

>>2



## ఏక్‌హైతో సేఫ్‌హై

### అదే ఇపుడు దేశంలో మహామంత్రం

### బిజెపి నేతల సంబురాల సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 23:** దేశవ్యాప్తంగా ఇపుడు మహామంత్రంగా ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం పనిచేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహారాష్ట్రలో బిజెపి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆనందోత్సాహాల సభకు మోడీ హాజరయ్యారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సభలోమోడీ మాట్లాడుతూ మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలన,నిజమైనసామాజిక న్యాయమే

>>2



## మహాయుతికే మళ్లీ 'మహా' పట్టం


### మూడింట రెండు వంతుల మెజారిటీతో ఎన్డీయే కూటమి మహా ప్రభంజనం

### బిజెపికి అత్యధికంగా 132 సీట్లు, రెండు, మూడు స్థానాల్లో షిండే శివసేన, అజిత్ ఎన్సీపి.. కాంగ్రెస్ 10 సీట్లకే పరిమితం

| మహారాష్ట్ర | 288 |
|---|---|
| మహాయుతి | 235 |
| మహావికాస్ అఘాడి | 49 |
| ఇతరులు | 4 |

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో అందరి ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు అనుగుణంగానే మహాయుతి హవా చాటిచెప్పింది. కూటమిలోని అన్ని పార్టీలకంటే బిజెపిఅత్యధిక స్థానాలు గెలిచింది.మొత్తం 288 స్థానాలకుగాను మహారాష్ట్రలో బిజెపి ఆద్వర్యంలోని

>>2



## గిరిజన కోట సోరెన్‌దే

### 56 స్థానాలతో మెజార్టీ మార్కు దాటిన జెఎంఎం కూటమి.. బిజెపి 24 సీట్లకే పరిమితం

### ఎగ్జిట్ పోల్స్‌ను తారుమారు చేసిన ఫలితాలు

**రాంచి, నవంబరు 23:** గిరిజన కోటలో మళ్లీ జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత జయకేతనం ఎగురవేసారు. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్న జార్ఖండ్ రాష్ట్రంలో రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో జెఎంఎం కూటమి 56 స్థానాల్లో గెలిచి మ్యాజిక్‌మార్కునుసైతం దాటేసింది. బిజెపి కేవలం 24 స్థానాలకే పరిమితం కాగా ఇతరులు ఒక్కస్థానంలో మాత్రమే గెలిచారు. ఎన్నికలకుముందు ఈడీకేసులతో అరెస్టు అయి తర్వాత బెయిల్‌పై వచ్చి మళ్లీ సీఎం పగ్గాలుచేపట్టిన జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ రాష్ట్రంపై తన పట్టును మరోసారి నిరూపించారు. ఈడీ కేసులు అరెస్టులు తిరుగుబాట్లు, ప్రత్యర్థుల వ్యూహాలు వంటి అనేక సవాళ్లు ఎదుర్కొన్న జెఎంఎం ఎగ్జిట్‌పోల్ అంచనాలను తల్లకిందులుచేసూనత సూపర్‌హిట్‌కొట్టింది. హేమంత్, కల్పనాల జోడీ అనూహ్య విజయం సాధించింది. భాగస్వామ్య ప్రధాన పార్టీ కాంగ్రెస్ ఆశించిన మద్దతు ఇవ్వకున్నా సంక్షేమపథకాలు, ఆదివాసి సెంటిమెంట్‌పైనే విశ్వాసం పెంచుకున్న సోరెన్‌ప్రభుత్వం అనుకూల ఫలితాలుసాధించింది. హేమంత్‌అరెస్టును రాజకీయ ప్రేరేపితచర్యగా ఆరోపించి విజయం సాధించింది. ఆదివాసి సెంటిమెంట్ తనవైపునకు తిప్పుకోవడంతోపాటు మహిళలకు నెలనెలా వెయ్యిరూపాయలు ఇచ్చే ముఖ్యమంత్రి మైయ్యాసమ్మాన్‌యోజన భారీ లాభం చేకూర్చింది. ఈ మొత్తం 2500కు పెంచుతామని సోరెన్‌ప్రకటించింది. సర్నాను ప్రత్యేక మతంగా గుర్తించాలని కేంద్రానికి లేఖరాయడం కూడా కలిసొచ్చింది.

| జార్ఖండ్ | 81 |
|---|---|
| జెఎంఎం + కాంగ్రెస్ | 56 |
| బిజెపి కూటమి | 24 |
| ఇతరులు | 1 |

>>2

# స్వర్ణాంధ్రకు 10 సూత్రాలు

### • రాష్ట్రాన్ని పేదరిక రహితం చేస్తాం • సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం • కొత్త విజన్‌తో ప్రజలను ముందుకు నడిపిస్తాం • రైతు సంక్షేమమే లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్రప్రదేశ్-2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామని సిఎం చంద్రబాబు తెలిపారు. పది సూత్రాలపైనే ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సిఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితోపాటు అగ్రిటెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. "ఎక్స్" వేదికగా పేదరికం లేని రాష్ట్రం కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. డీప్ టెక్, స్వచ్ఛ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సిఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాలను దూరదృష్టితో ఆలోచిస్తుంది. ఇప్పటి వరకు 5 సార్లు ఈ విజన్ డాక్యుమెంట్‌పై పారిశ్రామిక వేత్తలు, ప్రజలతో మాట్లాడాం. త్వరలోనే దీన్ని ప్రారంభిస్తాం. 464 మండలాలు, 106 మున్సిపాలిటీలు, 1.18 కోట్ల మంది ప్రజలతోమాట్లాడి, 10,078 సమావేశాలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, విద్యార్థులను అందరినీ భాగస్వాములను చేశాం. మొత్తంగా 17 లక్షల మంది విజన్‌కు వారి అభిప్రాయాలు తెలిపారు. అందులో 56 శాతం మంది మహిళలు స్పందించారు. 28 శాతం మంది విద్యార్థులు, యువత, 17 శాతం రైతులు, 5 శాతం సీనియర్ సిటిజన్స్ సూచనలు ఇచ్చారు. దేశంలో ఎన్నో విజన్లు తయారు చేశారు గానీ 17 లక్షల మంది భాగస్వాములు కావడం ఇదేప్రథమం. 10 ప్రధాన సూత్రాలతో ముందుకెళ్తున్నాం. దీనిపైనే మన ఆర్థికవ్యవస్థ, భవిష్యత్ ఆధారపడి ఉంది. పేదరిక నిర్మూలన, ఉద్యోగాలు, స్కిల్స్ మానవ వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ, వ్యవసాయంలో టెక్నాలజీ, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, విద్యుత్‌ఇంధనాల ఖర్చు తగ్గింపు, ఉత్పత్తిని పెంచడం, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్నాలజీ సూత్రాలతో ముందుకెళ్తున్నాం. పేదరిక నిర్మూలనకు ఏంచేయాలో ఆలోచిస్తున్నాం. 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పించడమే ఈ విజన్ ప్రకారం బాధ్యత తీసుకుంటాం. మానవ వనరుల అభి వృద్ధి జరగాలి. అందరికీ తిండి పెట్టే రైతులు కష్టాల్లో ఉన్నారు. రైతుల పెట్టుబడి వ్యయం తగ్గిస్తాం. అందరిలో గౌరవంగా ఉండేలా చేస్తాం. టెక్నాలజీ ప్రోత్సహించి రైతులను ఆదుకుంటాం. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్‌లో మన దేశం చేసే వ్యయం 14 శాతంగా ఉంది. భవిష్యత్తులో పెట్రోల్, డీజల్ వాడకం తగ్గుతుంది. ఎలక్ట్రిక్ వెహికల్ వినియోగం పెరుగుతుంది. మన ఉత్పత్తులకు బ్రాండ్ లేకపోవడం వల్ల అదనపు అదాయం రావడం లేదు. ఏపీలో తయారయ్యే ప్రతి వస్తువుకు బ్రాండ్ తీసుకొస్తాం. డిసెంబరు 1 నుంచి నేను కూడా గేర్ మార్చుతా. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకుని చరిత్ర సృష్టించాలి. మనం స్వర్ణాంధ్ర 2047 నినాదంతో ముందుకెళ్లాలని అన్నారు. ఎమ్మెల్యేలపై బాధ్యత ఉందని, నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించారు. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలని తెలిపారు. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారని చంద్రబాబు తెలిపారు.

మాజీ సిఎం జగన్ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు చేయనన్ని తప్పులు చేసారని చంద్రబాబు మండిపడ్డారు. వ్యవస్థలన్నీ పూర్తిగా విధ్వంసం అయ్యాయన్నారు. గతంలోనే విజన్ 2020 అని



తయారు చేసి పాలనలో అమలు చేశామని గుర్తు చేశారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావించడానికికూడా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోందని, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామనిచెప్పారు. మరొకరు ఇలాంటి తప్పులు

>>2

## ఘోర ప్రమాదం

## బస్సు, ఆటో ఢీకొని ఏడుగురు దుర్మరణం

### ఆరుగురికి తీవ్ర గాయాలు

### గార్లదిన్నె మండలంలో ఘటన

### మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

**గార్లదిన్నె, నవంబరు 23 ప్రభాతవార్త:** వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలిలో ఇద్దరు మృతి చెందగా హాస్పిటల్‌కు తీసుకెళ్తుండగా మరో ఇద్దరు, చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసుపల్లె వద్ద చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లాలోని కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గార్లదిన్నె పని కోసం వచ్చారు. పని ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.మృతులు తాతయ్య (55), చిననాగమ్మ (48), రామాంజనమ్మ (48), పెదనాగమ్మ (60), కొండమ్మ, జయరాముడు, చిననాగన్నగా గుర్తించారు. ఘటనాస్థలిని జిల్లా ఎస్పీ, డిఎస్పీ వెంకటేశ్వరులు పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు

>>2

## 'సత్యసాయి' సేవా ప్రస్థానం మానవాళికి ఆదర్శం

### గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసలు



వేదికపై మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్‌నజీర్

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ పుట్టపర్తి సత్యసాయి మానవీయ సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. శనివారం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో సత్య సాయి బాబా 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్య సాయి సమాధిని దర్శించుకున్నారు. అనంతరం సాయి కుల్వంత్ హాలులో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. తొలుత సత్యసాయి మహా సమాధిని రాష్ట్ర గవర్నర్ సందర్శించి, సాయి కుల్వంత్ హాలులో వైభవోపేతంగా నిర్వహించిన బాబా 99వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. గవర్నర్‌తో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, ఎమ్మెల్యేలు మడకశిర ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవఅని సత్యసాయి ఉద్బోధించారని, మన దేశం బహుళ విశ్వాసాలు గల గొప్ప సాంస్కృతి, సాంప్రదాయాలను కలిగి ఉందన్నారు. మానవాళిని సన్మార్గంలో నడిపించిన ఎందరో ఋషులు, మునులు, సూఫీలు, ఆచార్యులు సాధువులు ఉన్నారని, మన కాలంలో, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సుసంపన్నమైన భారతీయ సంస్కృతిని ప్రతిబింభిస్తూ, లక్షలాది మందిని సేవా మార్గంలో చైతన్యపరుస్తూ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపిన ఒక అద్భుతమైన ఉదాహరణగా పేర్కొన్నారు. బాబా ఎప్పుడూ ఆధ్యాత్మికతను బోధించినా, ఏ కొత్త మతాన్ని బోధించలేదని, కానీ మతాల శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహించారన్నారు. సత్యసాయి ప్రేమధారు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయినట్లు తెలిపారని, మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వాతావరణ మార్పుపై బాధ్యతాయుతమైన సంస్థగా సత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్, సేవా ఆర్గనైజేషన్,'శ్రీ సత్య

>>2

## మరాఠా గడ్డపై 'పవన్ తుఫాన్'!

### ప్రచారం చేసిన అన్ని సీట్లలో ఎన్డీయె అభ్యర్థులు గెలుపు

### మహారాష్ట్రలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన డిప్యూటీ సిఎం



**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాష్ట్ర ఎన్నికల్లోనూ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సత్తా చాటారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో బిజెపి తరుపున 5 నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేశారు. పవన్ ప్రచారం చేసిన ప్రతి నియోజకవర్గంలోనూ బిజెపి విజయం సాధించింది. దీంతో పాటు రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల్లోనూ పవన్ భుజానికెత్తుకున్న సనాతన ధర్మ ప్రచారం ప్రభావం కనిపించింది. దీన్నిబట్టి ఆయన కేవలం తెలుగు ప్రజలకే పరిమితం కాదని తేలిపోయింది. పవన్ కళ్యాణ్ సనాతన వాదిగా యావత్భారతం ఆయన్ను గుండెల్లో పెట్టుకుందని చెప్పాలి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల ప్రభావాన్ని బట్టి నార్త్‌లోనూ పవన్ హవా నడుస్తోందని.. శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా జాతీయ మీడియా ఛానెళ్లల్లో చర్చించడం గమనార్హం. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం వేళ బిజెపి ఏఒక్క అవకాశం వదులుకోలేదు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో ప్రచారం చేయించింది. ఆయన ప్రచారం చేసిన పూణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెత్లూర్, లాతూర్ లలో బీజేపీ మహాయుతి అభ్యర్థులు విజయం సాధించారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించడంవెనుక పవన్ కల్యాణ్ ప్రభావం ఉన్నట్లు జాతీయ మీడియాలో శనివారం రోజంతా కథనాలు, చర్చలు, విశ్లేషణలు జరిగాయి. పవన్ కల్యాణ్ ప్రచారం చేయడం ద్వారా 70 శాతం కాంగ్రెస్ బలమైన స్థానాలను ఎన్డీఏ ఖాతాలో పడేట్లు చేసారని విశ్లేషకులు చెప్పుకొచ్చారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే దశ ఎన్నికల పోలింగ్ జరుగగా అధికార మహాయుతి కూటమి బీజేపీ, శివసేన,

>>2

## వైఎస్సార్సీకి ఎమ్మెల్సీ వెంకట రమణ రాజీనామా

**విజయవాడ నవంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీకి మరోషాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ముఖ్యనేతలు ఆ పార్టీని వీడగా తాజాగా కైకలూరుకు చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవితో పాటు ఆ పార్టీక గుడ్‌బై చెబుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా లేఖను శాసన మండలి చైర్మన్ మోసేనురాజుకు పంపించారు. గతంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగిన జయమంగళ వెంకరమణ, ఎన్నికలకు కొద్దిరోజు ముందు వైకాపాలో చేరారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘోర పరాజయం తర్వాత పార్టీకి ఆయన అంటీ ముట్టనట్లు ఉన్నారు. ఈ క్రమంలో జయమంగళ వెంకటరమణ రాజీనామ చేశారు. గతంలో టిడిపి తరపున జయమంగళ వెంకటరమణ ఎంఎల్ఏగా గెలుపొందారు. ఈ ఏడాది సార్వత్రిన ఎన్నికలకు ముందు ఆయన వైకాంగ్రెస్‌పార్టీలో చేరి ఎంఎల్‌సీగా గెలిచారు.ఇప్పుడా పదవికి రాజీనామా చేసి.సొంత గూడి టిడిపిలో చేరారు.

## రెవెన్యూ, దేవాదాయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరిక

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ, పంచాయతీ, దేవాదాయ శాఖల పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలతోపాటు బలవంతపు భూసేకరణ ఘటనలపై తనకు చాలా ఫిర్యాదులు అందుతున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. బాధితులు, సంబంధిత శాఖలనుంచి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ఎక్స్(ట్విటరు)లో ఓ పోస్ట్ చేశారు. తనకు వచ్చిన ఫిర్యాదుల్లో గణనీయమైన సంఖ్యలో కాకినాడతో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చాయని అన్నారు. అన్నిజిల్లాలకలెక్టర్లు, కాకినాడ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరారు. ఈ నివేదికలకు ప్రాధాన్యమిచ్చి కఠినచర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లు, ఎస్పీలను కోరారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరిపాలన నాలుగు దశాబ్దాల నాటి ఫ్రేమ్‌వర్క్‌ను సమగ్రంగా మార్చేలా ఉంటుందని పవన్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధం) చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. ఈ కొత్త చట్టంలో కఠినమైన జరిమానాలు, బాధితులకు పరిహారం, ప్రభుత్వ భూములరక్షణ, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు, నివారణ చర్యలు, మెరుగైన భూ రికార్డులు, టైటిల్ వెరిఫికేషన్, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ ఉంటాయని అన్నారు.



బిజెపి కూటమి విజయానంతరం శనివారం థానేలో విజయకేతనం చూపుతున్న సీఎం ఏక్‌నాథ్ షిండే

# ఏక్‌హైతో సేఫ్‌హై

>> గెలిచాయని అబద్దాలు మోసం ఘోరంగా ఓడిపోయాయన్నారు. మహారాష్ట్ర అన్ని రికార్డులను బ్రేక్‌చేసిందన్న ప్రధానిమోదీ గత 50 ఏళ్లలో ఏపార్టీకానీ ఎన్నికల ముందు ఏర్పాటయిన కూటమిగాని ఇంతటిఘన విజయం సాధించలేదన్నారు. వరుసగామూడుసార్లు బిజెపి అధికారం అందించిన అరోగ్యంగా మహారాష్ట్ర నిలిచిందని తెలిపారు. హర్యానా ఎన్నికల తర్వాత మహారాష్ట్ర నుంచి వచ్చిన అతిపెద్ద సందేశం ఐక్యతేనని పేర్కొన్నారు. ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం అనేదే ఇపుడు దేశానికి మహామంత్రంగా పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలిజం దేశానికి సవాలుగా మారిందని, దాని రిమోట్ కంట్రోల్ దేశం వెలుపల ఉందని విమర్శించారు. అధికారం కోసం దురాశతో కులతత్వం అనే విషాన్ని వ్యాపింపచేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో అస్థిరతను సృష్టించేందుకు యత్నించిన ద్రోహానికి పాల్పడిన కొందరిని ఓటర్లే శిక్షించారని ప్రధాని అన్నారు. దేశానికి ప్రథమ స్థానం ఇచ్చినారితోనే తమ కర్ఫికి ప్రాధాన్యం ఇచ్చే వాళ్లతో ఓటర్లు ఉండరని గుర్తుచేసారు. దేశ ప్రజల ఆకాంక్షలు ఇండియా కూటమికి అర్థం కాలేదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ మాత్రమేప్రజలకు ఆమోదనీయమైందని, ప్రపంచంలోని ఏశక్తి 370వ అధికరణం పునరుద్ధరించలేదని వక్కాణించారు. కాంగ్రెస్ ప్రకాశం తగ్గిపోతోందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేని స్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు వక్ఫ్‌బోర్డ్ ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.

# మళ్లీ 'మహా' పట్టం

>> మహాయుతి కూటమి 234 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసే మ్యాజిక్‌మార్కు 145 స్థానాలను దాటేసింది. వాటిలో 132 స్థానాల్లో బిజెపి గెలుపుసాధించింది. షిండే శివసేన 57 స్థానాల్లో గెలిస్తే అజిత్‌పవార్ ఎన్సీపీ 41స్థానాల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటుదిశగా కదిలాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి ఎంవిఎకు అత్యధిక స్థానాలను కట్టబెట్టిన మరాఠా ప్రజలు ఈసారి ఆదరించలేదు. అదేవిధంగా శివసేన థాకరేకు కూడా మొండిచెయ్యిచూపించారు. ఉద్దవ్‌థాకరే సేన కేవలం 20 స్థానాలకే పరిమితమయింది. కాంగ్రెస్ పార్టీకి 16 స్థానాలు మాత్రమే లభించాయి. శరద్‌పవార్ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీకి 10స్థానాలు లభించాయి. సమాజ్‌వాదీపార్టీకి రెండు,జనసురాజ్యశక్తి,జెఎస్ఎస్ పార్టీకి రెండు, రాష్ట్రీయ యువ స్వాభిమాన్ పార్టీకి ఒకస్థానం చొప్పున లభించాయి. ఇవన్నీ కూడా బిజెపి మహాయుతికి మద్దతు పలికే పార్టీలుగానే గెలిచాయి. అలాగే మజ్లిస్ పార్టీ ఒకస్థానం, సిపిఎం ఒకస్థానం, రాజర్షి షాహువికాస్ అఘాడి ఒకస్థానంలో గెలిస్తే స్వతంత్రులు నాలుగుస్థానాలకే పరిమితం అయ్యారు. మొత్తం 288 స్థానాల్లో బిజెపి కూటమి 234 స్థానాలు సాధించింది. ఇక శివసేన థాకరే ఆధ్వర్యంలోనిమహా వికాస్ అఘాడీ 52 స్థానాలకే పరిమితం అయింది. రాజ్‌థాకరే స్థాపించిన ఎంఎన్ఎస్ ఒక్కస్థానంలో కూడా గెలవలేకపోయింది. స్వతంత్రులు నలుగురు గెలిచారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎంవిఏ కూటమికి అత్యధిక స్థానాలు కట్టబెట్టిన మహారాష్ట్ర ఓటర్లు ఈసారి దేవేంద్రఫడ్నవిస్ ఆధ్వర్యంలోని మహాయుతికే పట్టం కట్టారు.

అయితే శివసేనను చీల్చి మరోసారి తన పట్టునునిరూపించుకున్న షిండే మెజార్టీస్థానాలు దక్కించుకోగలిగారు. అలాగే అజిత్‌పవార్‌సైతం తాను అనుకున్న లక్ష్యాలు సాధించడంతో ఇపుడు మహారాష్ట్ర సీఎం రేసులో ఈ ముగ్గురునేతలున్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ రానురాను పతనావస్థకు చేరుకుంటున్నది. రాష్ట్రం ఆవిర్భవించినప్పటినుంచి ఇప్పటివరకూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేకపోయింది. శరద్‌పవార్ సాయంతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తూ వచ్చింది. ఇపుడు పవార్ ప్రాభవం కూడా మహారాష్ట్రలోమసకబారుతోంది.

# అన్న మెజారిటీని బ్రేక్ చేసిన ప్రియాంక

>> అప్రతిహతంగా కొనసాగింది. వాయనాడులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆమె తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64 లక్షల మెజార్టీనిసైతం అధిగమించి రికార్డుసాధించారు. వాయనాడు ఉప ఎన్నికల్లో ఎంతో ధృఢవిశ్వాసంతోముందుకు దూసుకుపోయారు. తన నానమ్మ ఇందిరాగాంధీ లాగనే అట్టడుగు ప్రజలతో సంభాషిస్తూ వారితో మమేకం అయ్యారు. అందుకే వాయనాడుప్రజలు ఆమెకు అపూర్వ విజయం అందించారు. తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థి సత్యన్ మొకెరిపైన్ 4,08,036 ఓట్ల ఆధిక్యంతో ఆమె భారీ విజయం సొంతంచేసుకున్నారు. అతిక్లిష్టమైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంలా వెలుగులు పంచారు. పార్టీ కార్యకర్తలకు చుక్కానిలా నిలిచారు. తల్లిసోనియా సోదరుడు రాహుల్‌తోపాటు పార్టీ దిగ్గజాలకు అండగా నిలిచారు. భారత్‌జోడోయాత్ర, వివిధ రాష్ట్రాల పార్లమెంటు ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పాత్ర కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిందనే చెప్పాలి. ఇపుడు ఇక పార్లమెంటులో వాయనాడు ప్రజల గొంతుకనే ఉంటానని ప్రియాంక ప్రకటించారు. తల్లి సోనియా గాంధీతోకలిసి తమిళనాడులోని ఎన్నికల ప్రచారానుంచి తన రాజకీయ జీవితం ప్రారంభించారు. ఆనాడు తమిళంలో అందరూ కాంగ్రెస్‌కు ఓటేయండి అంటూ తమిళంలో చెప్పి అందరినీ ఆకర్షించారు.



శనివారం బాబా మహాసమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# ఘనంగా భగవాన్ సత్యసాయి 99వ జయంతి ఉత్సవాలు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికతను మానవీయత వైపు మళ్ళించి.. సామాజిక సేవలతో అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన భగవాన్ పుట్టపర్తి సత్యసాయి బాబా 99వ జయంతి ఉత్సవాలు సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సాయి కుల్వంత్ హాలులో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు బాబా సమాధిని దర్శించుకున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులతో పుట్టపర్తి వీధులు కిక్కిరిసిపోయాయి. ప్రశాంతి నిలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయి కుల్వంత్ హాలుతో పాటు సత్యసాయి విద్యాలయ భవనాలను, ప్రశాంతి నిలయంలోకి వెళ్లే రహదారులను రంగు రంగుల విద్యుత్ దీపాలు, రంగవల్లులతో అందంగా అలంకరించారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవాదళ్ వాలంటీర్లు భక్తులకు వారం రోజులుగా అన్నదానం, ప్రసాద వితరణ మొదలైన సేవలు అందించారు.

# 'మహా'ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు హర్షం

**విజయవాడ నవంబరు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఘనవిజయం దిశగా దూసుకెళ్తున్న మహా యుతి కూటమికి ఆయన శుభాకాం క్షలు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మహా రాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు ఆయన ఫోన్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు అపూర్వవిజయం కట్టబెడు తున్నారంటూ శుభాకాంక్షలు చెప్పారు. మహాయుతి కూటమి అధికారంలోకి రావడం ఖాయం కావడంతో చంద్రబాబు శుభాకాం క్షలు తెలిపారు.

# స్వర్ణాంధ్రకు 10 సూత్రాలు

>>చేయకుండా అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీటును అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు

**సిఎం చంద్రబాబు నేతృత్వంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం**

సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాత్రి చంద్రబాబు తన నివాసంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. అదానీలపై అమెరికా కోర్టులో కేసులు నమోదైన నేపథ్యంలో పార్లమెంటు సమావేశాల్లో టిడిపి వైఖరి ఎలా ఉండాలో వారికి ఆయన సూచనలు చేశారు. జగన్ అవినీతిని, ముడుపుల వ్యవహారాన్ని బలంగా ఎండగట్టాలి. అదే సమయంలో బిజెపి ఇబ్బంది పడకుండా చూడాలి. పార్లమెంటులో తలెత్తే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వ్యవహరించండి అని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లుపై ముస్లిం వర్గాల మనోభావాలను తాను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వివరించానని, వాళ్లు కూడా తొందరపడే ఉద్దేశంలో లేరనే అనుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. ఒకవేళ బిల్లు పార్లమెంటు ముందుకు వస్తే ఏం చేయాలో అప్పుడు ఆలోచించుకుందామని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో ఎంపీలు సమన్వయం చేసుకుని వెళ్లాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలని ఆయన ఎంపీలకు సూచించారు. కేంద్రం నుంచి నిధుల సాధనలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాలను దృష్టిలో ఉంచుకోవాలని.. ప్రతి శాఖ పరిధిలో రాష్ట్రానికి తేగలిగే ప్రాజెక్టులపై అధ్యయనం చేసి పని చేయాలని చెప్పారు.

# గిరిజన కోట సోరెన్‌దే

>> సోరెన్ దంపతులిద్దరూ రాష్ట్రంలోసుమారు 200కిపైగా సభల్లో ప్రచారంచేసారు. బంటీ ఔర్ బబ్లీగా పేరుపొందిన వీరి జోడీ రాష్ట్రరాజకీయాల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. 81స్థానాల్లో 43 చోట్లపోటీ చేసిన జెఎంఎం 33 స్థానాల్లో విజయం సాధించింది. 30చోట్ల పోటీచేసిన కాంగ్రెస్ 16 స్థానా లకే పరిమితం అయింది. ఆర్జేడి,సిపిఐఎంఎల్ పార్టీలు అంతగానెగ్గుకు రాలేకపోయాయి. సోరెన్ అరెస్టు తర్వాత బెయిల్‌పై విడుదలయి వచ్చినతర్వాత సీఎంగా ఉన్న చంపయిసోరెన్ రాజీనా మాచేయడంతో తీవ్ర అసంతృప్తికి లోనయి బిజెపిలో చేరారు. హేమంత్ వదిన సీతా సోరెన్ కూడా కాషాయ కండువా కప్పుకోవడం జెఎంఎంకు ఎదురుదెబ్బగా మిగిలింది. ఆదివాసీ ప్రాంతాల్లో చంపయికి ఉన్న ప్రజాదరణ ఆవర్గం ఓట్లను చీలుస్తుందని జెఎంఎం కాంగ్రెస్‌కూటమికి విఘాతం కలుగుతుందని భావించినా ఫలితాలు ప్రతికూలంగా రావడం విశేషం. మొత్తం రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి రాజకీయ అస్థిరతకు కేరాఫ్‌గా నిలిచిన జార్ఖండ్‌లోమరోసారి స్పష్టమైన మెజార్టీసాధించి సుస్థిర పాలన అందించేది మేమే అని జార్ఖండ్‌ముక్తిమోర్చా అధినేత ప్రజలకు చాటిచెప్పారు.

# భారీ వర్షసూచన

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీ వర్షాలు పొంచి ఉన్నాయి, తాజాగా రాష్ట్రానికి మరోసారి వర్ష సూచన వెలువడింది. తూర్పు హిందూ మహాసము ద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇదిపశ్చిమవాయవ్య దిశగా పయనిస్తూ... దక్షిణ బంగాళా ఖాతంలోకి ప్రవే శించి ఈ నెల 25న వాయు గుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడిం చింది. అనంతరం.. వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు, శ్రీలంక తీరాలకు చేరువగా వెళుతుందని వివరించింది. దీని ప్రభావంతో ఈ నెల 27, 28, 29 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎపిఎస్డీఎంఎ వివరించింది.

# ఏడుగురు దుర్మరణం

>>చేస్తున్నట్లు వెల్లడించారు. కలెక్టర్ వినోద్ కుమార్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం ప్రకటించారు.

**సిఎం చంద్రబాబు విచారం**

ఈ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృత్యువాత పడటంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుం టుందని భరోసా ఇచ్చిన సిఎం ఒక్కో మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# మరాఠా గడ్డపై 'పవన్ తుఫాన్'!

>> ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) మధ్యాహ్నానికే మ్యాజిక్ ఫిగర్ దాటి 215 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (లీజుతి) కాంగ్రెస్, శివసేన(గీతీగి), విదిశ (శరద్ పవార్ వర్గం) కేవలం 58 స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరిచి.. సాయంత్రానికి తుది ఫలితాల వెల్లడిలో ఎన్డీఏ కూటమి 224 స్థానాలతో అధికార పగ్గాలు చేజిక్కించుకుంది. కాగా 2019 ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు 105 విజయం సాధించగా ఇప్పుడు 2024లో ఆ సంఖ్య 224కి చేరింది. ఇది ఖచ్చితంగా పవన్ కల్యాణ్ ప్రభావం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సనాతనవాదిగా పవన్ అందరివాడని నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమి విజయం తరువాత ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక్కసారిగా సనాతన ధర్మాన్ని భుజానికెత్తుకున్నారు. సనాతనవాదిగా పవన్ కల్యాణ్ తన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కూడా అవే అంశాలు వల్లెవేశారు. పవన్ కల్యాణ్ ఎప్పుడు ఏం మాట్లాడాలనేది ఎవరూ సూచన చేయకుండానే.. ఆయన దేశంలోని పలు కీలక అంశాల్ని తన ఎన్నికల ప్రచారంలో వాడారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, సనాతన ధర్మం, అయోధ్య రామాలయం వంటి అంశాల్ని బీజేపీ నేతలు ప్రస్తావించకున్నా.. వాళ్ళకు మించి పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. పవన్ కల్యాణ్ తన ప్రచారంలో ప్రధానంగా మహారాష్ట్ర గడ్డ ఛత్రపతి శివాజీ నేలగా అభివర్ణించారు. మరాఠా ప్రజల భవిష్యత్ కావాలంటే బీజేపీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. తనకు బాలా సాహెబ్ థాక్రే పైన ఉన్న అభిమానం చాటుకున్నారు. శివసేన, జనసేన మధ్య సారూప్యత వివరించారు. పోలీసులు 15 నిమిషాలు కళ్లు మూసుకుంటే హిందువులకు తామేంటో చూపిస్తామని హైదరాబాద్‌లో కొందరు నేతలు అంటున్నారని ఎంఐఎం నేతలను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. అలాంటి ప్రభుత్వాలు వద్దని తెలిపారు. ఈ ఎన్నికల్లో విడిపోయి బలహీనపడదామా.. కలిసి బలంగా నిలబడదామా అని ప్రశ్నించారు. విడిపోయి హిందువుల అస్తిత్వాన్ని ప్రమాదంలోకి నెట్టేద్దామా.. కలిసి బంగారు భవిష్యత్తు నిర్మించుకుందామా అంటూ పవన్ కళ్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఎన్నికల వాతావరణంలో సర్వత్రా చర్చకు తెరలేపాయి. మోదీ అన్నట్లుగా సూపర్ ఆంధీ పవన్ ప్రధానమంత్రి మోదీ అన్నట్లుగానే ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సూపర్ తుఫాన్ ప్రభంజనం మహారాష్ట్రలోనూ పనిచేసింది. ఈక్రమంలో పవన్ కళ్యాణ్ , మోదీ ఒకే ఎజెండాతో ముందుకెళ్లాల్సిన పరిస్థితుల్లో ఎన్డీఏ కూటమికి బ్రాండ్ అంబాసిడర్ లభించినట్టేనని..ఏపీ, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోనూ పవన్ కళ్యాణ్‌ను కీలకస్థానంలో నిలబెడతారని జాతీయస్థాయిలో విశ్లేషకులు చర్చిస్తున్నారు.

# మానవాళికి ఆదర్శం

>>సాయి ప్రేమ తరు' పేరుతో చెట్ల పెంపకం ద్వారా సాయి భక్తులందరూ 10 మిలియన్లకు పైగా చెట్లను నాటడానికి మరియు పెంచడానికి కట్టుబడి ఉన్నారని, రాబోయే రెండు సంవత్సరాలలో ఈ కార్యక్రమం అంతా విజయవంతం కావాలనికోరుకుంటున్నానన్నారు. సుమారు 44,000 పాఠశాలల్లో చదువుతున్న 33 లక్షల మంది విద్యార్థులకు పోషకాహారం సమృద్ధిగా ఉండే రాగి మాల్ట్‌ను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో ట్రస్ట్ భాగస్వామ్యం గురించి ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా భగవాన్ సత్యసాయి బాబా మార్గదర్శకత్వంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపట్టిన విద్య, ఆరోగ్య సంరక్షణ, సురక్షితమైన తాగునీటిని అందించడం మరియు ఇతర ఉచిత సేవలను ప్రపంచ వ్యాప్తంగా బాబా తన దూరదృష్టితో చేపట్టారని, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని దీర్ఘకాలిక కరువు పీడిత ప్రాంతాలలో కూడా ఏడాది పొడవునా వేలాది గ్రామాలకు ఉచిత తాగునీరు అందేలా చూశారు. 1600 గ్రామాలకు సురక్షితమైన తాగునీటిని అందించడం వల్ల మూడు మిలియన్ల జనాభాకు దాదాపు రూ. 550 కోట్లు. తమిళనాడు రాష్ట్రంలో, ట్రస్ట్ ద్వారా తెలుగు గంగ కాలువ ఆధునికీకరణ రూ. 250 కోట్లతో చెన్నై నగరానికి తాగునీరు అందేలా చేసిందన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఒడిశా రాష్ట్రంలో వరద బాధిత కుటుంబాల పునరావాసం కోసం 1000 ఇళ్లను కూడా నిర్మించిందని, ట్రస్ట్ అనేక విపత్తు సహాయక చర్యలను కూడా చేపట్టిందన్నారు. సత్యసాయి మిత్ర సోలార్ పవర్ ప్రాజెక్ట్ 6100 కెడబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్, సత్యసాయి అనుబంధ సంస్థల యొక్క విద్యుత్ అవసరాలను తీర్చడానికి భారతదేశంలో ఒక ఎన్‌జిఓ ద్వారా అటువంటి అతిపెద్ద ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరిగిందన్నారు. సత్యసాయి బాబా స్థాపించిన శ్రీ సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ 120 కంటే ఎక్కువ దేశాలలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని, "శ్రీ సత్యసాయి జిల్లా" పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా భగవాన్ సత్యసాయి యొక్క గొప్ప కృషికి స్పష్టమైన గుర్తింపని,భగవాన్ సత్యసాయిబాబా జన్మ శతజయంతి ఉత్సవాలు ఏడాది పొడవునా ప్రారంభం కావడం మన జీవితంలో ఒక అరుదైన సందర్భమన్నారు. నవంబరు 2025 వరకు జరిగే గొప్ప ఉత్సవాలు విజయవంతం కావాలని బాబా భక్తులందరితో ప్రార్థిస్తున్నాన్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ 1990 చివరిలో తాను సత్య సాయి బాబా ఆశీస్సులు కోరుతూ ప్రశాంతి నిలయానికి వచ్చిన ఏకైక పర్యటనను గుర్తు చేసుకున్నారు. భగవాన్ సేవా సాధనా విధానాన్ని స్పృశిస్తూ, మంత్రి సత్య సాయి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి నాగానంద్, నిమిష్ పాండ్యా, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## THE GOVERNMENT OF BODOLAND

Bodoland Territorial Council Secretariat, Kokrajhar

Results of 23/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 090835
2nd Prize Rs.7000/- 35400
3rd Prize Rs.3500/-
12997 24545 57738 59707 64916
82804 95331 95596 97541 97998
4th Prize Rs.200/-
1229 1346 2995 3144 4861
5809 7557 7583 8094 8303
5th Prize Rs.100/-
0612 0679 0789 3057 4347
5130 5378 9635 9689 9864
6th Prize Rs.50/-
0048 1685 3464 5036 6584 8542
0147 1710 3776 5041 6736 8620
0193 1736 3978 5079 6867 8700
0300 1775 4014 5251 6966 8963
0327 1829 4066 5282 7114 9000
0519 2064 4156 5385 7301 9089
0680 2354 4222 5454 7440 9113
0859 2374 4240 5496 7487 9160
0942 2457 4403 5698 7523 9332
0969 2565 4456 5735 7527 9393
1120 2673 4608 5757 7681 9489
1369 2682 4642 5872 8078 9522
1437 2916 4673 5999 8233 9593
1443 3026 4927 6156 8247 9734
1446 3042 4944 6339 8405 9947
1491 3099 4979 6360 8429
1652 3234 4987 6550 8535

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 705784
2nd Prize Rs.7000/- 33624
3rd Prize Rs.3500/-
05724 13265 14911 19998 29226
42737 45586 68776 69376 86438
4th Prize Rs.200/-
1160 2177 4582 4616 6004
7162 7649 9471 9607 9773
5th Prize Rs.100/-
0526 1560 2735 4236 4499
5896 6193 6473 9534 9860
6th Prize Rs.50/-
0081 1534 3330 4766 6960 8792
0110 1661 3464 4830 6982 8867
0327 1697 3474 5007 7188 8895
0362 1725 3570 5154 7388 8898
0440 1735 3781 5208 7566 9030
0471 1955 3817 5615 7567 9095
0473 2207 3857 5746 7712 9127
0530 2284 4059 5768 7839 9151
0823 2298 4117 5769 7875 9164
0838 2466 4150 5779 7906 9240
0850 2480 4206 5867 7983 9302
1005 2602 4344 5988 8106 9319
1021 2915 4349 6132 8115 9475
1110 2939 4363 6412 8251 9854
1282 3124 4566 6425 8376 9896
1366 3286 4653 6774 8551
1422 3308 4713 6811 8565

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 325992
2nd Prize Rs.7000/- 53345
3rd Prize Rs.3500/-
21745 21770 31355 34983 38166
44480 55891 65204 65368 68926
4th Prize Rs.200/-
0274 3522 3732 5172 5778
6058 8118 8584 8979 9620
5th Prize Rs.100/-
0438 2068 2993 3409 4323
5997 6925 7832 9514 9579
6th Prize Rs.50/-
0046 1710 3483 5664 7037 8518
0125 1800 4001 5722 7053 8613
0196 2146 4041 5737 7125 8620
0215 2221 4130 5777 7170 8772
0253 2409 4147 5839 7221 8809
0288 2520 4486 6167 7260 8917
0519 2561 4616 6240 7383 9144
0587 2620 4686 6303 7738 9179
0589 2683 4850 6429 7831 9250
0592 2954 4889 6437 7864 9332
0691 3148 4924 6544 8066 9575
0815 3243 4974 6578 8223 9621
0876 3279 5028 6626 8306 9748
0888 3297 5082 6688 8414 9822
0931 3306 5283 6869 8430 9998
1086 3329 5417 6953 8492
1255 3461 5613 7006 8506

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 253304
2nd Prize Rs.7000/- 37179
3rd Prize Rs.3500/-
00213 09156 26081 35471 37589
40943 59934 71072 87209 88742
4th Prize Rs.200/-
0317 0759 3124 3474 6016
6507 7623 7826 7955 9691
5th Prize Rs.100/-
0642 1803 2028 3734 4994
5005 5360 7615 9017 9109
6th Prize Rs.50/-
0080 1521 2957 4652 7262 8835
0120 1821 3003 5029 7377 8884
0130 1845 3158 5244 7384 9020
0260 1857 3309 5419 7518 9032
0314 1889 3500 5424 7526 9052
0330 1934 3518 5504 7560 9116
0355 1989 3703 5513 7664 9147
0397 2112 3841 5660 7856 9192
0400 2163 3863 5989 7935 9428
0420 2199 3910 6220 8191 9568
0441 2338 3911 6228 8209 9590
0501 2395 3924 7031 8489 9741
0585 2404 4039 7043 8553 9767
0971 2475 4297 7072 8561 9928
1121 2723 4331 7107 8579 9964
1129 2805 4338 7122 8635
1461 2933 4628 7135 8799

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 962409
2nd Prize Rs.7000/- 17277
3rd Prize Rs.3500/-
05440 06954 09873 31533 39042
40542 49839 55172 56741 85221
4th Prize Rs.200/-
0018 0508 2181 2338 3043
3184 4177 6586 7454 8405
5th Prize Rs.100/-
0524 0730 1214 1232 1419
2564 4527 5610 6067 8685
6th Prize Rs.50/-
0038 2252 4447 5722 6809 8342
0068 2303 4470 5754 6814 8506
0118 2304 4474 5823 6922 8531
0146 2389 4536 5930 6936 8555
0262 2525 4592 5943 6942 8878
0301 2701 4603 5953 6949 9221
0354 2819 4610 6153 7059 9285
0368 2876 4694 6163 7064 9473
0605 2922 4696 6164 7116 9654
0724 3303 4763 6191 7209 9739
0793 3472 4814 6298 7236 9786
1117 3568 4930 6318 7321 9815
1168 3612 4946 6347 7466 9821
1625 3627 5038 6379 7545 9916
1648 3698 5159 6721 7577 9940
2202 4168 5277 6769 7669
2240 4334 5387 6798 7995

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 374351
2nd Prize Rs.7000/- 65264
3rd Prize Rs.3500/-
23211 39528 41358 43056 54630
61389 70741 71142 87055 88010
4th Prize Rs.200/-
2982 2988 4436 5213 6981
7684 7799 8124 8942 9289
5th Prize Rs.100/-
0412 0854 4557 4851 7381
7621 7726 7746 8493 8845
6th Prize Rs.50/-
0279 2210 3807 4968 7012 8076
0280 2529 3868 5039 7043 8081
0329 2616 3873 5116 7223 8094
0431 2653 3879 5380 7330 8098
0472 2707 3971 5475 7555 8329
0534 2809 4000 5496 7620 8336
0538 2817 4096 5587 7685 8726
0760 2836 4104 5963 7751 8899
1243 2860 4130 6023 7844 9252
1359 3046 4132 6472 7850 9256
1610 3069 4361 6669 7853 9585
1685 3152 4439 6674 7899 9611
1816 3179 4542 6781 7920 9659
1856 3189 4634 6800 7974 9923
1894 3394 4698 6908 7975 9945
1969 3395 4780 6944 8048
2139 3703 4788 6999 8063

## THE GOVERNMENT OF BODOLAND

Bodoland Territorial Council Secretariat, Kokrajhar

Results of 23/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 574663
2nd Prize Rs.7000/- 78973
3rd Prize Rs.3500/-
00619 02545 08073 21988 48094
48760 51135 71311 79056 90109
4th Prize Rs.200/-
0054 1450 2397 5331 6208
6418 7473 7671 9529 9891
5th Prize Rs.100/-
0778 0862 1226 1919 2336
2522 4389 5238 6316 6410
6th Prize Rs.50/-
0047 1442 3197 5337 7303 8550
0104 1625 3641 5629 7357 8592
0133 1662 3650 5711 7383 8708
0182 1809 3740 5816 7494 8775
0348 1869 3817 5827 7563 8837
0506 1907 3930 6080 7763 8870
0630 2022 4160 6110 7827 8958
0648 2475 4200 6164 7937 9204
0740 2705 4362 6372 7986 9399
0752 2735 4469 6476 8091 9419
0797 2768 4483 6493 8100 9558
0870 2828 4537 6504 8180 9612
1084 2836 4717 6541 8184 9703
1087 2888 4719 6589 8211 9780
1169 2902 4867 6660 8441 9867
1222 3055 4990 6798 8460
1429 3140 5068 6822 8518

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 738119
2nd Prize Rs.7000/- 92601
3rd Prize Rs.3500/-
01655 02178 12804 15181 20204
23023 29093 31459 36402 48789
4th Prize Rs.200/-
0146 0331 1075 1749 1798
1916 6177 7041 8567 9167
5th Prize Rs.100/-
0475 1119 1811 4036 4179
4474 5135 5798 5906 6800
6th Prize Rs.50/-
0046 1619 3469 5414 6557 8583
0167 1801 3556 5584 6649 8672
0327 1892 3563 5615 6654 8710
0494 1975 3564 5618 6714 8797
0685 2010 3580 5779 7104 9183
0897 2011 3581 5785 7240 9244
0933 2056 3706 5789 7315 9253
0934 2118 3735 5924 7399 9360
1111 2148 3816 6101 7446 9391
1116 2250 4229 6178 7548 9705
1188 2293 4271 6321 7639 9744
1250 2626 4465 6355 7906 9860
1335 2670 4821 6363 8043 9939
1416 2953 5081 6387 8230 9956
1429 3047 5224 6441 8353 9975
1438 3156 5282 6458 8471
1606 3267 5310 6492 8572

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 295247
2nd Prize Rs.7000/- 07205
3rd Prize Rs.3500/-
24491 32013 44132 46092 59766
77334 79425 86290 93115 98690
4th Prize Rs.200/-
0601 2116 2543 4071 4146
5229 5877 7086 8782 9803
5th Prize Rs.100/-
0825 4085 5917 6052 7967
8074 8110 8113 8988 9011
6th Prize Rs.50/-
0062 1715 3220 5351 6718 8370
0346 1726 3291 5374 6769 8407
0394 1850 3679 5529 6839 8547
0414 2040 3798 5639 6871 8820
0680 2118 3936 5738 6910 8892
0728 2126 4002 5785 6987 9140
0752 2260 4044 5837 7210 9145
0902 2289 4078 5854 7214 9189
0911 2300 4165 5866 7279 9245
0948 2340 4436 5882 7292 9370
1093 2594 4488 5949 7325 9395
1270 2652 4853 6064 7340 9411
1278 2681 4905 6225 7410 9560
1447 2832 4913 6265 7417 9923
1521 3051 5058 6315 7432 9980
1576 3081 5142 6425 7521
1594 3177 5332 6528 8149

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 854843
2nd Prize Rs.7000/- 68762
3rd Prize Rs.3500/-
06710 08394 15608 42714 49098
57806 72774 86589 90670 99138
4th Prize Rs.200/-
0142 0877 0943 2847 3699
3918 4649 7016 7270 8294
5th Prize Rs.100/-
0250 1038 1477 2142 2456
3126 7231 7536 8502 8712
6th Prize Rs.50/-
0020 1454 2867 5101 6336 8137
0049 1468 2907 5233 6363 8189
0131 1485 2999 5439 6524 8220
0224 1516 3080 5630 6544 8700
0281 1601 3222 5660 6547 8701
0304 1616 3595 5665 6683 8742
0314 1802 3696 5715 6853 8760
0396 1995 3736 5725 6987 8814
0403 2246 4028 5736 7305 9249
0489 2266 4054 5905 7326 9311
0499 2473 4219 5973 7409 9428
0723 2543 4322 6042 7601 9461
0735 2551 4337 6067 7662 9466
0836 2640 4564 6071 7725 9597
1026 2679 4695 6072 7882 9604
1134 2693 4958 6206 7981
1177 2778 4997 6300 8026

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 742942
2nd Prize Rs.7000/- 86131
3rd Prize Rs.3500/-
18513 29160 29766 31210 42216
53793 64512 75269 86604 97248
4th Prize Rs.200/-
0683 0873 1707 2151 7011
7418 7697 8960 8982 9392
5th Prize Rs.100/-
0247 0867 1460 2029 2938
3001 4178 4467 4542 5320
6th Prize Rs.50/-
0033 1454 2902 4278 5961 8420
0112 1559 2985 4555 6013 8433
0254 1625 3202 4592 6188 8434
0309 1653 3368 4626 6323 8521
0636 1885 3396 4649 6548 8525
0671 1891 3495 4680 6562 8620
0699 2271 3709 4779 6785 8656
0700 2292 3763 4917 7079 8908
0714 2406 3794 4932 7110 8919
0869 2449 3938 4988 7198 9167
1038 2486 4024 5046 7304 9187
1072 2518 4077 5406 7509 9285
1105 2534 4114 5606 7600 9376
1227 2562 4121 5627 7981 9405
1253 2573 4164 5706 8336 9973
1301 2789 4173 5716 8351
1347 2887 4190 5771 8371

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 139225
2nd Prize Rs.7000/- 41359
3rd Prize Rs.3500/-
17502 28333 39970 41999 52449
63221 74549 85298 85679 96409
4th Prize Rs.200/-
0155 1948 2593 3513 3745
3774 5028 6451 8702 9381
5th Prize Rs.100/-
0291 3204 3722 3814 4012
4301 4374 4650 9125 9717
6th Prize Rs.50/-
0087 2691 4071 5916 7154 8608
0158 2769 4141 5967 7210 8622
0464 2857 4147 6079 7233 8732
0580 2898 4305 6112 7249 8788
0993 2997 4315 6141 7330 9136
1249 3115 4380 6183 7451 9201
1380 3241 4383 6358 7480 9278
1704 3269 4993 6422 7501 9353
1789 3304 5021 6428 7513 9487
1896 3377 5051 6430 7581 9490
1927 3408 5071 6554 7589 9581
1961 3619 5263 6567 7633 9606
2205 3698 5308 6595 7996 9780
2234 3770 5464 6607 8157 9841
2307 3812 5619 6609 8184 9888
2508 3916 5793 6806 8342
2572 4019 5822 7131 8448


## వారం - వర్జ్యం

తేది : 24-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
నవమి రా. 10.20
పుబ్బ రా. 10.16
వర్జ్యం : లేదు
దు.సా. 4.05-4.50
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. సహనానికి పరీక్షలు.

**వృషభం:** క్రయ విక్రయాలను సాగిస్తారు. స్థిరాస్తులను కొనుగోలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి.

**మిథునం:** సోదర వర్గం వలన లబ్ధి పొందుతారు. ఎక్కువగా ఇతరుల నుండి సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కర్కాటకం :** ఋణాలు ఇవ్వడం తీసుకోవడం రెండూ అనుకూలంగా పరిణమించవు. పనులు నిదానంగా పూర్తి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కన్య :** పనులలో పురోగతి ప్రయత్న కార్యసిద్ధి లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఋణబాధలు చాలా వరకు తీరుతాయి.

**వృశ్చికం:** కొత్త బాంధవ్యాలు ఏర్పడతాయి. శత్రువులు ప్రయోజనాలను ఆశించి మీతో తాత్కాలికంగా రాజీయత్నాలను సాగిస్తారు.

**ధనుస్సు:** వ్యాపారస్తులకు రొటేషన్లు బాగుంటాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:**జీవిత భాగస్వామి నుండి సహాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**మీనం :** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## చంద్రబాబు పై రాళ్ల దాడి కేసు

### పోలీసుల అదుపులో ముగ్గురు

**విజయవాడ నవంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు పై ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగిన రాళ్ల దాడి కేసులో పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. 2022 నవంబర్ 5న చంద్రబాబు నందిగామలో పర్యటించారు. వాహనంపై అభివాదం చేస్తూ చంద్రబాబు వస్తుండగా వీధి లైట్లు ఆర్పివేసి రాళ్ల దాడి చేశారు. స్థానిక రైతు బజార్ వద్ద చందర్లపాడు రోడ్డులో ఈ ఘటన జరిగింది. ఇందులో చంద్రబాబు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదనరావుకు గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదైనా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా పోలీసులు ఈ కేసులో పురోగతి సాధించారు. నందిగామకు చెందిన సజ్జన్ రావు, బెజవాడ కార్తీక్ పరిమి కిశోర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

## నేటి నుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

**- ఎల్‌పి ఖాళీలు 1,863**

**- హాజరయ్యే అభ్యర్థులు 1,69,818**

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో ఖాళీగా ఉన్న రైల్వే ఏఎల్‌పి(సహాయ లోకో పైలట్) పోస్టుల భర్తీకి వ్రాత పరీక్షలు నిర్వహించేందుకు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు అన్ని ఏరా ్వట్లు పూర్తి చేసింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 1,863 పోస్టులు ఖాళీలు ఉండగా 1,69,818మంది అభ్యర్థులు వ్రాత పరీక్షలకు అర్హత పొందారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 27కేంద్రాలలో ఈ నెల 25నుంచి 29వ తేదీ వరకు రోజుకు మూడు షిఫ్ట్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఇప్పటికే మహారాష్ట్ర,కర్ణాటక,తెలంగాణ,ఏపి రాష్ట్రాలలో ఆర్ఆర్‌బి పరీక్షలు జరిగే కేంద్రాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే.

### ముఖ్యమంత్రి సహాయ నిధికి పలువురు దాతలు విరాళం

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబును కలసి దాతలు చెక్కులు అందించారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలెప్మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, సభ్యులు కలిసి రూ.75 లక్షలు, ఏపీ హోటల్స్ అసోసియేషన్ సభ్యులు రూ.25 లక్షలు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.సీఎంకు చెక్కు అందిస్తున్న నరెడ్కో రాష్ట్ర అధ్యక్షులు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గా ప్రసాద్, శివాజీ, జనరల్ సెక్రటరీ సీతారామయ్య, కోశాధికారి చావా రమేష్ బాబు, పట్టాభిరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తిరుపతిలోనే 'సిబిఐ సిట్' అధికారులు కూపీ

### కార్యాలయంలో ఫైళ్లు పరిశీలన ముఖ్యసమాచారం సేకరణ

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి పవిత్రమైన లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యి కల్తీచేశారనే ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలతో నియామకమైన సిబిఐ సిట్ అధికారులు తిరుపతికి చేరారు. శనివారం ఉదయం సిబిఐసిట్‌కోసం కేటాయించిన తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్ లో ఉన్న కార్యాలయంలోనే నలుగురు డిఎస్పీల బృందం పలు అంశాలపై కూపీ లాగింది. ఇదివరకు కల్తీనెయ్యి వివాదం, బాగోతంపై రాష్ట్రప్రభుత్వ సిట్ విచారణ, తిరుమల లడ్డూపోటు అధికారులు, మార్కెటింగ్ విభాగం అధికారులు ఇచ్చిన సమాచారం. టిటిడి మార్కెటింగ్ ప్రొక్యూర్‌మెంట్ జిఎం మురళీకృష్ణ ఈస్టు పోలీసులకుచేసిన ఫిర్యాదు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు.తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు గతంలో సిట్ బృందంలో సభ్యుడు కావడంతో ఆయన వద్ద కొంత సమాచారం ఉంది. అయినా సిబిఐ సిట్ అధికారుల బృందం పూర్తిస్థాయిలో ఏర్పాటు కావలసి ఉండటంతో శనివారం కేవలం అవగాహన కలిగించుకునే పనిలో ఉన్నారు. కల్తీనెయ్యి వివాదం ఎవరి మెడకు చుట్టుకో నుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుని లడ్డూల తయారీలో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని గత టిటిడి ధర్మకర్తలమండలి తక్కువ రేటుకు టెండర్ కేటాయించి నాణ్యత లేని, కల్తీనెయ్యి సరఫరా జరిగిందనే విషయం ఇప్పటికే తిరుమల పోటులోని శ్రీవైష్ణవబ్రాహ్మణులు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు మూడు నెలల క్రిందటే ఫిర్యాదు చేసిన విషయం విదితమే. లడ్డూ రుచికరంగా, నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక నాణ్యతలేని నెయ్యి ,నాసిరకం ముడి సరుకులు వినియోగించారనే సమాచారం పోటులోని వైష్ణవబ్రాహ్మణులు,కార్మికులు టిటిడి అధికారుల దృష్టికి తీసుక ు వ చ్చారు. దీనిపై ఆవు నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, చేప నూనెతో బాటు ఇతర శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలతో స్పష్టతకు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని టిటిడి అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియ ుజేశారు. పవిత్రమైన దేవుని లడ్డూలో జంతువుల కొవ్వునూనె వాడారనే కల్తీనెయ్యి విషయం బయటకు వచ్చింది. గత పదిరోజులుగా దేశవ్యాప్తంగానేగాక ప్రపంచంలోని హిందు భక్తుల్లో అలజడి రేకెత్తించింది. నెయ్యి కల్తీ విషయం భక్తుల్లోనూ సంచలనంగా మారింది. భక్తుల విశ్వాసాలతో ముడిపడిన అంశం కావడంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా దర్యాప్తుచేయాలని ఆదేశించింది. సిబిఐ సిట్‌ఏర్పాటులోని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేకుమార్ ఉన్నారు. అయితే శనివారం వరకు నలుగురు డిఎస్పీలు మాత్రమే తిరుపతికి చేరారు. సిట్ బృందం దర్యాప్తుకు శనివారం ప్రత్యేక కార్యాలయంలో లడ్డూల తయారీ, కల్తీనెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచిన టిటిడి కొనుగోలుకమిటీలో సభ్యులు సమాచారం సేకరించారు. దీనికి సంబంధించి కొన్ని రికార్డులు కూడా పరిశీలిస్తున్నారు. తమిళనాడులోని ఏఆర్ ఫుడ్స్ డైరీని తనిఖీ చేయనున్నారు.

## మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా

### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబచు23,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకారుల జీవనోపాధులకు భరోసా ఇస్తామని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పవన్ కళా సమావేశమయ్యారు.మత్స్యకార ప్రతినిధులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రవన్ కళ్యాణ్ పలు అంశాలపై సమీక్షించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొంటూనే పారిశ్రామిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ క్రమంలో మత్స్యకారుల జీవనోపాధులకు ఇబ్బందులకు లేకుండా చూస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. సముద్ర తీరం వెంబడి ఉన్న పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధి చేసి, నిర్దేశిత ప్రాంతంలోనే వాటిని వదిలేలా చూడటం ద్వారా మత్స్య సంపదకు విఘాతం కలగకుండా చర్యలు చేపడతామన్నారు. శుక్రవారం సాయంత్రం . మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. చమురు సంస్థలు సహజ వాయు నిక్షేపాల కోసం సాగిస్తున్న తవ్వకాల మూలంగా చేపల వేటకు ఇబ్బందులు వస్తున్నాయని, మత్స్య సంపద దెబ్బ తింటుందనీ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పరిహారం ఇచ్చారని... మరికొన్ని చోట్ల ఇవ్వలేదని ఉప ముఖ్య మంత్రివర్యుల దృష్టికి తీసుకు వచ్చారు. మత్స్య కారులకు గత ప్రభుత్వంలో సబ్సిడీలు కూడా సక్రమంగా అందలేదని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మత్స్యకార ప్రతినిధులు తెలిపిన సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తగిన కార్యాచరణ సిద్ధం చేస్తుం దన్నారు. చమురు కంపెనీలు నుంచి ప్రభావిత ప్రాంతాలు అన్నింటా పరిహారం అందేలా చూస్తామని, అధికారులతో సమీక్ష చేపడతామని తెలిపారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని ఓషనోగ్రఫీ ప్రొఫెసర్లు, మత్స్యశాస్త్ర నిపుణులు, సంబంధిత అధికారులతో అధ్యయనం చేయించడంతోపాటు, ఫిషరీష్, ఇండస్ట్రీస్, పీసీబీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు.



ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మత్స్యకార ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులులతో పవన్ కళ్యాణ్

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ శ్రీ బొమ్మిడి నాయకర్, పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, దాట్ల బుచ్చిబాబు, పంతం నానాజీ, ఎమ్మెల్సీ పిడుగు హరిప్ర సాద్, మత్స్యకార ప్రతినిధులు పాల్గొన్నారు

## కోటి మొక్కలు పెంపకం లక్ష్యం : అనుమతులు లేని క్వారీలపై ప్రత్యేక దృష్టి : సిసిఎఫ్ఓ బి.బి.ఎన్.మూర్తి



చెరుకుంపాలెంలో టేకుప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న సిసిఎఫ్ఓ

**రాజవొమ్మంగి, నవంబరు 23, ప్రభాతవార్త** కోటి మొక్కలు పెంపక లక్ష్యంగా పనులు జరుగుతున్నట్లు రాజమండ్రి (సర్కిల్) సిసిఎఫ్ఓ బి.బి. ఎన్.మూర్తి అన్నారు. శనివారం రాజ వొమ్మంగి అటవీశాఖ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులుతో ఆయన మాట్లాడుతూ ఎనిమిది జిల్లాలపరిధిలో 35 అటవీ నర్సరీలు ఉన్నాయన్నారు. ఈఏడాది అన్ని ప్రభుత్వ సంస్థలు,రైతులకు కలిపి కోటి మొక్కలను అందించి పర్యావరణ అభివృద్ధికికృషి చేస్తున్నా మన్నారు. అటవీశాఖ అనుమతులు లేకుండా కొనసాగుతున్న మూడు క్వారీలపై ప్రత్యేక దృష్టి సారించా మన్నారు. ఐదు క్వారీలు అనుమతులుతో కొనసాగుతున్నాయని అన్నారు. 8జిల్లాలు పరిధిలో 21 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న అడవుల సంరక్షణకు సిబ్బంది కొరత వెంటాడుతోందన్నారు. 400 మంది ఫ్రంట్‌లైన్ వర్కర్ల భర్తీపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికను పంపామన్నారు. 350 హెక్టార్లలో అడవుల అభివృద్ధికి వనాలు పెంచుతున్నట్లుఆయన వివరించారు. అడవుల్లో భూసార పరిరక్షణకు చెక్‌డ్యామ్‌లు, నీటిగుంటలు వంటి పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు బారిన అడవులు గురికాకుండా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసామన్నారు. మండలంలో జరుగుతున్న 516 ఈజాతీయ రహదారి పనుల్లో అడవులకు ప్రత్యామ్నాయ అడవులను ఇవ్వని కారణంగా పనులు ఆగాయన్నారు. చెరుకుంపాలెం టేకు ప్లాంటేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో రంప చోడవరం డిఎఫ్ఓ రవీంద్రధామా, సబ్‌డిఎఫ్ఓ జె.వి.సుబ్బారెడ్డి, రాజవొమ్మంగి రేంజర్ జి.ఉషారాణి, అడ్డతీగల రేంజర్ షెహన్‌షా, సెక్షన్ ఆఫీసర్లు రాము, సుబ్బయ్యమ్మ, అర్జున్, మధు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## వలస కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

### - కూలీ మృతి.. 8 మందికి గాయాలు


**కోవూరు,(నెల్లూరు )నవంబం23 ప్రభాతవార్త :** సుదూర తీర ప్రాంతాల నుంచి పొట్ట కూటి కోసం బెంగాల్ నుంచి వచ్చిన వలస కూలీల్లో ఉపాధి కోసం వెళ్తూ అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో ఉత్తరప్రదేశ్‌లో పిలివి ప్రాంతానికి చెందిన సుసిన్ సర్దార్ (30) మృతిచెందగా.. ఆ ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న 18 మంది కూలీల్లో మరో 8 మందికి గాయాలయ్యాయి. ఈ మేరకు ప్రమాద సంఘటనను తెలుసుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్, కాన్పూర్, వెస్ట్ బెంగాల్, తదితర ప్రాంతాల నుంచి వలస కూలీలు కోవూరు ప్రాంతంలో వరినాట్లు వేసేందుకు వచ్చారు. ఈ ప్రాంతంలో ఓ రైతుకు చెందిన పొలంలో వరి నాట్లు వేసేందుకు శనివారం ఉదయం 18 కూలీలతో ట్రాక్టర్ కోవూరు నుంచి కొత్తూరు వైపుకు బయలుదేరింది. ఈ నేపథ్యంలో రహదారి టర్నింగ్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే ఉన్న కాలువలో ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో సుసిన్ సర్దార్ అక్కడిక్కడే మరణించగా.. ఉత్తరామ్ , తపస్‌దాలీ, రబియా, నారాయణ మెండల్, విక్రమ్ మెండల్, ఆసీ మెండల్, గురుదాస్, నేపాల్, దీపాంకర్‌లకు గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఉత్తరప్రదేశ్‌కు తరలించేందుకు ఏర్పాటు చేశారు.

## ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా సంస్కరణలు

### ఆలయ పరిసరాల్లో పలు మార్పులు చేర్పులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** పురాణ ప్రసిద్ధి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. అలాంటి దివ్యక్షేత్రానికి వచ్చిన వారు 'ఇదేమి వ్యాపార రంగంగా ఉంది అనే భావం' లేకుండా ఆధ్యాత్మిక వాతావరణం కల్పించటమే లక్ష్యంగా సంస్కరణలు చేపడుతున్నామని ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు.శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన వారు ఆధ్యాత్మిక చింతనతో తన్మయత్వం పొందేలా పరిసరాలను తీర్చి దిద్దటమే లక్ష్యంగా పరిసరాలను మార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇవో వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన వారు మళ్ళీ మళ్లీ వచ్చే విధంగా దళారి వ్యవస్థ లేకుండా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇఓ తెలిపారు.

**ఆక్రమణల తొలగింపుతో శ్రీకారం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి గతంలో మాస్టర్‌ప్లాన్ కోసం రూ.వంద కోట్లు వెచ్చించినట్లు రికార్డులు చెబుతున్నాయి. అయితే ఆలయానికి చుట్టు ఉన్న నివాసాలను కొనుగోలు చేసామని అయితే సన్నిధి వీధిలో కొందరు వ్యాపారులు రోడ్డును కూడా ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటూ ఆలయ వాతావరణానికి విఘాతం కల్పిస్తున్నారు. ఈ వాతావరణంలో మార్పు తీసుకురావటానికి మొదటి దశగా రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. జలవినాయక ఆలయం వరకు 56 అడుగుల రోడ్డు,మధ్యలో డివైడర్లు అందమైన లైటింగ్ ఉందన్నారు. అక్కడ నుంచి లోబావి వరకు ఆలయ 4వ గేటు వద్ద దుకాణదారులు రోడ్డు మీదకు విస్తరించి వ్యాపార రంగంగా మారిందన్నారు.అందుకే మొదటి దశగా ఆక్రమణలను తొలగించామన్నారు. ఇక్కడ కనీసం 40 అడుగుల రోడ్డు నిర్మాణానికి ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించామన్నారు. ప్రస్తుతం తొలగించిన రోడ్డు హద్దుల్లో ఇనుప రాడ్‌లు నాటుతున్నట్లు ఇఓ వివరించారు.



సన్నిధివీధిలో ఆక్రమణలను తొలగింపును పరిశీలిస్తున్న ఇఓ బాపిరెడ్డి

**నాల్గవ గేట్ నుంచి వాహనాలే రాకుండా చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే వివిపిల వాహనాలు కూడా నాల్గవ గేట్ నుంచి లోపలకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు మార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు.

# తిరుమల సమాచారం

## ఆధ్యాత్మికభావం నింపిన శ్రీమన్నారాయణీయ సహస్రగళార్చన

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో దైవనామస్మరణ, ఆధ్యాత్మిక భావన ప్రజలకు ఎంతో అవసరమని, మానసిక దృఢత్వం కూడా ముఖ్యమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. భక్తితో కూడిన అఖండ పారాయణాలు, సహస్రగళార్చన వంటి సామూహిక పారాయణం వల్ల మానవులకు మానసిక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. కలియుగవైకుంఠం తిరుమలలో ఆస్థానమండపం వేదికగా శ్రీమన్నారాయణభక్తబృందం ఆధ్వర్యంలో తెలుగురాష్ట్రాల్లోనే తొలిసారిగా శ్రీమన్నారాయణీయం సహస్రగళార్చన నిర్వహించారు. గళార్చనతో సప్తగిరులు పులకించాయి. శనివారం ఉదయం 10.30గంటలకు మొదలైన ఈ కార్యక్రమం సాయంత్రం 6గంటలవరకు నిరాటంకంగా కొనసాగింది. 1,036 శ్లోకాలతో ఉన్న శ్రీమన్నారాయణీయం కేరళ రాష్ట్రంలో సుప్రభాత పారాయణంగా ప్రాచుర్యంలోఉంది. తమిళనాడులోనూ ఈ పారాయణ చేస్తున్న భక్తులు అనేకమంది ఉన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో తెలుగురాష్ట్రాల్లోనే తొలిసారిగా ఈ పారాయణం ఏర్పాటు చేశారు. సుమారు 1,200మందికి పైగా సాధకులు స్తోత్రసమర్పణ చేశారు. అగ్రేపశ్యామి, సాంప్రాయనం బృందాలు గత రెండేళ్ళుగా పారాయణంపై సాధకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చాయి. శ్రీమన్నారాయణీయ పారాయణం అభ్యసించిన వారంతా తిరుమలక్షేత్రంలో గళార్చనలో పాల్గొని నృసింహ భజన, హనుమాన్‌ఛాలీసా,జయజనార్థన భజన గోవిందనామాలు ,రాధేభజన ,పంచరత్నస్తోత్రాలను పారాయణం చేశారు.ఈ కార్యక్రమానికి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణీయ సహస్రగళార్చనలో పాల్గొనడం ఎంతో అదృష్టమన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సాధారణమైన విషయం కాదని, ఇందుకు కృషి చేసిన అరుణ, టిటిడి డిఇ చంద్రశేఖర్‌లను ఆయన అభినందించారు.



## టిటిడి పథకాలకు రూ.2.02కోట్లు విరాళం

**తిరుమల,నవంబర్ 23ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం విద్యవైద్య రంగాల్లో విశేషసేవలకు అవసరమైన పథకాలను నిర్వహిస్తోంది. ఈ పథకాలకు దాతలు విరాళాలను అందిస్తున్నారు. శనివారం ఉదయం చెన్నైకు చెందిన వర్ధమాన్‌జైన్ టిటిడి ఎస్వీ అన్నప్రసాదంకు 1.01కోట్లు, ప్రాణదానట్రస్ట్‌కు 1.01కోట్లు రూపాయలు డిడిలను విరాళాల రూపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో ఆనందం: సినీ నిర్మాత

**తిరుమల,నవంబర్ 23ప్రభాత వార ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని సినీనిర్మాత, ఆదిత్యరామ్‌గ్రూప్ ఛైర్మన్ ఆదిత్యారామ్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.



## భగవన్నామస్మరణతోనే ముక్తి

### - వ్యాసరాజమఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రజలు భక్తిభావంతో భగవన్నామస్మరణతోనే మక్తికలుగుతుందని వ్యాసరాజ మఠాధిపతి విద్యాశ్రీశతీర్థస్వామి హితవు చేశారు. కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే లోకక్షేమం ఉంటుందని విద్యాశ్రీశతీర్థస్వామి తెలిపారు. శనివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయసాంప్రదాయంగా పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విద్యాశ్రీశతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రదాయాలకు పెద్దపీట

### -30న స్వర్ణముఖి హారతుల సంబరాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పురాతన సంప్రదాయ పద్ధతులకు యువకులైన ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇఓ బాపిరెడ్డి సంస్కరణలతో పలు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక చింతన ధార్మికతకు పెద్ద పీట వేస్తున్నారు. దళారులకు చెక్ పెడుతూ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కోరుకకుంటున్న పరిపాలనలో మార్పులు చేర్పులకు శ్రీకారం చుడుతున్నారు.ఈ నెల 30న కార్తీక 'మాస శివరాత్రి' సందర్భంగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఆచార వ్యవహారాలకు సంబంధించి ఇఓ బాపిరెడ్డి స్థానికంగా అనుభవం ఉన్న డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ లోకేష్‌రెడ్డి,టెంపుల్ ఇన్సె పెక్టర్లు హరియాదవ్, సుదర్శనంలతోచర్చించుకకుంటూ నదీ హారతులకు ఏర్పాట్లు చేపట్టారు. పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో వెలసిన భోళాశంకరుని సని ్నధిలో ఎన్నో పురాతన సంప్రదాయాలక స్వస్తి చెప్పారని అందులో పూర్వ విజయయాత్రంలో భాగంగా రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు విచే ్చసినపుడు ఇక్కడి స్వర్ణముఖి నదిలో 'కార్తీక మాసంలో గంగమ్మ తల్లికి హారతులిచ్చారని' ప్రస్తుతం ఆ మహోన్నత కార్యక్రమాల్ని చేపట్టారు. ఇదో మహా ఉత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్వర్ణముఖి నదికి నీళ్ళు కూడా వస్తున్నాయి. ఈ నెల 30న స్వర్ణముఖి నదిలో నిర్వహించే 'హారతులకు' సంబంధించిన ఏర్పాట్లను పనులకు సంబందించి ఆలయ ఇఓ బాపిరెడ్డి ఆలయ అర్చకుతోనూ,అధికారులతో సమీక్షించారు. నదిలోకి దిగే మెట్లు ఏర్పాటు ను ఆయనే స్వయంగా పరిశీలించారు. అలాగే నదిలో శుభ్రం చేయటం వల్ల అక్కడక్కడా ముళ్ళ కంపలుండటంతో వాటిని తొలగించాలని ఆదేశించారు.



స్వర్ణమ్మకు హారతులిస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

ఆర్థిక మంత్రి సమావేశంలో కీలకంగా ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ ఖరారు చేసిన లెక్కలు ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను రెవెన్యూలోటు రూ.43,488కోట్లు ,ద్రవ్యలోటు రూ.52,509 కోట్లుగా చెప్పడం జరిగింది. రెవెన్యూలోటు, ద్రవ్యలోటు వరుసగా3.3శాతంగాను, 3.98 శాతంగాను ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, రూ.2,94,427.25కోట్లు కి ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,35,916 రెట్లుగా, మూల ధన వ్యయం అంచనా 32,712,84 కోట్లు గాను, రెవెన్యూలోటు రూ.34,743,38 కోట్లు, ద్రవ్యలోటు 68,742.65 కోట్లుగా ప్రతిపాదించారు, ఈ క్రమంలో ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉందని, అయినా ఏ అభివృద్ధిపని ఆగదని స్పష్టంచేసారు.సీఎం చంద్రబాబు తన దగ్గర దబ్బులేదని,సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రహదారుల అభివృద్ధి,అమరావతి,పోలవరం నిర్మాణం కేంద్ర సహాయంతో నిర్మిస్తామన్నారు. అభివృద్ధిపనుల్లో ప్రజాభాగస్వామ్యం పెరుగుతుందన్నారు.ఆర్థికంగా గత ప్రభుత్వంఎంతగా రాష్ట్రాన్ని విధ్వంసంచేసింది సభలో వివరించారు.మొత్తమ్మీద 16వ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం సంకల్పబలాన్ని స్పష్టం చేసింది. మెగా డీఎస్సీ నిర్వహణ,అమరావతి పునర్నిర్మాణానికి కట్టుబడి ఉంటామన్నారు. 10 రోజుల సభానిర్వహణా నేపథ్యంలో డిప్యూటీ స్పీకరుగా కనుమూరు రామకృష్ణంరాజు ఎన్నికయ్యారు.చీఫ్ విప్,విప్‌లు ఎన్నికలు జరిగాయి.చివరి రోజున ఈ పర్యాయం తొలిసారిగా పీఏసీ సభ్యులకు ఎన్నిక జరుగింది.అధికార పక్షానికే పద్దుల కమిటీ ఛైర్మన్ పదవి దక్కింది.శాసనసభా నిర్వహణలోసభా సమయాన్ని వృధాకాకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించారు.ఉభయ సభల్లోనూ ఉపముఖ్యమంత్రి పవన్ తనదైన శైలికిభిన్నంగా హుందాగావ్యవహరించారు. గ్రామీణాభివృద్ధి,ఇంటింటికిమంచి నీరు తదితరంశాలపై ఆయన వివరించారు.

# సంపద సృష్టిపైనే 'బడ్జెట్‌సభ'లో కీలక చర్చ

**ఘంటా విజయకుమార్**

ఏపీ 16వ అసెంబ్లీ రెండవ సమావేశాలు అత్యంత రసవత్తరంగా జరిగాయి, 2024-25ఆర్థిక ప్రణాళిక (నాలుగునెలలు)కు ఆమోదం,వివిధ కీలకమైన బిల్లుల సవరణ,సూపర్ సిక్స్ హామీలపై చర్చ.సంబంధిత బిల్లుల ఆమోదం లక్ష్యంగా ఈ సమావేశాలు జరిగాయి.ఈ నెల 11 నుంచి ఈ నెల22 వరకు మధ్యలో నూతన ఎంఎల్ఏలకు శిక్షణా తరగతుల నిర్వహణ కోసం ఇచ్చిన సెలవు మినహా శాసనసభ నిరాటంకంగా జరిగింది.అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేది లేదని సమావేశాలకు ముందే వైకాంగ్రెస్ పార్టీ నేత వైస్‌జగన్ ప్రకటించారు.తమకు ప్రతిపక్షనేత హోదా,తమ సభ్యులకు మాట్లాడే సమయం అధికంగా ఇవ్వడం తదితర అంశాలకు సంబంధించి ఆయన సభకు రావడానికి డిమాండ్ పెట్టారు.దీంతో ఎన్డీఏకుచెందిన 164మంది సభ్యులుమాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంలో ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలపై చర్చించేందుకైనా దమ్ముంటే ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రావాలంటూ ఆ పార్టీ నేతలు సవాల్‌చేశారు. ఇదే సందర్భంలో సంఖ్యాబలపరంగా అధికంగా ఉన్న శాసనమండలిలో వైకాంగ్రెస్ పార్టీ అధికారపక్షంపై విరుచుకుని పడింది.పీడీఎఫ్ ఎంఎల్‌సీలు కొన్ని సందర్భాల్లో వారికి సహకరించడంతో అధికార పక్షం కొద్దిగా ఇబ్బంది పడినా,విపక్షాలను దీటుగానే ఎదుర్కొంది.అధికార పక్షం మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ,కింజరపు అచ్చెన్ననాయుడు దాదాపు విపక్షాలపై యుద్ధమే చేసారు.అచ్చెన్ననాయుడు,నారా లోకేష్‌ల నడుమ ఒక దశలో వాడి,వేడి చర్చలు జరిగాయి. ఎవ్వరు తగ్గని పరిస్థితి. ఈదశలో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు సమయస్ఫూర్తిగానే వ్యవహరించారు. ఒక్కవైపు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనే అధికార పక్షం ఆరోపణల నడుమ ఆయన చాలా సమన్వయంతో వ్యహరించి కౌన్సిల్‌ను నడిపించారు. రెండు అంశాల విషయంలో మండలి నుంచి వైకాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేసారు. సాధారణంగా శాసనసభలో ఆమోదితమైన బిల్లులను విపక్ష సభ్యులు అధికంగా ఉన్న కౌన్సిల్‌లో మోదించడం అరుదు. అయితే శాసనమండలిలో బిల్లు విషయంలోకాక పెట్టించే చర్చ జరిగినా ప్రభుత్వం పెట్టినఅన్ని బిల్లులను ఆమోదించారు. ఒక సభ కీలకంగా బడ్జెట్‌పై జరిగింది.24-25 ఆర్థిక సంవత్సరం రెండు ఓటాన్ అకౌంట్‌లను ప్రభుత్వం కొనసాగించింది. ఈ సమావేశంలో ఆర్థిక సంవత్సరం నాలుగు నెలలే ఉన్నా, పూర్తి స్థాయి ఏపీ వార్షిక ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టే సందర్భంగా మంత్రిపయ్యావుల దేవుని చిత్రపటం ముందు ఆ దస్త్రాన్ని ఉంచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తరువాత సీఎం చంద్రబాబును కలిసారు. మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్




మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.అసెంబ్లీలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగిస్తూ ఈ విషయం స్పష్టం చేసారు. మహిళల ఉచితబస్సు ప్రయాణానికి ప్రభుత్వం కట్టుబడిఉంది.త్వరలోనే ఈ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.4,285 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామని మంత్రి చెప్పారు. పేదరికం కారణంగా రాష్ట్రంలో ఏఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వఉద్దేశమని చెప్పారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థికసాయం అందజేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. అదేవిధంగా, దీపం-2పథకం ద్వారా గృహిణులకు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు.ఈపథకం కింద ఇప్పటికే 5లక్షల మంది గృహిణులు లబ్ధిపొందుతున్నారని అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలపై అమలుపై సీఎం చంద్రబాబు స్పష్టతతో ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలకు రాకుంటే చట్టాలను అనుసరించి చర్యలుంటాయని ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టంచేసారు.అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని, మైక్ఇస్తే కట్‌చేస్తారని, ఎమ్మెల్యేలాగా రెండు నిమిషాలు మాట్లాడేందుకు అసెంబ్లీకివెళ్లడం ఎందుకని ఎమ్మెల్యే జగన్ అన్న విషయం తెలిసిందే. ఈ అంశంపైబీఏసీ మీటింగ్‌లో శాసనసభ స్పీకర్‌చింతకాయల అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు.జగన్ అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఈ నెల 22వరకూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని, అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.. బిల్లులు, చర్చలకు అనుగుణంగా కొన్ని రోజులు రెండు పూటలా అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. 8 బిల్లులతో పాటు ప్రభుత్వ పాలసీలకు ఆమోదం తెలపాలని నిర్ణయించినట్లు స్పీకర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవాలని 39 శాఖలకు సంబంధించిన ప్రతిపాదనల గురించి తెలుసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అధ్యయనంచేసి సభలో చర్చించాలన్నారు. ఎమ్మెల్యేలు తమ వెంట అనుచరుల్ని అసెంబ్లీకి తీసుకుని రావటం మానుకోవాలని?అసెంబ్లీ భోజనంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఎమ్మెల్యే అయినాభోజనం బాగుందని అంటున్నారా అంటూ అధికారులపై మండిపడ్డారు. సభ్యులకు వేరుగా, ఇతరులకు వేరుగా భోజనం పెట్టారా అంటూ నిలదీశారు. అందరికీ ఒకేలా భోజనం పెట్టామన్న అధికారులు తెలిపారు. ఒకేలా భోజనం పెడితే తానెందుకు నిలదీస్తానన్న సభాపతి ప్రశ్నించారు.తనకు ఫిర్యాదులు ఎందుకొచ్చాయో సమాధానం చెప్పాలని తేల్చి చెప్పారు. అసెంబ్లీ అంటే తమాషా అనుకుంటున్నారా అంటూ అధికారులు, కాంట్రాక్టర్‌పై సభాపతి తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరికోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన చర్చజరపడం సభ్యుల బాధ్యతని అన్నారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరై సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. చీఫ్ విప్,విప్‌లను రేపు ఖరారుచేస్తామని చంద్రబాబుతెలిపారు. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో సభలో చంద్రబాబు హుందాతనం చూశానని జనసేన పక్షనేత నాదెండ్ల మనోహర్ గుర్తుచేశారు. కనీసం15 రోజులైనా అసెంబ్లీ జరగాలని బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్ రాజు ఆకాంక్షించారు.ఏపీ అసెంబ్లీలో రూ.43,402కోట్లతో అగ్రికల్చర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినవ్యవసాయ మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు రూ.43,402 కోట్లతో ఏపీ వ్యవసాయబడ్జెట్,రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు. భూసార పరీక్షలకు రూ.38.88కోట్లు విత్తనాల పంపిణీకి రూ.240కోట్లు,ఎరువుల సరఫరాకు రూ.40 కోట్లు, పొలం పిలుస్తోంది రూ.11.31 కోట్లు. డిజిటల్ వ్యవసాయం రూ.44.77కోట్లు,-వ్యవసాయ యాంత్రీకరణ 187.68 కోట్లు, వడ్డీలేని రుణాలు రూ.628 కోట్లు -అన్నదాత సుఖీభవ రూ.4,500కోట్లురైతు సేవాకేంద్రాలురూ.26.92కోట్లు వాటిద్వారా ఎరువుల పంపిణీ ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్ రూ.44.03 కోట్లు పంటలబీమా రూ.1,023 కోట్లు వ్యవసాయ శాఖ రూ.8,564.37 కోట్లు.ఉద్యానశాఖ రూ.3,469.47 కోట్లుపట్టు పరిశ్రమ రూ.108.44 కోట్లువ్యవసాయ మార్కెటింగ్ రూ.314.8 కోట్లు సహకారశాఖ రూ.308.26 కోట్లుప్రకృతి వ్యవసాయం రూ.422.96 కోట్లు ఉచిత వ్యవసాయ విద్యుత్ రూ.7,241.3కోట్లు నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ రూ.14,637.03 కోట్లు తదితర కేటాయింపులు జరిపారు. ●

---

తమిళనాడు

సినిమా రంగంలో పేరుసాధించిన నటీనటులు గాని, ఇతర విభాగాలకు చెందిన వారుగాని యధేచ్ఛగా ఏదైనా మాట్లాడవచ్చునా? ఇతర ఏరంగంలోకైనా ప్రవేశించి అక్కడ కూడా రాజ్యమేలేప్రయత్నం చేయవచ్చునా? చాలా కాలం నుంచే చర్చనీయాంశమవుతున్న విషయం ఇది. ఇటీవల నటి కస్తూరివ్యాఖ్యలు వివాదంతో ఈచర్చ మరోసారి తెరపైకి వచ్చింది. నటీనటులు సినిమా రంగంలో పాపులరైన తర్వాత వ్యాపారరంగంలోకో, రాజకీయ రంగంలోకో ప్రవేశించడం, అక్కడ కూడా కొందరు రాణించడం సాధారణమైపోయింది. దక్షిణాదిలో తమిళనాట ఈధోరణి ఎక్కువగా కనిపిస్తుంది.దక్షిణాదిలోని నాలుగు ప్రధాన భాషల చలన చిత్రరంగాలు మద్రాసు (చెన్నై) లోనే మొదటి నుంచి వర్ధిల్లడంతో ప్రభావం పరస్పరం పడి తమిళుల తర్వాత తెలుగు నటీనటులు రాజకీయాలలో రాణిస్తూవచ్చారు. కొందరు వ్యాపార రంగంలోను ప్రముఖులయ్యారు. మరికొందరు సాహిత్య, ఆధ్యాత్మిక రంగాల్లోను రాణించిన వారున్నారు. అయితే కొందరు మిడిమిడిజ్ఞానంతో 'వాక్ స్వాతంత్ర్యం' ఉన్నది కదా అని యధేచ్ఛగా ప్రకటనలు చేస్తేనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవలి కస్తూరి వివాదం అటువంటిదే. తమిళనాడులోనితెలుగువారిపై చేసిన వ్యాఖ్యలు ఆమె అరెస్టయ్యేవరకు తీసుకువెళ్లాయి.గత శనివారం (16,నవంబరు) కస్తూరిని హైదరాబాద్‌లో అరెస్టు చేసి చెన్నైలోని ఎగ్మూర్ కోర్టులో హాజరు పరచగా ఆమెకు 14 రోజుల రిమాండ్‌విధించి జైలుకు పంపించారు. అయితే తాను 'సింగిల్ మదర్'నని 'స్పెషల్లీ ఏబుల్డ్ చెల్డ్' ఉన్నదనీ చెప్పడంతో, కోర్టు సానుభూతితో కేసును విచారించి ఐదురోజులలోపునే బెయిలు మంజూరు చేసింది.అయితే అసలు వివాదం అక్కడితో ముగియలేదనే చెప్పాలి.అది మరికొన్ని మలుపులు తిరుగుతూ కొత్తవివాదాలను సృష్టిస్తున్నట్లుగా కనిపిస్తోంది.నవంబరు 4న తమిళ బ్రాహ్మణ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కస్తూరి శంకర్ మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితం రాజుల కాలంలో అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వచ్చినవారే తెలుగువారని వ్యాఖ్యానించారు. అదే తర్వాత సంచలనంగా దుమారం రేపింది. అటు తమిళులు, తెలుగువారు కూడా

# 'తెలుగు' రగడ!

**ఎ.వి.వి ప్రసాద్**

తీవ్రంగానే స్పందించారు. అప్పట్లో అలా వచ్చిన తెలుగువారందరు ఇప్పుడు తమది తమిళజాతి అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని కూడా ఆ సమావేశంలో కస్తూరి వ్యాఖ్యానించడం మరింత వివాదాస్పదమైంది. ఈ వివాదం ఎక్కడిదాకా వెళ్లిందంటే తమిళులు, తెలుగువారి పుట్టుపూర్వోత్తరాలను సైతం బయటకు లాగింది. మళ్లీ వాటిపై వివాదాలు. అఖిల భారత తెలుగు సమ్మేళనం తరపునఎగ్మూర్ పోలీసు స్టేషన్‌లోకేసు నమోదవడంతో సమన్లు తీసుకొని పోలీసులు వెళ్లారు కానీ ఆమె చెన్నైలో లేకపోవడంతోపరారైనట్లు ప్రకటించారు. తర్వాత హైదరాబాద్‌లోపట్టుబడిన కస్తూరిని పోలీసులు చెన్నైకి తరలించారు. తాను



నటి కస్తూరి

తెలుగువారికి వ్యతిరేకంగా మాట్లాడలేదనీ,తనవ్యాఖ్యలను కొందరు వక్రీకరించారనీ అంటున్నా సోషల్ మీడియాలో ఆమె విడియోలు హల్‌చల్ చేస్తూ వాస్తవమేమిటో వెల్లడిస్తున్నాయి. డిఎంకె పార్టీని విమర్శించినట్లుగా ఉన్నా,ఆమెవ్యాఖ్యలు తెలుగువారిని కించపరిచేవిగా కూడా ఉన్నాయన్నదే పలువురి అభిప్రాయం.నిజానికి ఏడుకోట్ల తమిళనాడు జనాభాలో రెండు కోట్లుపైగా తెలుగువారున్నారు.ప్రభుత్వ ఖజానా లెక్కలప్రకారం చూసినా చెన్నైలో తెలుగువారు 48శాతం ఉన్నారు. మిగిలిన భాషలవారు 15శాతంఉంటే తమిళులు 37 శాతం వరకుఉన్నారు. అంటే మెజారిటీ తెలుగువారిదే. తెలుగువారంటే కొన్ని వందల యేళ్లుగా తమిళనాడులో స్థిరపడిన తెలుగువారి సంతతి. చరిత్రలోకి వెళ్తేచాలా ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. తమిళనాడులోని మెజారిటీ ప్రాంతాలలో తెలుగువారిదే ఇప్పటికీ ఆధిక్యం.తెలుగు ఓట్లను కాదనుకునే ఏ రాజకీయ పార్టీ అక్కడ లేదనే చెప్పాలి. ప్రస్తుతం స్టాలిన్ ప్రభుత్వంలో కూడా ఐదుగురు మంత్రులు తెలుగువారే. అన్నా డిఎంకె, డిఎంకె పార్టీలలోని ముఖ్యులలో చాలా మంది తెలుగువారే. డిఎంకె అధినేత అయిన స్వర్గీయ కరుణానిధిగాని,అన్నా డిఎంకె అధినేత్రి అయిన స్వర్గీయ జయలలితగాని తెలుగుమూలాలున్నవారే. కొచ్చిన్‌లోనో, త్రివేంద్రంలోనో వినిపించని తెలుగు చెన్నైలో వినిపిస్తుంది. భాషావాదం, ద్రవిడవాదం ప్రబలిన తర్వాత అక్కడి తెలుగువారు కూడా తమమూలాలను మరుగుపరుచుకొంటున్నారు గాని తమిళనాడులోని అధిక శాతం ప్రాంతాలలో ఎవరిని కదిలించినా తెలుగే వినిపిస్తుంది.ఇంకా ఆశ్చర్యం కలిగించే మరో విషయం చెన్నైనగర నిర్మాణానికి ఆద్యులు తెలుగువారే.చరిత్రపుటలు తిప్పితే ఈవిషయంతెలుస్తుంది. వీటిలో ఎన్నివిషయాలు కస్తూరికితెలుసునో, లేదో కానీ అనవసరమైన వ్యాఖ్యలుచేసి వివాదంలో చిక్కుకొన్నారు. తాను డిఎంకెను విమర్శించే నేపథ్యంలో తెలుగువారికీ అన్యాయం జరిగిందని చెప్పాను కానీ తూలనాడలేదని సమర్థించుకోవడానికి ఆమె ప్రయత్నించారు కానీ దానికి తగిన పబ్లిసిటీ లభించకపోవడంతో వివాదం రాజుకొంటూనే ఉంది. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనకు ముందు తమిళనాడులో స్థిరపడిన తెలుగువారిని 'స్థానికులు'గానే పరిగణిస్తూ బ్రాహ్మణులను మాత్రం పరాయివాళ్లుగా భావించడమేమిటంటూఆమె మరోప్రశ్న కూడావేశారు.ఇది కూడా చాలా వివాదాస్పదమైంది.కులాల పేరుచెప్పి ఆమె పాపులర్ అవుదామనుకొంటున్నారంటూ కొందరు ఆగ్రహించడంతో తన అభిప్రాయం అది కాదంటూ మళ్లీ ఆమె నాలుక్కరుచుకున్నారు.ఆమె ఇలాఏదోఒకటి అనడం, అది వివాదాస్పదమైతేతాను అలా అనలేదనడం ఇటీవల చాలాసార్లు జరిగింది. కేవలం వివాదాలతోనే పాపులర్ కావాలనుకుంటే అది ఎంతమాత్రం మంచిదికాదనే చెప్పాలి. కస్తూరి వ్యాఖ్యలతో తమిళనాడులోని తెలుగు సంఘాలే గాక హైదరాబాద్‌లోని తెలుగు ప్రముఖులుకూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేశారు. ఆమె ఇప్పటికైనా తన పొరబాటును గ్రహించి దానికి తగిన విధంగా వివరణ ఇస్తే బాగుంటుంది. ●

---

ఇజ్రాయెల్

సరిహద్దుదేశాల్లో కొనసాగుతున్న యుద్ధకాండ ఆదేశాల్లోనిసామాన్య పౌరులకు జీవించడం కష్టంగా మారిపోతోంది. ఆధిపత్య ధోరణులు, సామ్రాజ్యవిస్తరణ కాంక్షలు పెరిగిపోతున్న నేటి తరుణంలో అధినేతలపై అంతర్జాతీయ కోర్టు జారీచేసిన అరెస్టు వారంట్లు ఈవారంలో ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసాయి. తాజాగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, ఆయన రక్షణశాఖలో పనిచేసిన యోవ్ గ్యాలంట్‌లపై అంతర్జాతీయ కోర్టు అరెస్టువారంట్లు జారీచేసింది. హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం పబ్లిక్‌ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్ ఇందుకు సంబంధించిన ఆధారాలను నివేదించి నెతన్యాహుపై అరెస్టువారంట్లు జారీచేయాలని కోరారు. మొత్తం 124 మంది సభ్యదేశాల ఆమోదం ఉన్న ఈ అంతర్జాతీయ న్యాయస్థానంలో వాస్తవానికి ఇజ్రాయెల్, అమెరికాల ప్రాతినిధ్యం లేదు. అదేవిధంగా రష్యాకూడా లేదని పుతిన్ వాదన వినిపిస్తున్నారు. నెతన్యాహుకు ముందే రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై సాగించిన దండయాత్రలో యుద్ధనేరాలకు పాల్పడ్డారంటూ ఆయనపైనా అరెస్టు వారంట్ అయింది. అయితే ఇప్పుడు గమనించాల్సింది ఏంటంటే ఈ ఇరువురు అధినేతలు కూడా ఈ వారంట్లను ఖాతరు చేయడంలేదు. నెతన్యాహు అయితే తనను ఏశక్తి కూడా అడ్డుకోలేదని, ఇజ్రాయెల్ ప్రజల రక్షణకోసం తాను చేస్తున్న ప్రతి చర్యను అడ్డుకునే శక్తి ఏదీ లేదంటూ బహిరంగంగానే వ్యాఖ్యలు చేసారు.అలాగే రష్యా అధినేత పుతిన్ కూడా అంతర్జాతీయ కోర్టు పరిధిలోకి తాము రామంటూ తనపై జారీచేసిన అరెస్టు వారంట్ కేవలం అవాస్తవాలను ఆధారంగా చేసుకుని జారీ చేసిందేనని అన్నారు. వాస్తవానికి అంతర్జాతీయ కోర్టు ఒక అధినేతపై వారంట్ జారీ చేసిందంటే ఇకపై ఆ నేత ఏ దేశానికి వెళ్లినా అంటే కోర్టు ఏర్పాటు కోసం రోమ్‌లో జరిగిన ఒప్పందంపై సంతకాలు చేసిన 124 దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు చేయవచ్చు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకుడు, మంత్రి లేదా ప్రధాని అధ్యక్షుడు ఇలా ఎవరైనా సరే వారిని ఆ దేశం అరెస్టుచేసి అంతర్జాతీయ న్యాయస్థానం ముందు నిలబెట్టే వెసులుబాటు ఉంది. నెతన్యాహు యుద్ధంతో

# అధినేతలకు అరెస్టు వారంట్లు!

**గన్ని మోహన్**

పాటు మానవతా తప్పిదాలు కూడా చేసారని అవన్నీ యుద్ధనేరాల కిందకే వస్తాయంటూ చీఫ్ పిపి కరీమ్‌ఖాన్ పేర్కొంటున్నారు.వాటిలో పౌరులకు మందులు, నిత్యావసరాలంటే ఆహారం, విద్యుత్, మంచినీరు, వంటివి అందకుండా చేయడం, చివరకు అంతర్జాతీయ మానవతా సాయాన్ని కూడా నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టారని అభియోగాలు నమోదయ్యాయి. ఇప్పటికే ఐక్యరాజ్యసమితిలోని మానవహక్కుల కమిటీ అటు ఉక్రెయిన్‌లోను, ఇటు గాజాస్ట్రిప్‌లోను కూడా రష్యా, ఇజ్రాయెల్‌లు యుద్ధనేరాలకు పాల్పడినట్లు నివేదికలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఈవారంట్లపై సభ్య దేశాలు స్పందించాయి.



బెంజమిన్

ప్రత్యేకించి నాటోదేశాల్లో ఇజ్రాయెల్ అధినేత కనుక పర్యటిస్తే ఏ క్షణంలోనైనా అరెస్టు చేయవచ్చు. అయితే మిత్ర దేశాలైన అమెరికా, ఉత్తర కొరియా వంటిదేశాలు ఈ వారంట్లను ఖండించాయి. ఇజ్రాయెల్ నేతకు భద్రత అనివార్యం అవుతుందని కూడా భరోసా ఇచ్చాయి. ఇక ఫ్రాన్స్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాల్లో కనుక పర్యటనకు వెళితే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును ఆ దేశాలు అరెస్టు చేసే ప్రమాదం లేకపోలేదు. అయితే ఆదేశాల ధోరణులను బట్టి ఈ అరెస్టులు ఉంటాయి. గతంలో ఉక్రెయిన్ యుద్ధనేరాలపై అరెస్టువారంట్లు జారీ అయిన రష్యా అధ్యక్షుడు పుతిన్ మంగోలియాలో పర్యటించారు. ఆ దేశం కూడా ఐసిసిలో సభ్యదేశమే. అయితే ఎలాంటి అరెస్టులు చేయ బోమనిముందే తెగేసి చెప్పింది. దీనితో ఆనాడు పుతిన్ అరెస్టు అంశం తెరపైకి రాలేదు. అలాగే పుతిన్ చైనా, ఉత్తరకొరియా ఇతర నాటో వ్యతిరేక కూటమి దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు కాబోరన్న ధీమా ఉంది. ఇప్పుడు అదేవిధంగా ఇజ్రాయెల్ ప్రధానికి సైతం అమెరికా మిత్రదేశాలన్నీ కూడా భద్రత కల్పించే అవకాశాలు కూడా లేకపోలేదు.ఇప్పటికే అమెరికా ఈ వారంట్ల జారీని తీవ్రంగా ఖండించింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఏర్పాటుకు 1998 లో రోమ్‌లో జరిగిన అంతర్జాతీయ ఒప్పందంలో 124 దేశాలు సంతకాలు చేసాయి. అందులో యుకె కూడా ఉంది. ఐసిసి చట్టాన్ని 2001లో యుకె కూడా ఆమోదం తెలిపింది. ఈ చట్టం ప్రకారం ఎవ్వరైనా సరే ఐసిసి అరెస్టు వారెంట్ జారీ అయి తమ దేశంలోకి వస్తే వాటి ఆధారంగా అదుపులోకి తీసుకుని ఆదేశ కోర్టులో హాజరు పరిచి ఆ తర్వాత హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టులో ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. అప్పుడు ఆ కోర్టు విచారణ ప్రారంభిస్తుంది. ఇప్పుడు ఇజ్రాయెల్ మిత్రదేశాలు అమెరికాతోపాటే అగ్రరాజ్యం మిత్రదేశాలు కూడా అమెరికా నిర్ణయాన్ని గౌరవించాల్సి ఉంటుంది. అలాగే అర్జెంటీనా కూడా అరెస్టు వారంట్లు జారీ చేయడాన్ని ఖండించింది. యూరోపియన్ యూనియన్ మాత్రం అంతర్జాతీయ చట్టం జారీచేసిన వారెంట్లను గౌరవించాల్సి ఉంటుందని, న్యాయసూత్రాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందేనని చెపుతూ యూరోపియన్ యూనియన్‌లోని దేశాల్లో ఎక్కడ పర్యటించినా అరెస్టు అవకాశం లేకపోలేదన్న సంకేతాలిచ్చింది. అందువల్లనే ఇప్పుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కానీ, ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కానీ తమ మిత్రదేశాలు మినహా మరెక్కడా పర్యటనకు వెళ్లకపోవచ్చు. అయితే పుతిన్‌లాంటి మొండిధైర్యం నెతన్యాహులోకూడా అంతకుమించే ఉన్నాయి. అందువల్ల ఇద్దరూ కూడా ఇప్పుడు ఐసిసి వారెంట్లను బేఖాతర్ చేసిన నేతలుగా ప్రస్తుతం చరిత్రకెక్కారు.అయితే ఐసిసి ఏవిధంగా స్పందిస్తుందన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్న. ఐసిసి భవిష్యత్ కార్యాచరణ ఆధారంగానే ఈ నేతల భవిష్యత్తు ఉంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●

---

# దేశంలో ఈ కీచకపర్వం ఇంకెన్నాళ్లు?

**యేచన్ చంద్ర శేఖర్**

డిసెంబర్ 2012లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ అ(హ)త్యాచార సంఘటన యావత్ దేశాన్ని కుదిపేసిన నేపథ్యంలో అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నేరస్థులను ఉక్కుపాదంతో నలిపివేసేందుకు లోక్‌సభలో మార్చి19, రాజ్యసభలో మార్చి 21,2013 నిర్భయ చట్టం" ఆమోదం పొంది అమలులోకి వచ్చినప్పటికీ పరిస్థితిలో వీసమెత్తు మార్పుకూడా రాకపోవడం అత్యంత శోచనీయం. దేశంలో సగటున ప్రతి 16.6 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతోందన్న విషయం మనలో ఎందరికి తెలుసు? నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) అధ్యయనం ప్రకారం రాజస్థాన్‌లో ప్రతి గంట37 నిమిషాలకు, ఉత్తరప్రదేశ్ 2 గంటల 22 నిమిషాలకు అత్యాచారాలు జరుగుతుండగా తరువాత స్థానాల్లో మధ్యప్రదేశ్, మహారాష్ట్రలున్నాయి. ఆంధ్రప్రదేశ్లో ప్రతి 14 గంటల 6 నిమిషాలకు,తెలంగాణలో 10 గంటల 45 నిమిషాలకు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నట్లు ఎన్‌సి ఆర్ బి నివేదిక ద్వారా తెలుస్తోంది. మన దేశంలో కొన్ని కఠినమైన చట్టాలున్నప్పటికీ అవి అత్యాచారాలను అరికట్టడంలో నిస్సహాయంగా మిగిలిపోతున్నాయి. కోల్కతాలో డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసు దావానలంలా వ్యాపించి దేశవ్యాప్తంగా వైద్యుల నిరసనలకు, ప్రజాందోళనలకు దారితీసింది. ఈ సంఘటన వెలుగులోకి వచ్చినప్పటి నుండి విభిన్న కథనాలు,దిగ్భ్రాంతికరమైన నివేదికలు బయటకు వస్తుండడంతో పోలీస్‌శాఖ మాత్రం వాటిని నిరాధారమైన నివేదికలుగా కొట్టిపారేస్తూ, నిర్ధారణ లేకుండా నకిలీ సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని ప్రతి ఒక్కరినీ కోరింది. బాధితురాలి ఎముకలు విరగడం లాంటి వార్తలను, ఇతర కోణాలను ఆశాఖ ఇప్పటికే తోసిపుచ్చింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రి, హోం మంత్రి స్వయంగా తానే అయినప్పటికీ, మమతా బెనర్జీ ఈ కేసులో పరోక్షంగా నిందితులను కాపాడేందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కోల్కతా హై కోర్టు కేసును సిబిఐకి అప్పగించింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు నేరాన్ని ఉదయమే గుర్తించినప్పటికీ కళాశాల ప్రిన్సిపాల్ అది ఆత్మహత్య అన్నట్లు సమాచారం అందించే ప్రయత్నంచేయడం, మృతదేహం బాధితురాలి బంధువులకు అప్పగించిన మూడు గంటల తరువాత రాత్రి 11.45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుశాఖ, కళాశాల అధికారుల వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ దర్యాప్తు నివేదికను 24గంటల్లో సమర్పించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా ఇటీవల మహారాష్ట్ర, బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో నాలుగేళ్ల బాలిక టాయిలెట్లో ఉండగా శుభ్రం చేసే నెపంతో లోపలికెళ్ళిన స్వీపర్ వారిపై లైంగిక వేధింపులకు పాల్పడడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. దేశ వ్యాప్తంగా ఇలాంటి ఉదంతాలు ప్రతిరోజు చోటుచేసుకుంటూనే ఉన్నప్పటికీ కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. 2012లోనే లైంగిక వేధింపులనుండి బాలలను రక్షించడానికి భారత ప్రభుత్వం లైంగిక నేరాల నుండి పిల్లలరక్షణ చట్టాన్నిఆమోదించినప్పటికీ 2016 నుండి 2022 నాటికి బాలికలపై అత్యాచారాలు 96.8శాతం అధికంకాగా కేవలం 2022 లోనే 38,911 కేసులు నమోదుకావడం మానవత్వం ఉన్న ఎవరివెన్నులోనైనా వణుకు పుట్టించకమానదు. ఇలాంటి నేరాలలో కనీసశిక్షను 10సంవత్సరాల నుండి జీవిత ఖైదుగా పొడిగించే అవకాశంతోపాటు బాధితవ్యక్తి 12ఏళ్ల లోపు ఉంటే మరణశిక్ష విధించడం, నేరస్తుడు 16ఏళ్ల వయస్సు దాటితే బాలనేరస్థుడిగా పరిగణించకపోవడం లాంటి మార్పులు చేసినప్పటికీ కేసుల సంఖ్యలో తగ్గుదల ఉండడం లేదు. కారణం 2019నాటి ఎన్సీఆర్బీసమాచారం ప్రకారం, దేశంలో ప్రతిరోజూ సగటున 88 అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ 27.80 శాతం కంటే తక్కువ కేసులలో మాత్రమే నేరం నిరూపించబడి నేరస్తులు శిక్షింపబడుతున్నారు. నేర నిరూపణ శాతం తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, 90శాతం కేసులలో నేరస్థులు నిర్దోషులుగా శిక్ష నుండి తప్పించుకుంటున్నారని సుప్రీంకోర్టు కూడా అభిప్రాయపడింది. అత్యాచారం ఒక క్రిమినల్ నేరం కావడం,



దీని విచారణకు నిర్దిష్టమైన కాల పరిమితి లేకపోవడంతో కీలకమైన సాక్షాలను సులభంగా తారుమారు చేయగలగడం వల్ల తగినంత సమయం గడిచిపోతే అత్యాచారం నేరం జరిగిందని నిరూపించడం కష్టమవుతుంది.అత్యాచారం నేరాన్ని నిర్ధారిస్తున్నప్పుడు రుజువు చేయవలసిన బాధ్యత ఎల్లప్పుడూ ప్రాసిక్యూషన్‌పై ఉంటుంది. శిక్ష కూడా దాదాపు పూర్తిగా ప్రాసిక్యూట్రిక్స్ సాక్ష్యంపై ఆధారపడి ఉంటుంది. దీనితోపాటు చట్టంపట్ల నేరస్థులలో భయం లేకపోవడం, అందుబాటులో ఉన్న చట్టాల అమలులో అలసత్వం, పేలవమైన పోలీస్ న్యాయ వ్యవస్థలు, నేరస్థుడు(లు) పలుకుబడి వర్గానికి చెందినవారైతే బాధిత వ్యక్తి వారి బంధువులు చట్టపరమైన చర్యలకు వెనుకంజ వేయడం, ఒకవేళ వారు ధైర్యం చేసి అందుకు ఉపక్రమించినప్పటికీ కేసులో పురోగతి ఉండకపోవడం నేరస్థులు పెట్రేగిపోవడానికి కారణమవుతున్నాయి. దేశంలో ఇలాంటి అమానవీయ సంఘటనలు జరిగినప్పుడు సాధారణ ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, స్త్రీ అభ్యుదయ సంఘాలు అత్యంత ఆవేశకావేశాలతో పాలపొంగులా అట్టుడికి పోయి కొవ్వొత్తుల ర్యాలీలు, బంద్‌లు,రాస్తారోకోలు, జిందాబాద్,ముర్దాబాద్ నినాదాలతో హోరెత్తిస్తారు. కొన్ని టీవీ ఛానెళ్లు తమ టీఆర్పీ పెంచుకోవడం కోసం బ్రేకింగ్‌లు, వరుస కథనాలను ప్రసారం చేస్తూ స్వీయ లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తుంటాయి. అంతేతప్ప సమస్య మూల కారణాలను తెలుసుకుని దానిని పరిష్కరించేందుకు నడుం బిగించరు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కూడా కేవలం చట్టాలు రూపొందించి చేతులు దులుపుకుంటాయి తప్పనిర్దిష్టమైన కార్యాచరణతో సమస్య పూర్వాపరాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి పరిస్థితిని మెరుగుపరచే ప్రయత్నం చేయవు.దీనికితోడు పోలీసుశాఖ,మనన్యాయ వ్యవస్థ ఉదాసీన వైఖరి కూడా పరిస్థితి నానాటికీ మరింత దిగజారేందుకు దోహదపడుతున్నాయి. ఇలాంటి సంఘటనలో సాధారణంగా పరువుకు భయపడి కొందరు బాధితులు ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోగా,మరికొన్ని సందర్భాలలో పోలీసులు త్వరితగతిన నిందితులను గుర్తించి కేసులు నమోదుచేసి నేరారోపణను రుజువు చేసే సాక్షాలను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టకపోవడం, న్యాయస్థానాలు ఇలాంటి కేసులను కూడా సాధారణ కేసుల మాదిరిగా వాయిదా వేయడంతో నేరస్థులలో పరివర్తనరాకపోగా మరిన్ని అఘాయిత్యాలకు కారణమవుతోంది. 16 డిసెంబర్ 2012 నాటి నిర్భయ నేరం ఋజువు కావడంతో 13మంది నేరస్థులలో నలుగురికి ఢిల్లీన్యాయస్థానం సెప్టెంబర్ 2013 లో ఉరిశిక్ష విధించగా మార్చి 2014 హైకోర్టు ఆ తరువాత మే 2017లో సుప్రీం కోర్టు ఉరిశిక్షను ఖరారుచేసాయి. నేరస్థుల క్షమాభిక్ష అభ్యర్థనను జనవరి 2020రాష్ట్రపతి తోసి పుచ్చడంతో, ఎట్టకేలకు న్యాయమూర్తి జస్టిస్ ధర్మేందర్ రాణా ఉత్తర్వుల మేరకు ఫిబ్రవరి 1, 2020న తీహార్ జైలులో ఉరితీసారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు ఈ విషయంపై అవగాహన కల్పించడం, ఇలాంటి చర్యలకు పాల్పడడం అపరాధం అన్న భావన వారి మదిలో బలంగా నాటుకు నేలా చెయ్యడంతోపాటు తల్లిదండ్రులు ఖచ్చితంగా తమ సంతానం కోసం కొంత సమయం కేటాయించి ప్రత్యేకంగాహార్మోన్ల ప్రభావం అధికంగా ఉండే యుక్తవయసులో వారి ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ వారు సత్ప్రవర్తన దిశలో పయనించేలా చేయూతనందించాలి. అత్యాచార సంఘటనలలో నేరస్థులను కఠినాతికఠినంగా శిక్షించాలి. ఈ శిక్ష కొన్ని నెలలు/ యేళ్ల జైలుశిక్ష, జరిమానాతో సరిపెట్ట కూడదు. భారత రాజ్యాంగం ద్వారా సిద్ధించే అన్ని హక్కులను, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్లను కనీసం పదేళ్లపాటు రద్దు చేయాలి. అవసరమైతే చట్టసవరణ చేసేందుకు అన్ని రాజకీయపార్టీలుఏకతాటిపైకి రావాలి. ప్రగతిశీల భావాలు గల సాధారణ పౌరులు, స్వచ్ఛంద సంఘాలు ఈ అంశంలో అన్ని రాజకీయ పార్టీలపై వత్తిడి పెంచే బాధ్యతను తమ భుజస్కంధాలపైవేసుకోవాలి. భారత న్యాయ వ్యవస్థ ఈ సమస్య తీవ్రత దృష్ట్యా, కేసులను విచారించడానికి ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడంతో పాటు విచారణప్రక్రియ పూర్తి చేయడానికి నిర్దిష్టమైన కాలపరిమితి విధించాలి. ●

# 26న 'మహా' సిఎం ప్రమాణం




## రేసులో ఫడ్నవిస్‌కు అగ్రస్థానం
## కేంద్ర మంత్రిగా షిండేకు అవకాశం!
## అజిత్‌పవార్‌కు మళ్లీ డిప్యూటీ సిఎం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రమాణ స్వీకారం తేదీని కూడా ఖరారుచేసారు. ఈనెల 26వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉంటుందని కూటమి నేతలు వెల్లడించారు. కూటమి మూడుపార్టీలు సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారనిఈ సందర్భంగా షిండే చెపుతున్న సంగతి తెలిసిందే. బిజెపిశాసనసభా పక్ష సమావేశం ఈనెల 25వ తేదీ నిర్వహించాలనినిర్ణయించారు. అలాగే ఎన్సీపీ, శివసేన షిండేనేతలు కూడా అజిత్ పవార్, షిండేలను ముఖ్యమంత్రిగా ప్రకటించాలంటూ ఎవరికి వారు నినాదాలుచేస్తుండటంతో ఇపుడు సీఎం ఎవరన్న ఉత్కంఠపెరిగింది. బిజెపి వర్గాల కథనం ప్రకారం బిజెపి హైకమాండ్ దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక అనివార్యం అని చెపుతున్నారు. అలాగే పార్టీకి ఇతోధికంగా తోడ్పాటునందించిన ఏక్‌నాథ్ షిండేను రాజీనామాచేయించి కేంద్రమంత్రిగా కేబినెట్‌లోకి తీసుకోవాలని బిజెపి అధిష్టానం యోచిస్తున్నట్లు కూడా సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అజిత్‌పవార్, ఏక్‌నాథ్ షిండేలతోఫోన్‌లో మాట్లాడారు. దేవేంద్రఫడ్నవిస్‌తో కూడా మాట్లాడి ప్రభుత్వ ఏర్పాటు ప్రణాళికపై చర్చలుజరిపినట్లు నేతలు చెపుతున్నారు. అంతకుముందే ఫడ్నవిస్ కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కలుసుకున్నారు. ఇతర బిజెపి నేతలతో కలిసి కేంద్రమంత్రి బిజెపి సీనియర్ నాయకుడు భూపేంద్రయాదవ్‌ను కూడా కలిసి చర్చలుజరిపారు.

ఏక్‌హైతో సేఫ్‌హై,మోడీ హైతో ముమ్‌కిన్ హై అంటూ ఫడ్నవిస్ తన ఎక్స్‌లో పోస్టుచేసారు. ఇప్పటికే రెండుపర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవిస్ హైకమాండ్ పట్ల అంకిత భావంతో కొనసాగుతూ వచ్చారు. అమిత్‌షా ఆదేశాలతో గత ప్రభుత్వంలో షిండే ముఖ్యమంత్రిగా కొనసాగితే ఫడ్నవిస్ డిప్యూటి సిఎంగా కొనసాగేందుకు ఎలాంటి అయిష్టతను చూపించలేదు. అలాగే ఎన్సీపీని చీల్చి అజిత్‌పవార్ నేతృత్వంలో వచ్చిన ఎమ్మెల్యేల కూటమినికూడా తనలో చేర్చుకుని డిప్యూటీగా అజిత్‌కు అప్పగించడాన్ని కూడా తనే సిఫారసుచేసినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో తలపండిననేతగా వెలుగొందుతున్న ఫడ్నవిస్‌కే సీఎం పదవిమళ్లీ దక్కుతుందన్న భావన సర్వత్రా నెలకొంది. ఇక ఎన్సీపీ చీలికవర్గం నేత అజిత్‌పవార్‌కు యధావిధిగా మళ్లీ డిప్యూటి సిఎం పదవిని అప్పగిస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఫడ్నవిస్ మళ్లీ సిఎంగావస్తే హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సాధించినవారవుతారు.



## పార్లమెంటులో వయనాడ్ గొంతుకనవుతా!
### ఎన్నికల ఫలితాలపై ప్రియాంక గాంధీ

**వయనాడ్, నవంబరు 23:** ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రంచేసి తొలిసారి భారీ మెజార్టీతో గెలిచిన ప్రియాంక వయనాడ్ ప్రజల అభిమానానికి రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి సిపిఐ నేతపై 4.08 లక్షల మెజార్టీతో గెలిచిన ప్రియాంక ఫలితాలపై స్పందించారు.

మీరునాపై ఉంచిన నమ్మకానికి ఉప్పొంగిపోతున్నానని హర్షం వ్యక్తంచేసారు. పార్లమెంటులో వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురు చూస్తున్నానని ఆమె అన్నారు. ఇది మీ విజయం అనిభావించేలా మీ కలలు, ఆశలను అర్థంచేసుకున్న వ్యక్తిగా పార్లమెంటులో నా గళం వినిపిస్తాను. ఈ గౌరవాన్ని అందించి నాపై అపారమైన ప్రేమ చూపించినందుకు ధన్యవాదాలని యుడిఎఫ్‌లోని సహచరులు, కేరళ వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు వలంటీర్లు నాకోసం ఎంతగానో కష్టపడిపనిచేసిన కార్యాలయ ఉద్యోగులకు ధన్యవాదాలన్నారు. మీరంతా రోజుకు 12 గంటలు అవిశ్రాంతంగా నాతోకలిసి ప్రయాణించి మనమంతా నమ్మే ఆశయాలకోసం నిజమైన సైనికుల్లాపనిచేసారని, నా తల్లి, భర్త పిల్లలు అందించిన ప్రేమ, ధైర్యానికి ఈకృతజ్ఞతలు ఎంతమాత్రం సరిపోవన్నారు. రాహుల్ నువ్వు అందరికంటే ధైర్యవంతుడివి. నాకు వెన్నంటి నిలిచినందుకు థాంక్యూ అని ప్రియాంక తన సోషల్‌మీడియా పోస్టులో వెల్లడించారు.



## మసకబారుతున్న మరాఠా యోధుని ప్రతిష్ట
### శరద్‌పవార్‌ను ఆదరించని మరాఠా ఓటర్లు

**ముంబయి, నవంబరు 23:** రాజకీయ కురువృద్ధుడు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్ ప్రాభవం మహారాష్ట్రలో మసకబారుతోంది. కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి ఆయన ఎన్సీపీని స్థాపించి రాష్ట్ర రాజకీయాలనుకూడా శాసించారు. అయితే ఆయన అన్న కుమారుడు అజిత్‌పవార్ గత ఏడాది పార్టీని చీల్చి బిజెపి కూటమిలోచేరాడు. దీనితో తాను ప్రారంభించిన పార్టీ తనకు కాకుండాపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన మార్కురాజకీయాలు నడిపించాలనిచూసిన ఆయన్ను మరాఠా ప్రజలు ఆదరించలేదు. ఎంవిఎకూటమిలోభాగంగా 86 స్థానాల్లో పోటీచేసిన శరద్‌పవార్ ఎన్సీపీ విభాగంకేవలం 13 సీట్లకే పరిమితం అయింది. బారామతినుంచి పోటీచేసిన అజిత్ తన సోదరుడి కుమారుడు ఎన్సీపీ ఎస్పీ అభ్యర్థి యుగేంద్ర పవార్‌పై ఘన విజయం సాధించారు. బిజెపి అజిత్‌ను తట్టుకుని ఆయన కూతురు ఎంపి సుప్రియా సూలే పార్టీని నిలబెట్టగలుగు తారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

## కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై సిఎం హర్షం



**బెంగళూరు, నవంబరు 23:** మహారాష్ట్రలో ఘోర పరాభవం ఎదుర్కొన్న కాంగ్రెస్ కర్ణాటకలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయంసాధించింది. శిగ్గావ్, సండూరు, చెన్నపట్నంలో ఆ పార్టీ అభ్యర్థుల విజయంపై సిఎం సిద్ధరామయ్య హర్షం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించిన ప్రజలకు ఎక్స్‌వేదికగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విపక్షాలు నిరంతరం దూషణలు, తప్పుడు ఆరోపణలకు ఎదురొడ్డి సాధించి ఈ విజయం ఓ అద్భుతంలా కనపడుతోందన్నారు. ఈ సమయంలో ఈ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలను అభినందించారు. ఈ గెలుపుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల కోసం పనిచేయాలనే తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలోని చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి, మాజీ సిఎం కుమారస్వామి తనయుడు నిఖిల్ కుమారస్వామిపై శిగ్గావ్, సండురు స్థానాల్లో బిజెపి అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను మూడు ప్రధాన పార్టీలు గెలుచుకున్నవే. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శిగ్గావ్‌లో బిజెపి అభ్యర్థి బసవరాజ్‌బొమ్మై, చెన్నపట్నంలో జెడిఎస్ అభ్యర్థి కుమారస్వామి, సండూరులో కాంగ్రెస్ అభ్యర్థి తుకారాం అప్పట్లో గెలిచారు. ఈ ముగ్గురూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. అయితే తాజాగా నిర్వహించిన ఉప ఎన్నికల్లో గతంలో గెలిచిన స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు మరో రెండుస్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. మహారాష్ట్రలో ఘోర పరాజయంతో కాంగ్రెస్ గట్టి దెబ్బ తగినప్పటికీ, ఝార్ఖండ్‌లో జెఎంఎం,కాంగ్రెస్ కూటమి గెలుపు స్వల్ప ఊరట కలిగిస్తోంది.

## ఒకే పార్టీ ఒకదేశం దిశగా వెళుతున్నాం!
### మహారాష్ట్ర ఫలితాలపై శివసేన థాకరే వెల్లడి

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో దేశం ఒకే పార్టీ ఒకదేశం దిశగా ముందుకు సాగుతోందని శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్‌థాకరే వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం ఆయన ఫలితాలను విశ్లేషించుకుని ప్రజలకుమరింత చేరువ అయ్యేందుకు కృషిచేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా విజయాలు సాధించిన నాలుగు నెలలకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి ఘోరపరాజయానికి గల కారణాలను విశ్లేషిస్తామన్నారు. ఎంవిఎ ర్యాలీలకు ప్రజలు భారీగానే తరలివచ్చారని, అధికార మహాయుతికంటే మెండుగా హాజరయ్యారని, ప్రజలు మా ప్రసంగాలు ఓర్పుతో విన్నారన్నారు. ఒక ఖాళీ కుర్చీ ఎలా ఓట్లను సాధించుకోగలదో అంతుబట్టకుండా ఉందన్నారు. ఈసందర్భంగా జెపినడ్డాచేసిన వ్యాఖ్యలను థాకరే గుర్తుచేసారు. భవిష్యత్తులో ఒక్క పార్టీమాత్రమే ఉంటుందని, ఇపుడు అదే దిశగా వెళుతున్నామని, ఒకేపార్టీ ఒకదేశం దిశగా ముందుకువెళుతున్నామని అన్నారు. అయితే తమపార్టీ ఆశలు సజీవంగా ఉన్నాయని, తల్లకిందులయిన ఫలితాలను మళ్లీ మెరుగు పరుచుకోగలమని అన్నారు.

## ఖైబర్‌ఫఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో హింస
### 24 గంటల్లోనే 18 మంది మృతి




**పెషావర్, నవంబరు 23:** పాకిస్థాన్‌లోని ఖైబర్‌ఫక్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోజరిగిన హింసలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 30 మందికిపైగా గాయపడ్డారు. వాహనాల కాన్వాయ్‌పై దాడి అనంతరం ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులోని కుర్రం జిల్లా అలీజాయ్, బగన్ తెగలమధ్య ఈ ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో 47 మందివరకూ హత్యకు గురయ్యారు. మరోవైపు బలిషెల్, ఖార్‌కాలీ, కుంజ్ ఆలీజాయ్, మక్బాల్‌లో సైతం కాల్పులు కొనసాగుతున్నాయి. భారీ ఆయుధాలతో ఒకరిపై ఒకరు దాడులుచేసుకుంటున్నారు. ఈఘర్షణల్లో ఇప్పటివరకూ 18 మంది చనిపోగా 30 మంది గాయపడ్డారు. ఈ ఘర్షణల్లో 30 మంది చనిపోయినట్లు ప్రైవేటు కథనాలు వస్తున్నాయి. ఈ అల్లర్లలో ఇండ్లతోపాటు దుకాణాలుసైతం ధ్వంసం అయ్యాయి. ఘర్షణల కారణంగా సురక్షిత ప్రాంతాలకు ప్రజలందరూ పరారయ్యారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతోశనివారం విద్యాసంస్థలను మూసివేసారు. బగన్, మండూరి, ఓచాట్‌లో 50 మందికిపైగా ప్రయాణీకుల వాహనాలపై దాడులుచేసారు. ఈ క్రమంలో ఆరువాహనాలు ఢీకొనడంతో మహిళలు, పిల్లలుసహా 47 మంది ప్రాణాలు కోల్పోయారు. వాహనాలు పరాచినార్‌నుంచి ఖైబర్ ఫక్తూన్‌ఖ్వారాజధాని పెషావర్‌కు వెళుతుండగా ఈఘటన చోటుచేసుకుంది. బాధితుల్లో ఎక్కువ మంది షియా వర్గంముస్లింలే ఉన్నారు.



## మహారాష్ట్రలో బిజెపికి సీట్ల సునామీ: ఫడ్నవిస్

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి అద్భుత విజయం సాధించింది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు సైతం అందని రీతిలో సీట్లు సాధించి సునామీ సృష్టించింది. ఈ అఖండ విజయంపై బిజెపి సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ప్రజలంతా నరేంద్రమోడీ వెంటే నిలిచారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇలాంటి భారీ విజయం సాధించడంలో సహకరించిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనేక తప్పుడు ఆరోపణలు, బూటకపు కథనాలను ప్రచారం చేయడం, మతం ఆధారంగా ఓటర్లను వేరు చేయడం వంటి విపక్ష పార్టీల ప్రయత్నాలను జనం విఫలం చేశారన్నారు. తమ కూటమి విజయంపై ముంబయిలో విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ శ్రేణులు, నేతల మద్దతు వల్లే విపక్షాల చక్రవ్యూహంను విచ్ఛిన్నం చేయడంలో తాను విజయంతమయ్యానన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి వివాదం లేదని, తదుపరి సిఎం ఎవరనే విషయంపై మహాయుతి నేతలు నిర్ణయిస్తారని ఫడ్నవిస్ స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మూడుపార్టీలకుచెందిన నేతలు కూర్చుని నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈనిర్ణయం అందరికి ఆమోదయోగ్యంగానే ఉంటుందన్నారు. సిఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని పార్టీనే బాలాసాహెబ్ ఠాక్రే నిజమైన శివసేన అని ప్రజలే చూపించారన్నారు. ఇది బిజెపి విజయమన్న ఫడ్నవీస్ ఇందులో తన పాత్ర చాలా చిన్నదేనన్నారు.

## బీరూట్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు

**బీరూట్,నవంబరు 23:** లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో ఒక భవనం నేలమట్టం అయింది. దీనితో ఆ భవనంలో ఉన్న 11 మంది మృతిచెందగా మరో 20 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్‌జరిపిన దాడిలో ఎనిమిది అంతస్తులభవనం పూర్తిగా ధ్వంసం అయింది. అధిక జనాభా సాంద్రత కలిగిన బస్తాజిల్లాపై ఐదు క్షిపణులతో దాడి జరిగింది. ఇజ్రాయెల్ దాడితో నగరంలోపేలుళ్లుచోటుచేసుకున్నాయి. ఈ ఘటనపట్ల ఇజ్రాయెల్ మిలిటరీ ఎలాంటిప్రకటనచేయలేదు. బస్తాకు ఎమర్జెన్సీ దళాలు చేరుకున్నాయి. శిథిలాలను తొలగించేందుకుప్రయత్నాలుప్రారంభించారు. ఈ వారంలో నాలుగోసారి బీరూట్‌పై ఇజ్రాయెల్ దాడులుచేసింది.

## దశలవారీగా తుంగభద్ర డ్యాం గేట్ల మార్పు
### గేట్ల మార్పిడిపై సుదీర్ఘ చర్చ
#### ప్రాజెక్టుపై చర్చ లో అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణ ప్రతినిధి

**అనంతపురం, నవంబరు 23, ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్ట్ అయిన తుంగభద్ర జలాశయం గేట్లను మార్చాలన్న తుంగభద్ర బోర్డు ప్రతిపాదనకు దశలవారీగా మార్పునకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ అధికారులు అంగీకరించారు.. గేట్ల మార్పిడిపై నిపుణుడు బజాజ్ ఇచ్చిన నివేదిక పై సభ్యులు పూర్తిస్థాయిలో చర్చించారు. టీబి బోర్డు చైర్మన్ ఎస్ఎన్ పాండే అధ్యక్షతన శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో తుంగభద్ర జలాశయం 33 గేట్లు మార్చాలని ప్రతిపాదించారు. కేంద్ర జలవనుల శాఖ సంయుక్త కార్యదర్శి రిచా మిశ్రా, తెలంగాణ ప్రతినిధి అనిల్ కుమార్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గేట్ల మార్పిడిపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. కర్ణాటక ప్రతినిధిగా జలవనురుల శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి కులకర్ణి, ఆంధ్ర ప్రతినిధిగా చీఫ్ ఇంజనీర్ నాగరాజు తదితర అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గేట్లు దశలవారీగా మార్చాలని ఏకాభిప్రాయంతో వచ్చారు ఇదే సమయంలో జాతీయ జలాశయ భద్రతా సంస్థకు లేఖ రాసి గేట్ల మార్పుడిపై తమ అభిప్రాయాలు తెలుసుకోవాలని కొందరు సభ్యులు కోరినట్లు తెలిసింది. ఇప్పుడు నిపుణుడు ఇచ్చిన నివేదికతో పాటు రెండో అభిప్రాయాన్ని కూడా తీసుకుంటే బాగుంటుందని, అందుకు లేఖ రాయాలని సభ్యులు కోరారు.కొత్త గేట్లు అమర్చాలని నిపుణుల కమిటీ నివేదికను బోర్డు సమావేశంలో సభ్య కార్యదర్శి ఓఆర్కే రెడ్డి ప్రవేశ పెట్టారు. దీనిని మూడు రాష్ట్రాల అధికారులు ఆమోదించారు. దశలవారీగా గేట్లనుమార్చాలని అధికారులు నిర్ణయించారు.. ఇదే సమయంలో తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో కర్ణాటక ప్రభుత్వం తమ అవసరాల కోసం నిర్మిస్తున్న నలిని ప్రాజెక్టుకు టీబీ బోర్డు అనుమతి ఇవ్వాలని కర్ణాటకప్రతినిధి సమావేశంలోకోరగా తెలంగాణ ప్రతినిధి వ్యతిరేకించినట్లు తెలియ వచ్చింది..

## మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రాధాన్యత ఇచ్చింది, అందుకే ప్రజలు పట్టం కట్టారు
### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి దూసుకుపోతోంది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ ఎలాంటి పోటీ ఇవ్వలేకపోయింది. ఈ నేపథ్యంలో బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. మహాయుతి కూటమి నేతలందరికీ అభినందనలు తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని, అందుకే మహారాష్ట్ర ప్రజలు మరోసారి పట్టం కడుతున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు.


మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి చరిత్రాత్మక విజయం కట్టబెడుతున్న ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు. ప్రజల ఆకాంక్షలకు కట్టుబడి, మహారాష్ట్ర సమగ్ర పురోగతికి ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని గడ్కరీ పేర్కొన్నారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి మరింత ఉన్న స్థాయికి చేరుతుందని అన్నారు. ఇంతటి ఘనవిజయం కోసం శ్రమించిన ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్, ఎన్సీపి అధినేత అజిత్ పవార్, బిజెపి, మహాయుతి నేతలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 'మహా' పతనం

**ముంబయి, నవంబరు 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో శతాధికవసంతాల పార్టీకాంగ్రెస్ ఘోరంగా దెబ్బతిన్నది. మహారాష్ట్ర ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంతగా బలహీనపడింది. క్రమంగా తగ్గుతూ వస్తున్న సంఖ్యాబలం ఈ ఎ న్నికల్లో పాతిక సీట్లకు లోపే పరిమితం అయింది. సుమారు 34 ఏళ్లుగా పార్టీ ఏనాడూ సొంత మెజార్టీతోప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయింది. 1990లో శరద్‌పవార్ నేతృత్వంలో 49 శాతం ఓట్లతో 141స్థానాలు సాధించింది. ఆ తర్వాత ఏ ఎన్నికల్లోను మూడంకెల సీట్లు సాధించలేదు. శరద్‌పవార్ పార్టీనుంచి బయటకు వెళ్లి సొంతకుంపటి పెట్టుకోవడంతో 1995లో హస్తం పార్టీ 80 సీట్లకే పరిమితం అయి రెండోసారి అధికారానికి దూరం అయింది. హస్తం గుర్తుకు అండగా నిలిచిన మరాఠా ఓట్లను ఎన్సీపీతోకలిసి పంచుకోవాల్సిన దుస్థితి వచ్చింది. వెనువెంటనే విలాస్‌రావ్‌దేశ్‌ముఖ్ సారథ్యంలో పార్టీ బలం పుంజుకోలేకపోయినా ఎన్సీపీ పొత్తుతో అధికారంలోకి వచ్చింది. 2004నుంచి 2009 వరకూ విలాస్‌రావ్ సీఎంగా కొనసాగారు. చివరిలో 2008 ముంబయి దాడుల అనంతరపరిణామాలతో పదవి కోల్పోగా అశోక్‌చవాన్ నేతృత్వంలో 2009లో ఎన్నికలకు వచ్చారు. కొంతమెరుగయి 82 సీట్లు సాధించింది. అవినీతి ఆరోపణల వెల్లువ, మోడీ హవాతోమహారాష్ట్రలో కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బతిన్నది.

## రైల్వే పార్సిల్ కార్యాలయాల్లో నగదు చెల్లింపులకు స్వస్తి!
### డిజిటల్ పద్ధతికి శ్రీకారం



**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని రైల్వేలో గల 35ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. రైల్వే జోన్‌వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను సులభతరం చేయడానికి రైల్వే వినియోగదారుల వాణిజ్య,వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు దక్షిణ మధ్య రైల్వే మరిన్ని మార్గాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి డిజిటల్ చెల్లింపులను పెంచడానికి జోన్లలోని ఆరు డివిజన్‌లలోని రైల్వే స్టేషన్లలోని 35 ప్రధాన పార్సిల్ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ ద్వారా చార్జీల చెల్లింపు విధానాన్ని ప్రవేశ పెట్టింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, వరంగల్, బీదర్, కాజీపేట, లింగంపల్లిలతో పాటు హైదరాబాద్ డివిజన్‌లో కాచిగూడ,నిజామాబాద్,విజయవాడ డివిజన్‌లో విజయవాడ, రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, గుడివాడ, తెనాలి, గూడూరు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం, నర్సాపూర్‌లలో,గుంతకల్లు డివిజన్‌లో కడప, అనంతపురం, రాయచూర్, ధర్మవరం, తిరుపతి, గుంతకల్లు, రేణిగుంట, డోన్, చిత్తూరు, గుంటూరు డివిజన్‌లో గుంటూరు, నంద్యాల, నాందేడ్ డివిజన్‌లో నాందేడ్, పర్బాని, ఔరంగాబాద్,అదిలాబాద్, పూర్ణ తదితర పార్సిల్ కార్యాలయాలు/స్టేషన్లలో క్యూఆర్‌కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడం ద్వారా యూ.పి.ఐ ద్వారా చెల్లింపు చేసే సదుపాయం కల్పించడానికి పార్సిల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పి.ఎం.ఎస్)లో ఐ.టి అప్లికేషన్‌ను తగిన విధంగా మార్పు చేసి ప్రారంభించబడింది. దీని ప్రకారం క్యూఆర్‌కోడ్ డిస్నే పరికరాలు పార్సిల్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయ బడ్డాయి. పి.ఎం.ఎస్ విధానంతో అనుసంధా నించబడ్డాయి. సంబంధిత లావాదేవీ యొక్క నిర్దిష్ట క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వినియోగదారుల ప్రయోజనం కోసం మరొక డిజిటల్ చెల్లింపు ఎంపికను రూపకల్పన చేసి ప్రవేశపెట్టినందుకు కమర్షియల్ టెక్నికల్ ప్రయత్నాలను యంత్రాంగాన్ని ప్రయత్నాలను అభినందించారు. ఈ సదుపాయం పార్సిల్ బుకింగ్ లావాదేవీని పూర్తి చేయడానికి తీసుకునే మొత్తం సమయాన్ని ఆదాచేస్తోందని నగదు చెల్లింపులకు సంబంధించిన సమస్యలను నివారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది వినియోగదారులకు అవాంతరాలు లేని, సురక్షితమైన, మెరుగైన సదుపాయమైన చెల్లింపు విధానం అని ఆయన అన్నారు.

## కేదార్‌నాథ్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి గెలుపు

**డెహ్రాడూన్, నవంబరు 23:** ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఆ అసెంబ్లీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి ఆశా నౌటియాల్ గెలుపొందారు. 5622 ఓట్ల తేడాతో ఆమె విజయం సాధించారు. ఆశాకు 23814 ఓట్లు పోలయ్యాయి. సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ రావత్‌కు 18192 ఓట్లు పడ్డాయి. జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్‌లో బిజెపి అభ్యర్థి గెలవడం పట్ల సిఎం పుష్కర్‌సింగ్ థామీ సంతోషం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై కేదార్‌నాథ్ ప్రజలు విశ్వాసం చూపినట్లు సిఎం తన ట్వీట్‌లో వెల్లడించారు. పవిత్ర భూమి కేదార్‌నాథ్ గురించి తప్పుడు ప్రచారం చేసే వారికి ఇది గట్టి కౌంటర్ అని ఆయన పేర్కొన్నారు. కేదార్‌నాథ్ అసెంబ్లీ సీటు నుంచి ఇప్పటి వరకు అయిదుసార్లు మహిళలు ఎమ్మెల్యేగా గెలిచారు. 2002 విధాన సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా ఆశానౌటియాల్ విజయం సాధించారు. ఆ తర్వాత 2007లో కూడా ఆమే విక్టరీ కొట్టారు. ఇక 2012లో కాంగ్రెస్ అభ్యర్థి శైలారాణి రావత్ ఆ స్థానం నుంచి గెలుపొందారు. అయితే 2022లో శైలారాణి బిజెపి సీటుపై పోటీ చేసి విజయం సాధించారు. ఆమె మృతి చెందడంతో శైలారాణి స్థానం ఆశానౌటియాల్ పోటీ చేసి గెలుపొందారు. దీంతో అయిదోసారి ఆ స్థానం నుంచి మహిళా అభ్యర్థే విజయం సాధించారు.

# సత్యసాయి సేవలు మానవాళికి స్ఫూర్తిదాయకం :మంత్రి సత్య కుమార్ యాదవ్



**పుట్టపర్తి టౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త** సత్యసాయి బాబా సేవలు విశ్వ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సత్య సాయి బాబా తన ఆధ్యాత్మిక ప్రసంగాల ద్వారా ప్రపంచంలో అనేకమంది భక్తులను సంపాదించుకున్నారని, సత్య సాయి స్ఫూర్తితో సేవే మార్గంగా ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, కొన్ని సంవత్సరాల క్రితం భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో ప్రశాంతి నినానికి వచ్చి సత్యసాయి ఆశీస్సులు పొందానన్నారు. సత్య సాయి బాబా తన 24వ ఏటని ప్రశాంతి నిలయాన్ని స్థాపించి 70 ఏళ్ల పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా విద్య, వైద్యము, త్రాగునీరు ప్రజలకు అందించారన్నారు. సత్యసాయి సేవలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రేమే లక్ష్యం సేవే మార్గంగా సత్య సాయి బాబా చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్య సాయి సెంటర్ ట్రస్ట్ చేపట్టిన కలప తరువు ప్రాజెక్టులో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జార్ఖండ్, వయనాడ్‌లో కాంగ్రెస్ గెలుపు విమర్శకులకు గుణపాఠం

## - తిరుపతిలో నేతల సంబరాలు

**తిరుపతి,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రానున్నరోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతుపలికి ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం కల్పించేదిశగా ఆలోచన చేస్తున్నారని, తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో, వయనాడ్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం నిదర్శనమని తిరుపతిలో ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులేదని విమర్శించే రాజకీయపార్టీల విమర్శకులకు ఈ ఎన్నికల ఫలితాలు గుణపాఠం అన్నారు. వయనాడ్‌లో ప్రజలు రాజీవ్‌గాంధీ కుటుంబానికి మద్దతుగా నిలవడం, గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీని గెలిపించడం, ఇప్పుడు ప్రియాంకగాంధీని గెలిపించి కాంగ్రెస్‌కు ప్రజలు విజయం చేకూర్చిపెట్టారని తిరుపతి సిటీ అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో తిరుపతిలో ఆ పార్టీ నేతలు గౌడపేర చిట్టిబాబు, నెల్లూరుజిల్లా అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, పిసిసి ప్రధాన కార్యదర్శులు వెంకటనరసింహులు, లోకేష్‌రెడ్డి, సుప్రజ. తలారి గోపి తదితరులు తిరుపతిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద బాణా సంచాల పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్ కాంగ్రెస్‌పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు



ఇచ్చే తీర్పును, ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.

# మండవల్లిలో దారుణం

## - తల్లి, కుమారుడి దారుణ హత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** మండవల్లి మండలం గన్నవరం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. తల్లి, కుమారుడిని గుర్తు తెలియని దుండగులు కిరాతకంగా హత్య చేసి పరారయ్యారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మృతులు మండవల్లి మండలంలోని గన్నవరానికి చెందిన రొయ్యురు భ్రమరాంబ (60), సురేష్ (21)లు శనివారం వేకువజామున తమ నివాసం వద్ద విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై రామచంద్రరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఏలూరు డిఎస్పి శ్రావణ్‌కుమార్ , సిఐ రవికుమార్‌లు క్లూస్ టీం సహాయంతో పరిశీలన అనంతరం వారు మాట్లాడారు. గురువారం అర్ధరాత్రి మెడపై కత్తితో కోసి దుండగులు అతి కిరాతకంగా హత్య చేసినట్లు గుర్తించామన్నారు. మృతుల కుటుంబ నేపథ్యంలో ఆస్తి తగాదాలే హత్యకు కారణమని అనుమానిస్తున్నట్లు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు. పంచనామా అనంతరం మృతదేహాలను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జంట హత్యలతో గన్నవరం గ్రామం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. పోలీసులు, పోలీస్ జాగిలాలు ఊరంతా కలయతిరిగి క్లూస్ సేకరించినట్లు తెలిపారు.

# రాష్ట్రం నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 23,ప్రభాతవార్త** శబరిమల వెళ్ళే అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ నుంచి మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. శ్రీకాకుళం-కొల్లాం-శ్రీకాకుళం ప్రత్యేక రైళ్లు : శ్రీకాకుళం నుంచి కొల్లాం వెళ్ళే నెంబర్ 08553ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 1 నుంచి 2025జనవరి 26వరకు ప్రతి ఆదివారం ఉదయం 6గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 08554ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 27నుంచి 2025జనవరి 27వరకు సోమవారాల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 4.30గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో పొందూరు, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి,దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, ఎట్టుమనూర్, కొట్టయాం, చెంగనస్సేరి, తిరువళ్ళ, చెంగనూరు, మవెళికర, కణ్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖ-కొల్లాం-విశాఖ ప్రత్యేక రైళ్లు : విశాఖపట్నం నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబరు 4 నుంచి 2025ఫిబ్రవరి 26వరకు ప్రతి బుధవారం ఉదయం 8.20గంటలకు విశాఖ పట్నం నుంచి బయలుదేరి గురువారం మధ్యా హ్నం 12.55గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి విశాఖ పట్నం వెళ్లే నెంబర్ 08540ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 5నుంచి ఫిబ్రవరి 27వరకు కొల్లాం నుంచి గురువారాల్లో రాత్రి 7.35గంటలకు బయలుదేరి విశాఖపట్నంకు శుక్రవారం రాత్రి 11.20గంటలకు చేరు కుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, సామర్లకోట,రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తెనాలి,ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ,ఎర్నాకులం, కొట్టయాం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు, మావేళికర, కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- దుర్గమ్మవారికి నృత్య నీరాజనం:** దుర్గమ్మ వారికి శనివారం విజయవాడలోని నందకుమార్ డ్యాన్స్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన నాట్యాచార్యులు కె చైతన్య శిష్యబృందం లాలస,
లలన, హేతిక, నాగభవాని, రిషిక, సుదీక్ష, దీక్ష, లిఖిత, తనిష్క, ధన్యశ్రీ, జాను లు మూషికవాహన, అంబాపరాకు, సౌభాగ్యలక్ష్మి, కృష్ణకృష్ణ, అయిగిరి నందిని, రామ రామ, గరుడ గమన, పరమపురుష, అయ్యప్ప కీర్తనలు,



నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

అన్నమాచార్య కీర్తన ఇటి ముద్దులాడే వంటీ కీర్తనలకు నృత్యరీతులను అద్భుతంగా పలికించిభక్తుల మన్ననలందుకున్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి రు.1,00,116ల విరాళాన్ని ఏలూరుకు
చెందిన ఏ వేంకటపతిరావు దంపతులు విరాళంగా శనివారం అందించారు.
అలాగే తమిళనాడు లోని తిరుచ్చికి చెందిన రాధ కన్నన్ దంపతులు రు.1లక్ష విరాళంగా అందించారు.
వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# గంజాయిని తరలిస్తున్న నలుగురు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 23, ప్రభాతవార్త:** దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద దేవరపల్లి ఎస్సై వి.సుబ్రహ్మణ్యంకు అందిన ముందస్తు సమాచారం మేరకు శనివారం ఉదయం ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారిపై స్థానిక డైమండ్ జంక్షన్ వద్ద తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే రెండు మోటార్ సైకిళ్ళపై కొవ్వూరు వైపు నుండి నల్లజర్ల వెళ్తున్న నలుగురి వ్యక్తుల వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ బి.నాగేశ్వర నాయక్ ఎస్సై వి.సుబ్రహ్మణ్యం దేవరపల్లి సిఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. కేరళ రాష్ట్రానికి చెందిన యువకులు అమల్ కృష్ణ (25), మహ్మద్ సాహుల్ (20), సాహుల్ మొన్ పాడేరు, ఒరిస్సా నుండి కోయంబత్తూర్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపారు.

# జనసేన ఎంపిలతో పవన్ కల్యాణ్ భేటీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ విధానాలకు అనుగుణంగా పార్లమెంటులో వ్యవహరిస్తూ, రాష్ట్రాభివృద్ధికి నిధులు తీసుకుని రావాలన్నారు.ఈ నెల 25వ తేదీ నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన విషయాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టుల ప్రస్తావన తదితర అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంపీలు బాలశౌరి గారు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాలకు అనుగుణంగా పార్లమెంటులో మన వాణి విన్పించాలన్నారు. రాష్ట్రాభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న కృషి.వివిధ సంక్షేమ పథకాలకు నిధులు రాబట్టడం వంటి అంశాలపై పవన్ జనసేన ఏంపీలకు వివరించారు. పవన్‌ను కలుసుకున్న స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ శ్రీ కె. పట్టాభిరామ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు.తనకు అన్ని విధాలుగా సహకారం అందివ్వాలని కోరారు.నిజాయితీకి నిర్వచనం లాంటి పట్టాబి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మిషన్ ఛైర్మన్‌గా తన బాధ్యతలను అందరు మెచ్చుకునే దిశలో కృషి చేయాలన్నారు.

రాష్ట్రాన్ని పరిపూర్ణ ప్రజారోగ్యకేంద్రంగా కలిసికట్టుగా అందరం కృషి చెద్దామని పవన్ కల్యాణ్ అన్నారు.పవన్‌ను పట్టాబి ఘనంగా సత్కరించారు.



పవన్ కల్యాణ్‌తో పట్టాబి

# సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు,

## రూ.861 కోట్లతో పనులు ప్రారంభించాం: మంత్రి జనార్ధన్‌రెడ్డి



**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్లకు సరికొత్త రూపు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, ఇందు కోసం దశల వారీగా రోడ్ల పనులు పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు.. మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు గ్రామంలో గత ప్రభుత్వంలో నిలిచిపోయిన మంగళగిరి నిడమర్రు విదీతీ రోడ్డుకు సంబంధించిన పనులను నేడు మంత్రి పున: ప్రారంభించారు. అదే సమయంలో అక్కడి రోడ్ల పనులను పరిశీలించిన మంత్రి, అక్కడ పనుల తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు...ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మా యువనేత, సహచర మంత్రి వర్యులు నారా లోకేష్ గారి నియోజకవర్గమైన మంగళగిరి నుంచే విదీతీ రోడ్ల పనులు తిరిగి ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందన్నారు.. గత 5 ఏళ్ల పాలనలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు.. దీంతో నేడు ఆయా వ్యవస్థలను సరిదిద్ది, పాలనను గాడిలో పెట్టాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం విదీతీ రోడ్లకు సంబంధించిన నిధులను కూడా పక్కదారి పట్టించడంతో ఆయా రోడ్ల పనులు ఎక్కడికక్కడ అర్థాంతరంగా నిలిచిపోయే దుస్థితికి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.. దీంతో దిక్కుతోచని స్థితిలో కాంట్రాక్టర్లు కూడా విదీతీ రోడ్ల పనులను పక్కన పెట్టాల్సిన పరిస్థితి గత ప్రభుత్వంలో దాపురించిందన్నారు..దీంతో నూతనంగా అధికారం చేపట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రోడ్ల నిర్మాణంపై దృష్టిపెట్టడంతో, గ్రామగ్రామాన నేడు రోడ్ల పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ముఖ్యంగా గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో ప్రజలు గుంతలు, గతుకులు రోడ్లతో పడ్డ కష్టాలు నేపథ్యంలో నేడు తొలి దశలో రోడ్ల మరమ్మతులు ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా ఈ ప్రభుత్వం రూ. 861 కోట్లతో ఇప్పటికే పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.. అదే సమయంలో వివిధ కారణాలతో గతంలో నిలిచిపోయిన పలు రోడ్లను కూడా పట్టాలెక్కించేందుకు ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని, ఇందులో భాగంగా గతంలో నిలిచిపోయిన విదీతీ రోడ్లను తిరిగి ప్రారంభించేందుకు ఆయా పనులు చేస్తోన్న కాంట్రాక్టర్లతో స్వయంగా తానే చర్చలు జరపడం జరిగిందన్నారు.. కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో, వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా ఇవ్వడం కారణంగానే నేడు ఆయా కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు.. నేడు జిల్లాలో రూ. 120 కోట్లతో రోడ్ల పనులు సాగుతున్నాయని, మంగళగిరి నియోజకవర్గంలో 51.06 కోట్లతో పనులు సాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రితో పాటు తామంతా రోడ్ల పనులకు సంబంధించి వారం వారం సమీక్షలు నిర్వహిస్తూ, పనులను పర్యవేక్షిస్తున్నామన్నారు.

# రేపు డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు

## ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి డా.గౌరీ లక్ష్మీబాయికి డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కార ప్రదానం: పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్

**విశాఖపట్నం, నవంబర్ 23:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో డా.పి.వి.జి .రాజు శత జయంతి ఉత్సవాలు ఘనంగా మాన్సాస్ ట్రస్ట్ తో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ , మాన్సాస్ కార్యదర్శి డా.కె.వి.లక్ష్మీపతి రాజు లు తెలిపారు. సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం గల డా.వై.ఎస్.ఆర్.మూర్తి ఆడిటోరియం లో ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రావన్ కోర్ మహారాణి, కవయిత్రి , పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీ బాయి , డా.పి.వి.జి రాజు ఆధ్యాత్మిక పురస్కార ప్రదానం చేయనున్నట్లు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారాణసి, శ్రీ కాశీ విశ్వనాథ్ దేవాలయ ట్రస్టీ డా. బ్రిజ్ భూషణ్ ఓఝా, గౌరవ అతిథులుగా పూర్వ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయ మూర్తులు జస్టిస్.డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు,
సభాధ్యక్షులుగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ లు పాల్గొంటారని ఆంధ్ర సారస్వత పరిషత్ మూడవ ప్రపంచ తెలుగు మహా సభల ముఖ్య సంచాలకులు పి.రామచంద్రరాజు, పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజి తెలిపారు.

# రాహుల్ కి రాజ్యాంగమంటే అర్థం కూడా తెలియదు

## - మోడీ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించారు :మంత్రి సత్య కుమార్ యాదవ్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యాంగం అనే పదానికి రాహుల్ గాంధీకి అర్థం కూడా తెలియదని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మహారాష్ట్ర ప్రజలు విశ్వసించారని ఆయన పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బిజెపి మూల సిద్ధాంతమైన అంత్యోదయకు పట్టం కట్టారన్నారు. విశ్వ నాయకుడిగా ఎదిగిన నరేంద్ర మోదీ నాయకత్వం పట్ల అక్కడి ప్రజలు విశ్వాసం ప్రకటించారన్నారు. మహారాష్ట్రలో వరుసగా మూడోసారి విజయం సాధించడం సంచలనమేనన్నారు. గత లోక్ సభ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని చేసిన అసత్య ప్రచారం ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో కొంత ప్రభావం చూపిందన్నారు. రాజ్యాంగం అంటే ఏమిటో అర్థం కూడా తెలియని వ్యక్తి రాహుల్ అని, ప్రియాంబుల్ కూడా ఏనాడు చదవలేదన్నారు. రాజ్యాంగాన్ని అవమానించి నందుకు రాహుల్ గాంధీ జాతికి క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలోని అనేక పెద్ద రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవు తోందన్నారు. ఐదేళ్ల క్రితం 151 సీట్లతో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమైందని, ప్రజలు పార్టీ పట్ల నమ్మకాన్ని ప్రదర్శించడంతో అనేక రాష్ట్రాలలో బిజెపి వరుసగా గెలుస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో అవినీతికి పాల్పడడంలో సిద్ధహస్తుడనుకున్న జగన్మోహన్ రెడ్డి అమెరికా లాంటి దేశంలో కూడా అవినీతికి పాల్పడవచ్చని రుజువు చేశాడన్నారు. కేంద్రంలో ఉన్న మంత్రి గడ్కరి వల్ల శ్రీ సత్య సాయి జిల్లాలో జాతీయస్థాయి రహదారుల నిర్మాణం జరుగు తోందని, జిల్లాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయన్నారు. ఈ ప్రాంతాన్ని ఒక ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద సంఖ్యలో భూములు అందుబాటులో ఉన్నాయని, అన్ని రకాల రవాణా సౌకర్యాలు సైతం ఇక్కడ ఉన్నాయన్నారు. పుట్టపర్తి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

# జగన్‌కు అదాని ముడుపుల వ్యవహారంలో సంచలన విషయాలు చెప్పిన బాలినేని

**ఒంగోలు, ప్రభాతవార్త** పెను సంచలనంగా మారిన అదాని ముడుపుల వ్యవహారం అమెరికాలో కేసులు నమోదు కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ అటు తిరిగి ఇటు తిరిగి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మెడకు చుట్టుకుంటున్న వైనం తెలిసిందే. ఈ మొత్తం ఏపిసోడ్ ఇంధన రంగానికి చెందడంతో పాటు సౌర విద్యుత్ కొనుగోలు, ఒప్పందం చుట్టూనే ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో అప్పట్లో జగన్ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందించారు. పలు ఆసక్తికర అంశాలను బయటపెట్టారు. ఇవ్వన్నీ ఇప్పుడు బాండుల మాదిరి మారాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సెకీతో ఒప్పందం వెనుక జరిగిన కథ తనకు తెలియదని, అప్పట్లో ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్ అర్ధరాత్రి ఒంటిగంట వేళ తనను నిద్రలేపి సంతకం చేయాలని చెప్పారన్నారు. అంత పెద్ద ఒప్పందం గురించి తనతో చర్చించకుండా సంతకం చేయమన్నారంటే ఏదో మతలబు ఉందనే తాను సంతకం చేయలేదని అన్నారు. ఒప్పందం వివరాలు పూర్తిగా తెలియకుండా సంతకం ఎలా చేస్తారని తన పీఎస్ అంతకముందే అప్రమత్తం చేశారని చెప్పారు. కాసేపటి తరువాత ఇంధన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ తన అదనపు పీఎస్‌కు ఫోన్ చేసి సంతకం పెట్టకుంటే దస్త్రాన్ని కేబినెట్ సమావేశానికి పంపాలని చెప్పారని, ఆ తరువాత ఆ రోజు ఆ ఒప్పందాన్ని కేబినెట్ ముందు పెట్టి ఆమోదించుకున్నారని బాలినేని తెలిపారు. సెకీ ఒప్పందంపై అంత గూడుపుటాని ఉందని తనకు తెలియదని వ్యాఖ్యానించారు. శ్రీకాంత్ చెప్పినట్లే కేబినెట్ ముందుకు ఆ ఒప్పంద పత్రాలను తీసుకెళ్లారని, మంత్రి మండలిలో దానిని ఆమోదింపచేసుకున్నారని వివరించారు. ఒప్పందంపై ఎక్కడా తాను ఒక్క సంతకం కూడా చేయలేదన్న బాలినేని అంతా ఒక పెద్ద మంత్రి నడిపించారని ఆయన పేర్కొన్నారు. అడపా దడపా శ్రీకాంత్ వచ్చి సెకీతో ఒప్పందం అని చర్చించే వారని, పూర్తి వివరాలు ఎప్పుడు తనకు చెప్పలేదన్నారు. అలాంటి ఒప్పందం గురించి ప్రభుత్వ పెద్దలు తనకెందుకు చెప్తారని బాలినేని పెదవి విరిచారు. గత ప్రభుత్వం 25 సంవత్సరాల పాటు 1.05, 825 కోట్ల విలువైన 7వేల మెగా వాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రానికి వచ్చే లాభ నష్టాలు బేరీజు వేయకుండానే స్వలాభం కోసం ఈ ఒప్పందం చేసుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సెకీతో ఒప్పందానికి ముందు జగన్ సర్కారు ఎవరితోనూ ఏమి చర్చించలేదని, ఎలాంటి కసరత్తు చేయలేదని దీనిని బట్టి స్పష్టమవుతుంది. జగన్ కోసం జగన్ వల్ల జగన్ చేత అన్నట్టుగా పూర్తిగా ఆయన కనుసన్నల్లో మంత్రి మండలిలో నెంబరు 2 గా వ్యవహరించిన పెద్దమంత్రి మార్గదర్శకత్వంలో ఒప్పందం జరిగినట్లు సమాచారం. సెకీతో కరెంటు కొనుగోలు ఒప్పందంపై 2021నవంబర్ 7న అప్పటి ఇంధన కార్యదర్శి శ్రీకాంత్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. సెకీతో ఒప్పందంతో అప్పటికే వెల్లువెత్తుతున్న తీవ్ర విమర్శలపై వివరణ ఇస్తూ ఒప్పందాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. సెకీ నుండి విద్యుత్ తీసుకోవాలన్న నిర్ణయం ప్రభుత్వానిదేనన్న ఆయన సర్కారు ఆదేశాలే అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎన్‌టీపీసీ నుంచి యూనిట్ కరెంటు రూ. 1.99పైసలు కొనేందుకు గుజరాత్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తనకు తెలియదన్నారు. సెకీ ప్రతిపాదించిన ధర ఆధారంగా నిర్ణయం తీసుకున్నామన్నారు.

# 15 రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీయేదే హవా

## బెంగాల్‌లో టిఎంసి అభ్యర్థుల గెలుపు - పంజాబ్‌లో మెజార్టీ ఆప్‌దే

**న్యూఢిల్లీ,నవంబరు 23:** మహారాష్ట్ర,ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీయే మెజార్టీస్థానాలు దక్కించుకుంది. అస్సాం, బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో మెజార్టీస్థానాలు ఎన్డీయే గెలుచుకోగా బెంగాఇల్‌లోమాత్రం ఆరుస్థానాలను టిఎంసి సాధించింది. అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల తీరునుచూస్తే అస్సాంలో ఐదు స్థానాలకు ఐదింటినీ ఎన్డీయేక ఐవసంచేసుకుంది. సమగరిలో పోటీ ఇచ్చినాకాంగ్రెస్ ఓటమి తప్పలేదు. బీహార్‌లో నాలుగుస్థానాలను ఎన్డీయే గెలుచు కుంది. రెండుస్థానాల్లో బిజెపి అభ్యర్థులు, హిందూస్థానీ ఆవామి మోర్చా, జెడియులు ఒక్కో స్థానం గెలిచాయి. ప్రశాంత్‌కిశోర్‌తరపున అభ్యర్థులను పోటీకి దించినా ఒక్కరు కూడా విజయం సాధించలేదు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో ఒకస్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సునీల్ కుమార్‌సోనీ విజయం సాధించారు. గుజరాత్‌లో వావ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన పోలింగ్‌లో బిజెపి అభ్యర్థిఠాకూర్ స్వరూప్‌జీ సర్దార్జీ గెలిచారు. కర్ణాటకలో మొత్తం కాంగ్రెస్‌కైవసం చేసుకుంది. చెన్నపట్నలో జెడిఎస్‌నేత కేంద్రమంత్రి కుమార స్వామి తనయుడు నిఖిల్ ఓటమి చవిచూసారు.

# వైభవంగా సామూహిక లక్ష బిల్వార్చన

## సామాన్య భక్తులకు సైతం లక్షబిల్వార్చన ఫలం



**అంబాజీపేట , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

పరమశివునికి ప్రీతికరమైన కార్తీక మాసంలో మాసం రోజుల పాటు శివుని ప్రార్థిస్తే కోరిన కోరికలు తీర్చే శ్రీరామ ప్రతిష్ఠతమైన మాచవరంలోని శ్రీ పార్వతీ సమేత రాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా సామూహిక లక్ష బిల్వార్చన జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితులు, గాయత్రి ఉపవాసకులు సుసర్ల బుజ్జి బ్రహ్మత్వంలో ఆలయ అర్చకులు మాచరి సూరిబాబు, రాజుల పర్యవేక్షణలో సామూహిక లక్ష బిల్వార్చన నిర్వహించారు. సాధారణంగా లక్ష బిల్వార్చన పూజ నిర్వహణ వేలాది రూపాయల వ్యయంతో కూడుకొన్నది కావటంతో సామాన్య భక్తులకు సైతం లక్ష బిల్వార్చన ఫలం అందచేయాలనే భావనతో ఆలయ కమిటీ లక్ష బిల్వార్చన కు అతి తక్కువ రుసుముగా రూ.1,000 లు నిర్ణయించడంతో మంచి స్పందన లభించిందని కమిటీ సభ్యులలో ఒకరైన కొల్లూరి చంటి తెలిపారు.శనివారం నిర్వహించిన లక్ష బిల్వార్చనలో సుమారు 50 మంది భక్తులు పాల్గొని తరించారు. బిల్వార్చనలో భాగంగా ఉదయం గణపతి పూజ,మహాన్యాసం, అనం తరం బిల్వ పత్ర పూజ, సాయంత్రం నీరాజన,మంత్ర పుష్పాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 24 - నవంబర్ - 2024




# ప్రజా సమస్యలపై అధికారులు స్పందించండి



**రౌతులపూడి , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలని రౌతులపూడి టు ఎంపిటిసి బీజారాజు మండల పరిషత్ సమావేశంలో పేర్కొన్నారు.శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ గంటి మళ్ల రాజ్యలక్ష్మి అధ్యక్ష తన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు సమస్యలను ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకానికి లబ్ధిదారులకు చేరువలో గ్యాస్ కంపెనీలు లేకపోవడంతో కాళ్ళు అరిగేలా నాలుగైదు సార్లు తుని తిరుగుతున్నారన్నారు. సరైన సమాచారం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా విద్యార్థుల ఆధార్ సేవలు కోసం తల్లిదండ్రులతో సహా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యలను తీర్మానం ద్వారా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎండివో శివరామకృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థిక అంశాలకు సంబంధించిన విషయాలు లేకుండా వైద్య, వ్యవసాయ ,విద్యుత్ శాఖల పై సమీక్షించి ముగించారు. ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున కలెక్టర్ ఉత్తర్వులతో 90 రోజుల సమావేశంలో భాగంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నామని ముందుగా ఎండిఓ పేర్కొన్నారు. ఈ సమావేశానికి సర్పంచులకు ఆహ్వానం లేదు. ఇద్దరు వైస్. ఎం పి పి లు హాజరు కాలేదు. ఎంపీటీసీలు సోమరౌతు రవి, సోమరౌతు నాని, యామల సురేష్, రాయి వెంకటలక్ష్మి, కొల్లు పల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులోకి ఇసుక

## - ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ : ఎమ్మెల్యే సత్యానందరావు



**కోనసీమ బ్యూరో , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

పేదలకు అందుబాటులో ఇసుకను తీసుకువస్తున్నామని అదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కల్యాణ మండపంలో శనివారం జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యకు,వైద్యానికి పెద్ద పీట వేశారని,ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధ)చట్టం 2024 తీసుకురావడం ద్వారా భూముల రక్షణకు పటిష్టత ఏర్పడుతుందని తెలిపారు.శాసన సభలో ఆర్థిక కమిటీలు వేసుకోవడం జరిగిందని,కర్నూలులో హైకోర్టు బెంచ్ తీర్మానం చేశామని చెప్పారు.అందమైన ఆంధ్రపదేశ్ లక్ష్యంగా టూరిజం పాలసీని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని 2024 - 29 టూరిజం పాలసీ ప్రవేశపెట్టిందన్నారు.కేరళ తరహాలో కోనసీమలో టూరిజం అభివృద్ధి చేస్తామని,పీ పీ పీ మోడల్లో 25 వేల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యమని,పర్యాటకం ద్వారా 20 శాతం ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు.పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హోదా కల్పించారని,ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా టూరిజం రంగం అభివృద్ధి చెందుతుందని కోనసీమను ఎకో,టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన అజెండాగా పనిచేస్తా కొత్తపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా పని చేస్తా.... కోనసీమకు సాగునీరు, తాగునీరు అందించే లొల్ల లాకులు ఆధునీకరణ చేపట్టాలని రూ. 77 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదించడం జరిగింది . అసెంబ్లీలో ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. కొత్తపేట నియోజకవర్గాన్ని టూరిజం అభివృద్ధిలో భాగం చేయాలని కోరడం జరిగింది.అందులో భాగంగా పిచ్చుకలంకతో పాటు వాడపల్లి, ర్యాలీ తదితర పుణ్యక్షేత్రాలు అభివృద్ధితో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. గోదావరి వరదల నుండి రక్షణ కోసం లంక గ్రామాల్లో గ్రోయన్స్ నిర్మించాలని అసెంబ్లీలో ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. నియోజకవర్గంలో రహదారులు, డ్రైన్లు అభివృద్ధి కోసం వివిధ ప్రణాళికలను ప్రభుత్వానికి అందించి ఆ దిశగా నిధులను కేటాయించేలా ఒత్తిడి చేయడం జరుగుతుంది. వైద్య ఖర్చులు ముఖ్యంగా శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ (ముఖ్యమంత్రి సహాయనిధి) ద్వారా సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంతంశెట్టి శ్రీనివాస్,ధరణాల రామకృష్ణ,ముత్యాల బాబ్జి, చింతం కృష్ణ మూర్తి, యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, వక్కపట్ల లక్ష్మణరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష రుద్రాక్ష ,లక్ష పత్రి పూజలు



**రావులపాలెం , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

కార్తీక మాసం సందర్భంగా శ్రీ పార్వాతీ రామలింగేశ్వర స్వామి వారికి ఆలయ అర్చక స్వామి చంద్రమౌళీ బంగారు బాబు శర్మ ఆధ్వర్యంలో లక్ష రుద్రాక్ష మరియు లక్ష పత్రి పూజను శనివారం విక్టరీ సంస్థల అధినేత డా.గొలుగూరి వెంకట రెడ్డి, వేగ్నేష్ణ రామరాజు, సత్తి తులసి వెంకట రెడ్డి, మల్లిడి రమేష్ రెడ్డి, కలిదిండి మణికంఠ వర్మ, నల్లిమిల్లి సుధాకర్ రెడ్డి, కర్రి నాగసత్యనారాయణ రెడ్డి, మల్లిడి రంగారెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

# శృంగార వల్లభ స్వామి వారి ఆలయానికి పెరిగిన భక్తుల తాకిడి



**పెద్దాపురం, నవంబర్ 23 ( ప్రభాతవార్త )**

పెద్దాపురం మండలం,తొలి తిరుపతి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శృంగారవల్లభ స్వామి దేవస్థానము నకు భక్తులు తాకిడి పెరిగింది. శనివారం తెల్లవారుజామునుండే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 20 వేలు మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు.ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ2,61,570, మరియు అన్నదాన విరాళములు ద్వారా 72,748, మరియుకేశ ఖండన ద్వారా 6400,తులాభారం ద్వారా రూ 300, లడ్డూ ప్రసాదం ద్వారా రూ 45,180, మొత్తం రూ. 3,86,198 ఆదాయం వచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. దేవస్థానం తరుపున భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదం ఉచితంగా పంపిణీ చేపట్టామని అలాగే 6 వేల మంది భక్తులకు అన్న ప్రసాదాలు ఇతర అందజేసినట్లు తెలిపారు.

# నిర్దేశిత గడువులోగా పశుగణన పూర్తి చేయాలి



**సీతానగరం , నవంబర్ 23 ( ప్రభాతవార్త )**

దేశ వ్యాప్తంగా నిర్వహిస్తూన్న అఖిల భారత 21వ పశుగణన నిర్దేశిత గడువులోగా పూర్తి చెయ్యాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభావతి అన్నారు. మండలంలో జరుగుతున్న పశు గణన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పశువుల సమాచారాన్ని సమగ్రంగా అందించడం ద్వారా పశువులు, అనుబంధ విభాగాలకు చెందిన పథకాలను రూపకల్పన చేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. పశు ఘనన కోసం ఇంటింటికీ వచ్చే వారికి పూర్తి సమాచారాన్ని ప్రజలు అందజేయాలని అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పశు గణన ప్రారంభం కాగా డిసెంబర్ నెలాఖరు లోగా పూర్తి చెయ్యాలని అన్నారు. మండలంలో ఇప్పటి వరకూ నాలుగు శాతం మాత్రమే పూర్తి చేశారనీ మరింత వేగవంతంగా పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. మండలంలో వెదుళ్ళపల్లి, సీతానగరం, చిన కొండేపూడి గ్రామాల్లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సబ్ ప్లాన్‌లో ఎస్టి కమిషన్ సభ్యులు పర్యటన



**రౌతులపూడి , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని ఉప ప్రణాళిక ప్రాంతానికి చెందిన పెద్దూరు, గిన్నెలారం గ్రామంలో రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ శనివారం పర్యటించారు. రెండు గ్రామాలకు చెందిన గిరిజనులతో ఆయన సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్డు, విద్యుత్, కొండపోడు పట్టాలు మంచినీటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులను ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అఖిల భారత ఆదివాసీల ఉద్యోగుల సంఘం నాయకులు జి సత్తి బాబు, వై రాజులు 10 సమస్యలపై వినతి పత్రం.ముందుగా గుమ్మరేగుల సెంటర్లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాసి ల్దార్ ఎస్ పోతురాజు, ఎంఈఓ 2 గాడి కొండబాబు, ఏఈఓ సిహెచ్ గోపి, హెచ్ ఓ అరుణ్ కుమార్, పశువైద్యాధికారి ముద్ర గడ వీర రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# అజాద్ ఫౌండేషన్ కొండకు ఉత్తమ పురస్కారం



**అమలాపురం , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

అరిగెల బలరామ మూర్తి సాహితీ కళాపీఠం ఉత్తమ సేవా పురస్కారం ఆజాద్ పౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి నాగ సుధా కొండలరావు కి లభించింది. ద్వితీయ వార్షికోత్సవం సందర్భం గా నిర్వహించే ఈ పురస్కారంకు ఈ సంవత్సరం కొండకు అందజేయడం జరిగింది.ఈ పురస్కారాన్ని స్పెషల్ ప్రొటక్షన్ పోర్స్ ఎస్పీ కెవన్ రావు, ప్రముఖ కవి కత్తిమండ ప్రతాప్,అరిగెల బలరామ మూర్తి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవణం వేణు గోపాల రావు చేతుల మీదుగా అందజేశారు. అరిగెల బలరామ మూర్తి కళా పీఠం లో సత్కారం చేసి అందచేశారు.ఆజాద్ పౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలు ను గుర్తించి ఈ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా బలరామ మూర్తి తెలిపారు.

# వైభవంగా సత్యసాయి జయంతి వేడుకలు



**పెద్దాపురం , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నం గ్రామంలో శనివారం సత్య సాయి సేవా సమితి స్వామి వారి వారి 99వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 4 గంటల నుండి సుప్రభాత సేవ నగర సంకీర్తన షాడోచా ప్రచార పూజలు నిర్వహించారు అనంతరం పరిసర గ్రామాలకు చెందిన సుమారు 3000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు కార్యక్రమంలో సత్యసాయి సేవా మందిరం సభ్యులు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వారాహి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు



**కోనసీమ బ్యూరో , నవంబర్ 23 ( ప్రభాతవార్త )**

కొత్తపేట బోడిపాలెం వంతెన వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వారాహి అమ్మవారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్, వాడయర్ రాజకుమార్, విళ్ళ మారుతీ ,అనాలా మనోజ్, సంపతీ కనకేశ్వర రావు, అన్యం తాతాజీ, బొరుసు సత్తిబాబు, కంఠం శెట్టి భాస్కరరావు, సాదా సత్తిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజ వన సమారాధన విజయవంతం చేద్దాం

- ఎటువంటి హంగామా లు యువత చేయవద్దు
- ఐక్యత చాటుద్దాం
- అన్ని కులాలు సమానత్వం అని చాటుదాం
- మంత్రి వాసంశెట్టి సుభాష్



**కోనసీమ బ్యూరో , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**


శెట్టిబలిజ వనసమారాధనను మరింత ప్రతిష్టాత్మకరంగా అమలాపురం లో నిర్వహిస్తున్నామని అందుకు అందరూ సహకరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ సమారాధన మిగిలిన కులాలకు ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు.

యువత ఎటువంటి హంగామా చేయవద్దని సైలెన్సర్లు తీసి వెహికల్స్ నడపవద్దని, పోలీస్ కు పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు.

ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు మాట్లాడుతూ సంఘీయుల పటిష్టతకు వన సమారాధనలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. అమలాపురం లో నిర్వహించే ఉభయ రాష్ట్రల శెట్టిబలిజ సమారాధనను విజయవంతం చేయాలన్నారు.

పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం చేస్తున్నామని పెచ్చేట్టి చంద్రమౌళి అన్నారు. ఈ కార్యక్రమం లో నేతలు వాసంశెట్టి సత్యం, మట్టపర్తి నాగేంద్ర, వాసంశెట్టి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యాసనా సామర్థ్యం పెంచాలి : డీవైఈఓ



**సీతానగరం, నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :**

విద్యార్థినీ విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నారాయణ అన్నారు. సాధారణ తనిఖీలో బాగంగా వెదుళ్లపల్లి పాటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ సమాన స్థాయిలో పాఠాలు అర్థమయ్యే విధంగా బోధించాలని ప్రతీ విద్యార్థి కీ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విని అర్థం చేసుకునేలా పాటశాలలు చర్యలు తీసుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు న్నామని తద్వారా మంచి ఉత్తీర్ణత సాధించగలమని అన్నారు. బోధన, బోధనేతర విధానాల్లో ప్రమాణాలు పాటించేలా శ్రద్ధ వహించాలని సూచించడం జరిగిందనీ అన్నారు.

# భక్తులతో కిటకిట లాడిన శ్రీ బాల బాలాజీ ఆలయం



మామిడికుదురు , నవంబర్ 23 ( ప్రభాతవార్త )

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిట లాడింది.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుండే పవిత్ర వైనతేయ గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. శనివారం ఒక్కరోజు శ్రీ బాల బాలాజీ స్వామి వారి దేవ స్థానంలో పంచామృతాభిషేకం టికెట్ ద్వారా రూ. 5,100,ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,68,100, కేశఖండన టిక్కెట్ల విక్రయం ద్వారా రూ. 29,360,శాశ్వత నిత్య అన్నదానం ట్రస్ట్ కు వచ్చిన విరాళములు రూ. 17,420,నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళముల వచ్చినది రూ. 65,470లు, పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా రూ. 11,460 లు, లడ్డు ప్రసాదం విక్ర యం ద్వారా వచ్చినది రూ. 91,470లు, మొత్తం రుసుము రూ. 3,91,480 లు సమకూరినట్టు ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎం .సత్య నారాయణ రాజు తెలిపారు .వేలాది మంది భక్తు లు స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారని ఎ.సి. పేర్కొన్నారు.

# కాకి గోవిందరెడ్డి పాదయాత్రకు కత్తిపూడిలో ఘన స్వాగతం

శంఖవరం , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తే పాదయాత్రగా భద్రాచలం వచ్చి రాముని దర్శించుకుంటానని మొక్కుకున్న కాకి గోవింద రెడ్డి పాదయాత్రకు కత్తిపూడి లో టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అక్రమంగా అరెస్టయి జైలుకు వెళ్లిన చంద్రబాబు జైలు నుండి విడుదలై, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే భద్రాచలం వరకు పాదయాత్ర చేస్తానని విశాఖపట్నం జి.వి.ఎం.సి 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి మొక్కుకున్నారు. గోవిందరెడ్డి అనుకున్నది జరగడంతో విశాఖ జిల్లా తుంగ్లం గ్రామం నుంచి భద్రాచలం శ్రీరాముని దర్శనానికి పాదయాత్ర ద్వారా బయలుదేరారు. ఈ పాదయాత్ర శనివారం కత్తిపూడి గ్రామం చేరుకుంది. స్థానిక టిడిపి నేత వెన్నా ఈశ్వరుడు (శివ) ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాలతో గోవిందరెడ్డికి స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చంద్రబాబుపై ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పక్షాన నిలిచారని, 4వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని అన్నారు. గోవిందరెడ్డి చేపట్టిన పాదయాత్ర శ్రీరాముని దయ, కృపతో దిగ్విజయంగా పూర్తి చేస్తారని అన్నారు. గ్రామంలోకి ప్రవేశించిన ఆయనకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికి ఆయనతోపాటు కొంత సేపు పాదయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కేళంగి నూకరాజు, జనార్ధన్, సాధనాల లక్ష్మీబాబు, కంచిబోయిన శ్రీను, కొయ్యా రమణ, కీర్తి కుమార్, గొల్లపల్లి సుబ్రహ్మణ్యం అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మారుతీనగర్ సుబ్రమణ్యం..జీ తెలుగులో

రాజమహేంద్రవరం , నవంబర్ 23 ( ప్రభాతవార్త )

విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జీ తెలుగు ప్రసారం చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు . కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్గా ప్రేక్షకులను మెప్పించిన మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారమవుతుందన్నారు. మారుతి నగర్ సుబ్రమణ్యం సినిమా మారుతి నగర్లో నివసించే సుబ్రమణ్యం అనే వ్యక్తికి సంబంధించినది. సుబ్రమణ్యం (రావు రమేష్) గవర్నమెంట్ ఉద్యోగం వస్తుందని ఆశిస్తాడు. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ అతని భార్య కళారాణి (ఇంద్రజ) ఇంటి నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. వారి కొడుకు అర్జున్ (అంకిత్ కొయ్య) కూడా నిరుద్యోగి. ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం బ్యాంకు ఖాతాలో రూ. 10 లక్షలు జమయ్యాయి. ఆ డబ్బు ఎవరిది? సుబ్రమణ్యం తనకు వచ్చిన సమస్య నుంచి ఎలా బయట పడ్డాడు? అనేది తెలి యా లంటే వరుస ట్విస్టు, కామెడీతో సాగుతు ందన్నారు. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రావు రమేష్, ఇంద్రజ ప్రధానపాత్రల్లో నటించగా, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, అజయ్, ప్రవీణ్, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషించారు.

# గంజాయిని తరలిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్ : దేవరపల్లి సిఐ నాగేశ్వర నాయక్



దేవరపల్లి , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద దేవరపల్లి ఎస్ ఐ వి సుబ్రహ్మణ్యం కు రాబడిన ముందస్తు సమాచారం మేరకు శనివారం ఉదయం యన్. హెచ్ 16 జాతీయ రహదారిపై స్థానిక డైమండ్ జంక్షన్ వద్ద తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు మోటార్ సైకిళ్లపై కొవ్వూరు వైపు నుండి నల్లజర్ల వెళుతున్న నలుగురి వ్యక్తుల వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సిఐబి నాగేశ్వరనాయక్ ఎస్ఐ వి. సుబ్రహ్మణ్యం దేవరపల్లి సిఐ కార్యా లయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సిఐ నాగేశ్వర నాయక్ వివరాలు వెల్లడిస్తూ కేరళ రాష్ట్రానికి చెందిన నలుగురు యువకులు అమల్ కృష్ణ(25), మహమ్మద్ సాహుల్(20), సాహుల్ మొన్(19),అభినవ్ పునతిల్ ముత్తల్(20)లు విశాఖ జిల్లా పాడేరు, ఒరిస్సా సరిహద్దుల నుండి మోటార్ సైకిళ్లపై తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ కు 40 కిలోలు 550 గ్రాములు గంజాయిని తరలిస్తుండగా రెండు మోటార్ సైకిళ్లను మూడు గంజాయి నింపిన బ్యాగులను స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు సీఐ నాగేశ్వర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గంజాయిని తరలిస్తున్న వారిని పట్టుకుని అదుపులోకి తీసుకున్న దేవరపల్లి ఎస్ ఐ వి.సుబ్రహ్మణ్యంను హెడ్ కానిస్టేబుల్స్ కె. సిహెచ్. భీమరాజు, వి.చంద్రశేఖర్, కానిస్టేబుల్స్ ఎస్. కె. సలీం, వి. బాలచంద్రరావు, కె.రామ్ గోపాల్, వి.రామారావు,లను సీఐ నాగేశ్వర నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, వి ఆర్ ఓ లక్ష్మీ పాల్గొన్నారు.



# సత్యసాయిబాబా..99వ జన్మదిన వేడుకలు



కోనసీమ బ్యూరో ( మండపేట), నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

మండపేట వల్లూరి వారి వీధిలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబా వారి 99వ జయంతి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు . శ్రీ సత్యసాయి సేవాసమితి కన్వీనర్,రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు సతీమణి వేగుళ్ళ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి సత్యసాయి వ్రతాలు నిర్వహించారు. బాబా వారి జన్మదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొని సత్య సాయి బాబా వారిని దర్శించుకొన్నారు. కేకును కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. సత్య సాయి బాబా భక్త మండలి నిర్వాహకులు వీ సాయి కుమార్‌బాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం

- ప్రథమ శ్రేణి గ్రంథాలయధికారి పాలంక నాగరాజు



పెద్దాపురం , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

పెద్దాపురం ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఈనెల 14 నుండి నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా ముగి సాయని గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయంలో కవి సమ్మేళనాలు, గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ, విద్యార్థులకు పుస్తక పఠనంపై పోటీలు, పుస్తక ప్రదర్శన చిత్రలేఖనం, మహిళా దినోత్సవం వంటి అనేక కార్యక్రమాలతో వారోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు. వారోత్సవాలు విజయవంతనికి సహకరించిన పాఠకులు, కవులు కళాకారులు, ప్రముఖుల అందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది బుల్లయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైట్ ఆయిల్ దొంగలు అరెస్ట్

## - చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

కోనసీమ , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

అంబేద్కర్ కోనసీమజిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో ఒ ఎన్ జిసి బావి నుండి వైటాయిల్ చోరీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఉప్పలగుప్తం పోలీసు ఎస్ ఐ సి హెచ్ రాజేష్ చాక చక్యంగా పట్టుకుని అరెస్టు చేసారు.నిందుతులు చోరీచేసిన వాళ్ల దగ్గరనుండి ఆయిల్ కొనుగోలు చేసే మరో వ్యక్తిని కూడా అరెస్ట్ చేసారు. నింద తులు గూడాల రమేశ్ జోగి ధనరాజు పంజా నాగరాజు వివరాలలోకి వెలితే అయిదు నెలలుగా నెలకు మూడు సార్లు వైట్ ఆయిల్ చోరికి పాల్పడుతున్నట్టు విచారణలో తేలింది. ఒ ఎన్ జిసిబావులకు పైపులు బిగించి వాటిద్వారా ప్లాస్టిక్ డబ్బాల లోకి తీస్తు చోరికి పాల్పడు తున్నారు .మండలంలోని గోపవరంలో ఉప్పలగుప్తం ఎస్ ఐ రాజేష్ తనసిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులను గుర్తించారు. నిందుతులనుండి నెంబరు ప్లేట్ లేని ద్విచక్ర వాహనం పదిలీటర్ల ఆయి ల్ ప్లాస్టిక్ డబ్బాలు పైపులు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీకి పాల్పడిన నిందుతులను చాకచక్యంగా అరెస్టు చేసిన ఎస్ ఐ రాజేష్‌ను అమలాపురం రూరల్ ఇన్ చార్జి సిఐ పి వీరబాబు ను అధికారులు అభినందించారు



# ఐక్యతకు ప్రతీక కార్తిక వన సమారాధనలు

అంబాజీపేట , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

కార్తీక వనసమారాధనలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పలువురు అన్నారు. అంబాజీపేటలో వెంకట్రాజు ఆయిల్ మిల్ ఆవరణలో ఆ మిల్ వద్ద వ్యాపారాలు నిర్వహించే కొబ్బరి నూనె వర్తకులు శనివారం కార్తీక వన సమారాధనను నిర్వహించారు. ఉసిరి చెట్టు వద్ద అర్చకులు మర్ల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో కార్తీక దామోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు, మైపాల తాతాజీ, గణపతి బాబి వెంకటేశ్వరరావు, వద్రే చింతన్న, అధికారపు బాబ్జి, కుంపట్ల నాయుడు, సూదాబత్తుల శ్రీను, కొబ్బరి నూనె వ్యాపారులు బిక్కిన వీరన్న,గునిశెట్టి శ్రీను,పత్తి చంటి, గుడేలశ్రీను,తిక్కిరెడ్డి నాగు,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# దాక్షారామం భీమేశ్వర స్వామిని దర్శించుకున్న హర్షవర్ధన్



కె గంగవరం , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల పరిశీలకుడు హర్షవర్ధన్ శుక్రవారం భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పురోహితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామ చంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల ఈయన వెంట ఉన్నారు.

# గోపాలపురంలో ఘనంగా సత్యసాయి జయంతి వేడుక



గోపాలపురం , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

భగవాన్ శ్రీసత్య సాయిబాబా 99వ జయంతిని వేడుకను శనివారం మండల కేంద్రమైన గోపాలపురంలో ఘనంగా నిర్వహించారు. సత్య సాయి బాబా ధ్యాన మందిరం వద్ద భజన కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. సాయిబాబా భక్తులు కర్లపూడి చిన్నబ్బాయి, జలావతి దంపతుల ఆర్థిక సౌజన్యంతో గ్రామంలో 99 మందికి వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులైన బొమ్మారెడ్డి రాణి, మద్దిపాటి శశిదేవి, బాల భాస్కరావు, గేదెల మంగాయమ్మ తదితర సౌజన్యంతో విచ్చేసిన భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

# ఆది దంపతులకు లక్ష బిల్వార్చన

కోనసీమ , నవంబర్ 23 ( ప్రభాతవార్త ) :

సంవత్సరంలో వచ్చే అన్ని నెలల్లోకి కార్తీక మాసం అత్యంత పవిత్రమైనది. ఈ మాసం అంతా శివుడికి అత్యంత ప్రీతికరం. బ్రహ్మీముహూర్తాన పుణ్యస్నానాలు చేసి శివ ధ్యానంతో పరమశివుని అనుగ్రహం కోసం రుద్రాభిషేకం చేయించి నియమాలు పాటిస్తారు. పరమశివుడికి ప్రీతిపాత్రమైన శివపంచాక్షరి నామాన్ని జపిస్తూ.. ఓం నమశివాయ అంటూ... వందలాది మంది భక్త జనం ఆధ్యాత్మిక భావనలో మునికి తేలారు. కార్తీక మాసోత్సవ ప్రత్యేక పూజల్లో భాగంగా ఆలమూరు మండలం మడికి హరిహర మహా క్షేత్రంలో కొలువైయున్న శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో చాంద్రమాన శ్రీ క్రోధినామ సంవత్సర కార్తీక బహుళ అష్టమి శనివారం ఆలయ ప్రధాన అర్చకులు, శైవాగమ పండితులు కాళ్లకూరి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో లక్ష మారేడు బిల్వార్చన భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం భూతబలి, ఆలయ ప్రదక్షిణ, విఘ్నేశ్వర పూజ, పుణ్యహవచనము, పంచగవ్యము, మహన్యాస పారాయణ, విశేష ద్రవ్యాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం పంచ నక్షత్ర కర్పూర హారుతులను ఆ ఆదిదంపతులకు ఇచ్చారు. దేదీప్యమాన శోభిత స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. అర్చక స్వామి అయిలూరి బ్రహ్మన్న పాల్గొన్నారు.





Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వైట్‌హౌస్ చరిత్రలో తొలి మహిళ!



అమెరికావంటి అగ్రదేశ రాజకీయాల్లో తెర వెనుక ఉంటూనే అధ్యక్షుడిగా ట్రంప్ విజయంలో సూసీవైల్స్ పాత్ర పోషించారు. రాజకీయ వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్న ఈమె, జాగా వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమితులయ్యారు. దీనితో అమెరికా చరిత్రలోనే ఆమె తొలిమహిళగా రికార్డులకెక్కారు.

అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డోనాల్డ్ ట్రంప్ తన ప్రచార నిర్వాహకులైన 67 ఏళ్ల సూసీవైల్స్‌ను హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ గా ప్రకటించి ఆమెపై తనకున్న గౌరవాన్ని ప్రకటించారు. సూసీ తెలివైన కాళమాత్రమే కాదు, కఠినంగానూ వ్యవహరిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసించదగ్గ వపూర్వకమైన వ్యక్తి. అమెరికాను తిరిగి గొప్పగా మార్చడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తారు. జారికా చరిత్రలో చీఫ్ ఆఫ్ స్టాఫ్గా సూసీ ఉండటం ఎంతైనా సముచితం.

అమెరికాను గర్వపడేలా ఆమె చేస్తారనడంలో సందేహం లేదు. దేశ చరిత్రలో గొప్పగా నిలిచిన ఈ కేయ విజయ ప్రచారంలో ఆమె కృషి ఎంతో ఉంది. నా ప్రచారంలో సూసీ చాలా కీలకంగా దారు అంటూ ట్రంప్ ప్రశంసలు అందుకున్న సూసీ న్యూజెర్సీలో పుట్టారు. తండ్రి ప్రముఖ బూల్ క్రీడాకారుడు, స్పోర్ట్స్ కాస్టర్ పాట్స్ మ్మరాల్. తల్లి చెర్రీ. మేరీల్యాండ్ కాలేజీ పార్క్ లో యేషన్ పూర్తి చేసిన ఈమె, 1970లో రాజకీయరంగంలోకి అడుగుపెట్టారు. 1980 అధ్యక్ష కల్లో రోనాల్డోగన్ తరపున ప్రచారానికి నాయకత్వం వహించారు. 2016 అమెరికా అధ్యక్షురాలు జిల్లో ట్రంప్ కోసం ఫ్లోరిడాలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం, అలాగే 2018 ఎన్నికల్లో రిపబ్లికన్ గవర్నర్ రాన్ డిసాంటిస్ విజయం సాధించడంలో తన సహకారాన్ని ఇచ్చారీమె. ఆ తర్వాత 2020లో ట్రంప్ కోసం రాష్ట్రప్రచారాలకు నాయకత్వం వహించారు.

ట్రంప్ వద్ద సీనియర్ సలహాదారురాలిగా ఉంటూ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయవంతమైన ఎనో వారాలను తెర వెనుకనుంచే నడిపించారీమె. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ మక ఉంటూ మార్గనిర్దేశం చేశారు. ట్రంప్ వెనుక ప్రముఖ శక్తిగా నిలిచిన సూసీని వాలెస్టేట్ స్నెల్ కాలమ్ అమెరికా రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన మహిళగా అభివర్ణించింది. చీఫ్ ఆ నియామకమైన సూసీ క్లిష్టమైన బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. అధ్యక్షుడి ఎజెండా లుచేయడంలో సహాయపడటమే కాకుండా, అతడిని ఎవరు కలుస్తారు. ఎవరితో మాట్లాడాలి.. అంశాలను నిర్ణయించడంలోనూ ఈమె కీలకపాత్ర పోషించాల్సి ఉంటుంది. □

# బతుకు కోసం తేనెటీగలతో సాహసం..

**తేనెటీగల పెంపకంలో తండ్రి నష్టపోతే సానియాజెహ్రా దాన్ని లాభాలబాట పట్టించారు. ప్రమాదరీత్యా భర్త మంచానికి పరిమితమైతే, సుఖ్‌పాల్‌కౌర్ తేనెటీగల పెంపకం ద్వారా కుటుంబబాధ్యతలను భుజాలకెత్తుకున్నారు. నష్టపోయిన చోటే ఈ ఇద్దరూ విజేతలై, మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.**

తండ్రి గుల్జార్ అహ్మద్మీర్ తేనెటీగలు పెంచుతుంటే, బాల్యంలో ఆయన చేయి పట్టుకుని తిరిగేది సానియాజెహ్రా, కశ్మీరుకు చెందిన ఈమె... ఊహ తెలిసినప్పటి నుంచి తేనెటీగలను చూస్తూ పెరిగింది. గుల్జార్వద్ద తేనెను వ్యాపారులు తక్కువ ధరకు కొని, దాన్ని కల్తీ చేసి మార్కెట్లో లాభాలకు అమ్ముకునేవారు. దీనితో గుల్జార్కు వ్యాపారంలో నష్టాలు మొదలయ్యాయి. 22 ఫిజియో థెరపీలో డిప్లొమా చేసిన తర్వాత తేనెటీగలను పెంచుతానంటే ఇంట్లో ససేమిరా అన్నారు. నా చిన్నప్పటి నుంచి తేనెటీగల పెంపకంపై ఉన్న అవగాహన తో నాన్నను ఒప్పించా. అయితే అప్పటికే నాన్న పూర్తిగా నష్టపోయారు. తిరిగి వ్యాపారం ప్రారంభ పెట్టుబడి లేక, జమ్ము కశ్మీరు 'హోలిస్టిక్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం' కింద సబ్సిడీ రుణానికి అప్లై చేశా. రూ.1.50లక్షల రుణం పొందండి. 35 బాక్సులతో తేనెటీగల పెంపకాన్ని ప్రారంభించా. సీజన్లనుబట్టి గిళి తేనెటీగలను సంరక్షిస్తూ వ్యాపారాన్ని రెండేళ్లకే అభివృద్ధిపథంలో నడిపించగలిగారు. నా లాభాలతో రెండోసారి రుణం అందడంతో వ్యాపారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లా. తేనె ఉత్పత్తితోపాటు. ఆన్‌లైన్‌లో 'కశ్మీర్ ప్యూర్ ఆర్గానిక్స్' పేరుతో తేనెతో సబ్బులు, పలురకాల సౌందర్యోత్పత్తులు చేసి విక్రయిస్తున్నా. ఇప్పుడు 650 బాక్సుల్లో తేనెటీగలను పెంచుతూ, ఏటా 5,500 కేజీల తేనె ఉత్పత్తి చేస్తున్నాను. రూ.30 లక్షలకు పైగా ఆదాయాన్ని అందుకున్నా. వచ్చే ఏడాదికి రెట్టింపు మొన చేయడానికి కృషి చేస్తున్నాను అంటోందిమె.

**సెవాళ్లెన్నో...** సీజన్ మారినప్పుడల్లా సానియా తేనెటీగల బాక్సులను రాజస్థాన్, పంజాబ్‌కు తరలిస్తుంది. దానికోసం ట్రక్కుకు రూ.65 వేల రూపాయల అద్దె చెల్లిస్తుంది. అలాగే కశ్మీరులోనూ పలుప్రాంతాలకు మారుస్తూ ఉంటుంది. ఇది చాలా పెద్ద ఛాలెంజ్. తరలింపులో



**సవాళ్లు....** మావారికి చేయూతగా ఉన్నప్పుడు తేనెటీగలపై అవగాహన ఉండేది. వైద్యంతోనే ఈ వ్యాపారంలోకి అడుగు పెట్టి, 50 బాక్సులతో మొదలు పెట్టా ఒక పెట్టె నుంచి దాదాపు పేజీల తేనె ఉత్పత్తి అవుతుంది, చుట్టుపక్కల మాటలపై ఈ ఉత్పత్తి ఆధారపడి ఉంటుంది. ప్రభావానికి దూరముగా చల్లని ప్రవేశము, నీటి ఆహ్లాదకరమైన పంటపొలాలపక్కన ఈ పెట్టెలను ఉంచాలి. వీటిని మార్చడం కూడా సూవాల్‌గా ఉంటుంది. వర్షాకాలం, చలికాలంలో తేనెటీగల బాక్సుల్లో పాములు చేరతాయి. జాగ్రత్తపడాలి. దీంతో స్థానిక రైతులకూ ఆసక్తి పెరిగింది. అలాగే ప్రజల్లో ఆరోగ్యసంరక్షణపై అవగాహన పెరగడం, ఐౌందర్యోత్తపత్తుల కోసం తేనె వినియోగం ఎక్కువ కావడంతో విక్రయాలూ పెరిగాయి. ప్రస్తుతం 550 తేనెటీగల బాక్సుల్లో తేనె ఉత్పత్తి చేస్తున్న

కొన్నిసార్లు పెట్టెలు తెరుచుకుపోయి, తేనెటీగలు వెళ్లిపోతుంటాయి. తిరిగి వాటిని నింపాలి. ఇది అదనపు ఖర్చు అవుతుందనే సానియా ప్రభుత్వం సమావేశాల్లో తోటి రైతులకు ఈ పెంపకంలో అవగాహన కలిగిస్తోంది.

**బీ క్వీన్ ఆఫ్ పంజాబ్ ! సేఖ్‌పాల్ కౌర్......**

పంజాబ్‌లో ఫాజిల్కాజిల్లా, పంజావా గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం సుఖ్‌పాల్‌కౌర్‌ది. భర్త కలూరాం వ్యవసాయం చేస్తే ఇంటి బాధ్యతలను చూసుకునేవారే కొన్నారు వ్యవసాయంలో నష్టం. దాంతో తేనెటీగల పెంపకాన్ని ప్రారంభించాలని భర్త చేయూతగా ఉండేవారే అయిదారేళ్లలో తేనె విక్రమాలు పెరిగాయి. అంతలో రోడ్డు ప్రమాదానికి గురైన కలరం వెన్నెముక విరిగిపోయి మంచానికి పరిమితమయ్యాడు. భర్త, పిల్లల బాధ్యత తీర్చడానికి ఏం చేయాలో తెలియలేదు. భర్త లేకుండా వ్యాపారులు నడపలేవన్నారు బంధువులంతా ఆర్థికంగా కుదేలైన కుటుంబాన్ని తిరిగి నిలబెట్టడానికి తేనెటీగల పెంపకాన్ని ప్రారంభిచాలనుకున్నారీమె.



ఈమే ఇప్పుడు తోటి రైతులకూ మార్గదర్శకమై రాష్ట్రవ్యాప్తంగా తేనె పంపిసీతో 'బీ క్వీన్ ఆఫ్ పంజాబ్‌గా నిలిచారు. □

# చలికాలంలో మెరిసిపోదామా!

**చలికాలంలో చర్మం పొడిబారడమే కాదు... మృతకణాలూ పెరిగిపోతాయి. అలాగని అతిగా రసాయన ఉత్పత్తులు వాడితే... మరింత ఇబ్బంది. అలాకాకుండా సహజంగా ఎలా తొలగించుకోవాలో చూద్దామా**



- ♦ అరకప్పు పాలల్లో నాలుగు చెంచాల సెనగపిండి, కాస్త బాదం నూనె చేర్చండి. దాన్ని ఒంటికి రాసి నాలుగులా రుద్దేయండి. ఇలా ఈ కాలంలో రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం కూడా నిగనిగలాడుతుంది.
- ♦ చర్మం గరుకుగా మారిందా? అయితే ముందు ఒంటికి కాస్త ఆలివ్ నూనె రాయండి. ఈలోగా గుప్పెడు గులాబీ రేకల్ని నూరుకుని అందులో రెండు చెంచాల పంచదార, కాసిని పాలు చేర్చి చర్మానికి రాసి మృదువుగా రుద్దండి. ఇలా కనీసం ఓ ఇరవై నిమిషాలైనా చేయగలిగితే చాలు. చర్మం మృదువుగా మారుతుంది.
- ♦ .అకస్మాత్తుగా ఓ వేడుకకి వెళ్లాలి. చర్మమేమో నిర్జీవంగా మారింది. ఇలాంటప్పుడు తక్షణ మెరుపుని తెచ్చే చాక్లెట్ స్క్రాబ్ని ప్రయత్నించండి. మూడు చెంచాల చాక్లెట్ పొడిలో, చెంచా పచ్చి కొబ్బరి, కాస్త బాదం నూనె, కొంచెం నిమ్మరసం కలిపి... ఒంటికి రాసి రుద్దండి. తరవాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే భలేగా మెరిసిపోతుంది.
- ♦ .రెండు చెంచాల ఓట్లలో కాసిని పాలు, చెంచా ఆలివ్ నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ఓట్స్ మెత్తగా అయ్యే వరకూ అలాగే వదిలేసి... తర్వాత కొన్ని చుక్కల రోజ్వటర్ను కలపాలి. ఈ పేస్ట్ని ముఖానికి రాసి ఆరనివ్వాలి. ఆపై స్ట్రాబ్ చేస్తూ కడిగేస్తే సరి. చర్మం మృదువుగా మారి యౌవనంగా కనిపిస్తాం. □

# దోస ఆరోగ్యకరం



దోసకాయ రుచినే కాదు శరీరానికి కావాల్సిన పోషకాహారాన్ని పుష్కలంగా అందిస్తుంది. దీన్లో కొవ్వు శాతం చాలా తక్కువ. చర్మానికి మేలు చేసే విటమిన్ సి, కెఫియక్ యాసిడ్ లాంటివి ఎక్కువ. దీని తొక్కలో పీచు పదార్థంతోపాటు ఉండే సిలికా, మెగ్నీషియం, పొటాషియం... లాంటి ఖనిజలవణాలు కండరాలు, ఎముకలు, కణజాలాల అభివృద్ధికి మేలు చేస్తాయి. వంద గ్రాముల దోస గుజ్జులో 263గ్రా. కార్బోహైడ్రేట్స్, 1.67గ్రా, చక్కెరలు, 0.5గ్రా, పీచు పదార్థం, 0.11గ్రా. కొవ్వు 0.65 గ్రా. ప్రొటీన్‌తోపాటు చెప్పుకోదగ్గ మోతాదులో విటమిన్లు, ఐరన్, జింక్, కాల్షియం పోషకాలు ఉంటాయి.

తొక్క గుజ్జులో అధిక మోతాదులో ఎసెన్షియల్ ఆమె యాసిడ్స్ (డ్రెయోనిన్, ఆర్జినిన్, గ్లుటామిన్), ఫ్లేవనాయిడ్స్, కార్బాక్సిలిక్ యాసిడ్లు, సిట్రలిన్ ఉంటాయి. కూరగా వండుతారో, చట్నీ చేస్తారో లేదంటే పప్పులో, సాంబారులో కలిపి వినియోగిస్తారో మీ ఇష్టం, కానీ ఆహారంలో దోసని భాగం చేసుకోవాలంటున్నారు. పోషకాహార నిపుణులు. □

# అందరి క్షేమం కోసం..

'అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడు చున్నది. ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధివాక్యమును, మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మవలననే విశ్వాసమును, మరియొకనికి అద్భుతకార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి భాషల అర్థము చెప్పుశక్తియు అనుగ్రహింపబడియున్నవి.



అయినను వీటినన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచియిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు' (1 కొరింథీ 12:7-11). ఒక సంఘంలో కాని, చర్చిలో కాని విశ్వాసులు అనేవారంతా క్రీస్తు అనే ఒక్క శరీరంలో అవయవలమై ఉన్నాము. సంఘానికి ప్రభువు శిరస్సుగా ఉన్నాడు. మనమంతా ఆయనలో జతకట్టిబడి ఉన్నాం. కాబట్టి మనకు దేవుడు ఏ పరిచర్యవరాన్ని ఇచ్చాడో ఆ వరం బట్టి దేవుడికి మహిమకరంగాను, తోటివిశ్వాసులకు ఆత్మీయక్షేమకరంగా ఉపయోగపడాలి. సంఘంలో సమస్యలతో బాధపడేవారు, అనారోగ్యసమస్యలు, ఇతరులకు చెప్పుకోలేని సమస్యలతో బాధపడేవారు ఎందరో ఉంటారు. అందరి అవసరాలను చూడాల్సిన బాధ్యత ఒక్క సేవకుడి, సేవకురాలి బాధ్యతమాత్రమే కాదు. చర్చికి వెళ్లే అందరి బాధ్యత. దేవుడు ప్రతివారికీ ఏదో ఒక వరాన్ని, తలాంతును ఇచ్చాడు. ఆ వరాన్ని బట్టి సంఘ క్షేమం కోసం, తోటివిశ్వాసులు ఆత్మయంగా బలపడేందుకు దోహదపడాలి. దేవుడికి సంపూర్ణంగా విధేయతను చూపిస్తూ, అన్నింట్లో దేవుడికి మహిమకరంగా జీవించాలి. దేవుడు మనకిచ్చిన వరాలను బట్టి గర్వించకుండా, అది సంఘక్షేమం కోసం వినియోగించాలి. నేటి దినాల్లో చాలామంది విశ్వాసులు స్వార్థప్రియులుగా జీవిస్తున్నారు. నేను, నా కుటుంబం బాగుంటే చాలు అనుకుంటారు. మనం ఇతరులకు ఆశీర్వదకరంగా ఉండాలి. ఇతరులు మన వలన మేలు పొందేవారుగా మనం ఉండాలి. యేసుప్రభువు కూడా తాను జీవించిన కాలంలో ప్రతివారికీ మేలు చేసాడు. చివరికి సిలువలో మరణించే సమయంలో కూడా 'తండ్రీ! వీరిని క్షమించమని' వేడుకున్నాడు. కీడుకు ప్రతికీడు చేయలేదు, కానీ క్షమించమని కోరాడు. మేలు చేయడం, ప్రేమించడం, మంచి అనేది దేవుడి స్వభావం. ఆయనలా మనం కూడా అందరికీ మేలు చేద్దాం. కీడు చేసేవారి గురించి దేవుడు క్షమించాలని వేడుకుందాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పిల్లల బాక్సులో పోషకాలు

**పిల్లల స్కూళ్లు తెరిచారు. ఇక, రోజూ.. వారికి లంచ్ బాక్స్‌లో ఏం పెట్టాలా అనే ఆలోచనే తల్లులది. ఇంట్లో అమ్మ తినిపిస్తేనే సరిగా తినని చిన్నారురలు. బడిలో ఇష్టంగా తినేలా చేయడమంటే మాటలేం కాదు. పోషకాలు అందేలా.. ఆ రుచుల్ని వారు మెచ్చేలా ఈ రెసిపీలు ప్రయత్నించి చూడండి.**

## లిటిల్ మిల్లెట్ డంప్లింగ్ ..

**కావలసినవి.** సామలు ముప్పావు కప్పు, పెసరపప్పు పావు కప్పు నీళ్లు సరిపడ, బాదం పలుకులు మూడు టేబుల్ స్పూన్లు, ఉప్పు: తగినంత, పసుపు: చిటికెడు పచ్చిమిర్చి నాలుగు, నూనె రెండు టీ స్పూన్లు,

**తాలింపు కోసం:** సెనగపప్పు, మినపప్పు రెండు టీ స్పూన్ల చొప్పున, జీలకర్ర, ఆవాలు అరచెంచా చొప్పున, కరివేపాకు రెబ్బ



తయారీ, సామలు, పెసరపప్పుల్ని విడివిడిగా పది నిమిషాలు నానబెట్టుకోండి. తర్వాత వాటిని శుభ్రంగా కడిగి నీళ్లు పారబోసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలీని పొయ్యి మీద నూనె వేసి వేడి చేయాలి. తాలింపు గింజల్ని వేసి ఆవాలు చిటపటలాడుతున్నప్పుడు పెసరపప్పు, సామల్ని కూడా వేసి వేయించాలి. రెండు నిమిషాలాగి బాదం పప్పు ఆపై ఉప్పు, పసుపు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి కూడా చేర్చి మరికొద్ది సేపు మగ్గనివ్వాలి. ఆదయ్యాక రెండు కప్పుల నీళ్లు పోసి మరో 18 నిమిషాలు ఉడికించాలి. ఆపై పొయ్యిని సిమ్లో కాసేపు ఉంచాక దింపేయాలి. ఈ మిశ్రమం వేడి తగ్గాక... కొద్ది కొద్దిగా మిశ్రమాన్ని తీసుకుని మనకు నచ్చిన ఆకృతుల్లో డంప్లింగ్స్ చేసుకోవచ్చు. వీటిని ఇడ్లీ పాత్రలో... పెట్టి ఆవిరి మీద ఉడికిస్తే చాలు, రుచికి రుచి ఆరోగ్యం.

## మునగాకు ఎగ్‌రోల్...

**కావలసినవి:** గుడ్లు నాలుగు, మునగాకులు కప్పు, ఆల్ పర్పస్ ఫ్లోర్ (మైదా) టేబుల్ సూట్ ఉప్పు రుచికి సరిపోతుంది, మిరియాల పొడి అరటీ స్పూను, పచ్చిమిర్చి రెండు (సన్నగా తరిగినవి), చీజ్ పావు కప్పు నూనె, తగినంత



**తయారీ:** మందపాటి గిన్నెను పొయ్యి మీద నూనె పెట్టి వేడి చేయాలి. దాంట్లో మునగాకులు వేసి ఒక నిమిషం మగ్గనిచ్చి ఉప్పు చల్లాలి. ఆకుల్లో తేమంతా ఆవిరైపోయే వ ఉంచి తర్వాత స్టౌ ఆపేయాలి. మరో గిన్నెలోకి మైదా, పచ్చిమిర్చి, గుడ్లు, ఉప్పు, మిరియాలతో బాగా కలిపి పక్కన పెట్టాలి. ఇప్పుడు స్టౌ ఆన్ చేసి పెనం వేడెక్కాక గుడ్డు మిశ్రమం ఆమ్లెట్ వేసుకోవాలి. పైన మగ్గించి పక్కన పెట్టుకున్న మునగాకుల్ని చల్లి... దాని మీద చీజ్ తురిమి వేయాలి. పెనాన్ని అల్యూమినియం ఫాయిల్‌తో కప్పి... రోల్ బాగా కాలేదాకా ఉన్నా కనీసం పది నిమిషాల సమయమైనా పడుతుంది. తర్వాత దీన్ని తీసి రోల్ చేసుకోగా కత్తిరించి లంచ్ బాక్స్‌లో పెడితే సరి. దీన్ని మామిడి పండు స్మూథీతో కలిపి తింటే భలేగా ఉంటుంది. పిల్లలూ ఇష్టపడతారు. మునగలోని క్యాల్షియం ఎముకల బలానికి తోడ్పడితే, గుడ్డుల విటమిన్ ఎ, సిలు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి.

## చనా పులావ్‌చనా పులావ్ ..



**కావలసినవి:** బాస్మతీ బియ్యం కప్పు, తెల్ల సెనగలు కప్పు, ఉల్లిపాయ ఒకటి, అల్లం వెల్లుల్లి పేస్ట్ చెంచా, పచ్చిమిర్చి రెండు, నిమ్మరసం టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు కొద్దిగా, ఉప్పు తగినంతగా, నెయ్యి రెండు టేబుల్ స్పూన్లు, దాల్చిన చెక్క చిన్న ముక్క, జీలకర్ర పావుచెంచా, లవంగాలు రెండు, యాలకులు రెండు, బిర్యానీ ఆకు ఒకటి, అనాస పువ్వు ఒకటి

**తయారీ:** కొమ్ము సెనగల్ని రాత్రంతా నానబెట్టాలి. బాస్మతీ బియ్యాన్ని ఉడికించే పదినిమిషాల ముందు నానబెడితే సరిపోతుంది. ముందుగా ఉల్లిపాయ, పచ్చిమిర్చి నిలువుగా కోసి పెట్టుకోవాలి. అడుగు మందంగా ఉన్న పాత్ర తీసుకుని పొయ్యి మీద పెట్టి వేడి చేసి నెయ్యి వేసుకోవాలి. తర్వాత లవంగాలు, యాలకులు, బిర్యానీ ఆకు, అనాస పువ్వు, దాల్చిన ముక్క జీలకర్ర కూడా చేర్చి వేగనివ్వాలి. అదయ్యాక ఉల్లిపాయలు, పచ్చిమిర్చి రంగు మారే వరకూ వేయించాలి. ఆపై అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా వేసి పచ్చి వాసన పోయే వరకూ ఉంచాలి. ఇప్పుడు నీటిని వార్చి బియ్యం, సెనగలు, ఉప్పు వేసి రెండు నిమిషాలు మగ్గనిచ్చి రెండు కప్పుల నీళ్లు పోయాలి. అందులో కాస్త నిమ్మరసం కూడా చేర్చాలి. దీన్ని సన్నటి మంట మీద ఉంచి ఉడిస్తే...సరి. చివరగా కొత్తిమీర తరుగు చల్లితే చనా పులావ్ రెడీ. దీన్ని బాక్సులో పెడితే పిల్లలు ఇష్టంగా తింటారు. ఇది హై ప్రొటీన్ ఆహారం కాబట్టి రోజంతా చురుగ్గానూ ఉంటారు.

## మష్రూమ్ పాస్తా...

**కావలసినవి:** మష్రూమ్స్, పాస్తా ఒక్కో కప్పు చొప్పున, మైదా, వెన్న టేబుల్ స్పూన్ చొప్పున, వెల్లుల్లి రెబ్బలు రెండు, ఉల్లిపాయ ఒకటి, పాలు కప్పు, చీజ్ పావు కప్పు, మిరియాల పొడి టీస్పూన్, ఉప్పు తగినంత, కొత్తిమీర తరుగు కొద్దిగా



**తయారీ:** ముందుగా పాస్తాను ఉడకబెట్టి పక్కన పెట్టుకోవాలి. పాన్‌లోని వెన్న వేడయ్యాక తరిగిపో వెల్లుల్లి, మష్రూమ్ ముక్కలు వేసి మగ్గనివ్వాలి. తర్వాత పాలుపోసి ఐదు నిమిషాలపాటు ఉడకనివ్వాలి. ఈ మిశ్రమం ఉడికి దగ్గరపడుతుండగా తరిగిన చీజ్, మిరియాల పొడి, ఉప్పు, ఉడకబెట్టిన పాస్తా కూడా వేసి మరోసారి కలపాలి. చివరగా కాస్త కొత్తిమీర చల్లుకుంటే. వేడివేడి క్రీమీ మష్రూమ్ పాస్తా రెడీ పాస్తా, పుట్టగొడుగుల్లో ప్రొటీన్‌తో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇందులోని విటమిన్, ఫోలెట్... పిల్లల ఎదుగుదలకు కీలకంగా ఉపయోగపడతాయి.

## పనీర్ టిక్కా...

**కావలసినవి:** పనీర్ తురుము కప్పు, బంగాళాదుంప ఒకటి (పెద్దది), ఉల్లిపాయ ఒకటి, పచ్చిమిర్చి రెండు, క్యారెట్ తురుము టేబుల్ స్పూన్, కొత్తిమీర తురుము కొద్దిగా, కారం టీస్పూన్, గరం మసాలా అర టీస్పూన్, ఆమ్చూర్ అర టీస్పూన్, అల్లం అంగుళం ముక్క, ఉప్పుతగినంత, మిరియాల పొడి పావు టీస్పూన్, కార్న్ ఫ్లోర్ అర కప్పు, మైదా రెండు టేబుల్ స్పూన్లు, బ్రెడ్ క్రాంబ్స్ అర కప్పు, నూనె వేయించడానికి సరిపడా, వాము కొద్దిగా,



**తయారీ:** గిన్నెలో పన్నీర్ తురుము, ఉడికించి మెదిపిన బంగాళాదుంప ముద్ద, సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్, కొత్తిమీర తురుము, కారం, గరం మసాలా, ఆమూర్ పొడి, అల్లం తురుము, ఉప్పు, టేబుల్ స్పూన్ కార్న్ ఫ్లోర్ వేసి బాగా నీళ్లు పోయకుండా. ముద్దలా చేయాలి. స్టవ్ మీద కడాయి పెట్టి సరిపడా నూనె పోసి, వేడి చేయాలి. ఒక గిన్నెలో మైదా, కార్న్ ఫ్లోర్, వాము, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి వేసి తగినన్ని నీళ్లు పోసి జారుగా కలపాలి. పనీర్ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేత్తో టిక్కాల్లా ఒత్తుకుని ముందుగా మైదా మిశ్రమంలో ముంచి, బ్రెడ్ క్రాంబ్స్ దొర్లించాలి. వీటిని దోరగా కాల్చుకుంటే వేడివేడి పనీర్ టిక్కాలు సిద్ధం. □

## చెలి చిట్కాలు

- ★ పిల్లలు భరించ లేనంత అల్లరిచేస్తే చికాకు కలిగిస్తే వారిని తిట్టికొట్టి అణచి వేయకుండా వారి ప్రవర్తనకు కారణాలు తెలుసుకోవాలి.
- ★ ఇంట్లో శుభకార్యాలు జరిగేటప్పుడు ముందురోజు పిల్లలను ఎక్కువ సేపు మేలుకోనీయ రాదు. ఎందువలనంటే అలసటవచ్చి మర్నాడు వారి ప్రవరనతనలో మార్పు వస్తుంది.,
- ★ ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలుంటే విడివిడిగా వారితో తల్లితండ్రులు కొంతసేపు గడపాలి. వారి మధ్య పోట్లాటలు లేకుండా బుజ్జగించడం అలవాటు చేసుకోవాలి. □

# మోహన్ బాబు 'కన్నప్ప' లుక్ రిలీజ్



అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అన్ని అప్ డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పాయి. ఈ క్రమంలోనే టాలీవుడ్ దిగ్గజం మోహన్ బాబు 50 ఏళ్ల నట ప్రస్థానంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కన్నప్ప నుంచి మంచు మోహన్ బాబు లుక్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ద్వారా కన్నప్ప సినిమాలో మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు కనిపించనున్నారని స్పష్టం చేశారు. తాజాగా వదిలిన పోస్టర్‌లో.. మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు గంభీరమైన లుక్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వదిలిన పోస్టర్స్, టీజర్ మూవీపై అంచనాలు పెంచగా, తాజాగా వదిలిన మోహన్ బాబు పోస్టర్ బజ్ క్రియేట్ చేసింది. సినిమాలో ఈ క్యారెక్టర్ ఏ రేంజ్‌లో ఉండనుందా? అనే క్యూరియాసిటీ నెలకొల్పింది. కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుందని, భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించబోతున్నామని ఇప్పటికే మోహన్ బాబు చెప్పడం.. అందుకు తగ్గట్టుగా కొత్త పోస్టర్స్ వదులుతుండటం కన్నప్పపై ఓ రేంజ్ అంచనాలు క్రియేట్ చేస్తోంది. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం అని మోహన్ బాబు అన్నారు. ఈ సినిమాలో మోహన్ బాబు మనవడు, మంచు విష్ణు తనయుడు అవ్రామ్ సినీ ఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు కన్నప్ప సినిమాపై బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యారు మేకర్స్. మోహన్ బాబు నటిస్తూ నిర్మిస్తున్న ఈసినిమాపై జనాల్లో చర్చలు నడుస్తున్నాయి. ఈ మూవీ టాలీవుడ్‌లో ఓ మైలురాయి అవుతుందని చెప్పుకుంటున్నారు.

# 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్

సంచనాలకు కేరాఫ్‌గా మారిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీబడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈసినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. గేమ్ చేంజర్‌ను ఎస్వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. పక్కా ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌కు నెక్ట్స్ రేంజ్‌లో సినిమా ఉండేలా డైరెక్టర్ శంకర్ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా గేమ్ చేంజర్ మరో సెన్సేషన్ క్రియేట్ చేయటానికి సిద్ధమైంది. ఇండియన్ సినీ హిస్టరీలో ఇప్పటి వరకు మరే సినిమా చేయని అద్భుతాన్ని ఆవిష్కరించనుంది. డిసెంబర్ 21న అమెరికాలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా జరగనుంది. కర్టిస్ కల్‌వెల్ సెంటర్, 4999నామన్ ఫారెస్ట్, గార్‌లాండ్ టి.ఎక్స్ 75040 ఈ ముందస్తువేడుకి వేదిక కానుండటం విశేషం. చిత్ర యూనిట్‌తో పాటు ప్రముఖులందరూ ఈ వేడుకకి హాజరుకాబోతున్నారు. సినిమాపై అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్న క్రమంలో ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో ఇంత భారీగా జరగనున్న వేడుక అందరిలోనూ ఎగ్జయిట్‌మెంట్‌ను ఎంతగానో పెంచుతోంది. ఛరిష్మా డ్రీమ్స్‌పై ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్‌గా ఇండస్ట్రీ, యు.ఎస్ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిటర్ సర్కిల్‌లో, ఎంట్రప్రెన్యూరర్‌గా బిజినెస్ సర్కిల్‌లో గుర్తింపు సంపాదించుకున్న రాజేష్, యు.ఎస్‌లో ఓ తెలుగు సినిమాకు ఇప్పటి వరకు జరగలేదు..జరగబోదు అనేంత భారీ స్థాయిలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నారు. రామ్ చరణ్‌పై అభిమానంతో రాజేష్ కల్లెపల్లి ఇంత పెద్ద ఈవెంట్‌ను చేయనుండటం అనేది ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సందర్భంగా ఛరిష్మా డ్రీమ్స్ ప్రొడ్యూసర్, యు.ఎస్ ఎగ్జిబిటర్ రాజేష్ కల్లెపల్లి మాట్లాడుతూ తెలుగు సినిమాల్లోనే కాదు, ఇండియన్ సినీ ఇండస్ట్రీలోనే ఇప్పటి వరకు యు.ఎస్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించలేదు. తొలిసారి గేమ్ చేంజర్ సినిమా కోసం భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను అమెరికాలో చేయబోతున్నందుకు ఆనందంగా ఉంది. ఈవెంట్‌ను సక్సెస్‌ఫుల్‌గా చేయటానికి ఇప్పటి నుంచే ప్లానింగ్ చేస్తున్నాం. ఈ అవకాశాన్ని ఇచ్చిన అందరికీ నా యొక్క ధన్యవాదాలు అన్నారు.



# నాగ చైతన్యకు తండేల్ టీం బర్త్ డే విషెస్

యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ ఫిల్మ్ తండేల్ హ్యూజ్ బజ్ సృష్టిస్తోంది. ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి విడుదలైన తర్వాత ఎక్సయిట్మెంట్ నెక్స్ట్ లెవల్‌కి చేరుకుంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ ట్రాక్ మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో నిలిచి, ఇన్సంట్ హిట్ అయింది. నాగ చైతన్య, సాయి పల్లవి జోడిగా కనిపించిన బుజ్జి తల్లి మెలోడిక్ మాస్టర్ ఫీస్‌గా నిలిచి, సినిమా మ్యూజికల్ జర్నీకి చార్ట్‌బస్టర్ టోన్‌ని సెట్ చేసింది. నాగ చైతన్య పుట్టినరోజు జరుపుకుంటున్నారు. నాగ చైతన్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, తండేల్ మేకర్స్ పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. చేతిలో బరువైన యాంకర్‌ను పట్టుకుని, వర్షపు తుఫాను మధ్య ఓడపై నాగ చైతన్య నిలబడి కనిపించారు, అతని ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, పవర్ ఫుల్ ప్రజెన్స్ దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుంది. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా నిలవనుంది.

నాగ చైతన్య పొడవాటి జుట్టు, మ్యాసీగడ్డంతో రగ్గడ్ అవతార్‌లో కనిపించారు. తన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అభిమానులను ఆకట్టుకోవడం ఖాయం. నాగ చైతన్య తండేల్ రాజు పాత్రను పోషించిన విధానం ఇండియన్‌సినిమాలో చిరకాలం గుర్తుండిపోతుంది. అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మించిన ఈ చిత్రాన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో రూపొందించారు. షామ్‌దత్ డీవోపీ కాగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీనాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్.



# ఐఎఫ్ఎఫ్ఐలో రానా దగ్గుబాటి షో


ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్‌లతో రానా దగ్గుబాటి షో భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాలు స్ట్రీం అయ్యాయి. గోవా నవంబర్21, 2024 భారత దేశంలో మోస్ట్ సెలబ్రేటెడ్ ఎంటర్టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో, నవంబర్ 21న ప్రతిష్టాత్మకమైన 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో తన మొట్ట మొదటి సెలబ్రిటీ చాట్ షో, రానా దగ్గుబాటి షో వరల్డ్ ప్రీమియర్‌ను నిర్వహించింది. నాని, తేజ సజ్జా పాల్గొన్న అన్‌స్క్రిప్ట్ తెలుగు ఒరిజినల్ సిరీస్ మొదటి ఎపిసోడ్ సజ్జా, ప్రియాంక అరుల్మోహన్ ప్రత్యేక స్క్రీనింగ్‌లో ఆడిటోరియంలో హాజరైన ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణను పొందారు. స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, హోస్ట్ చేసిన ఈ షోలో నాని, దుల్కర్ సల్మాన్, నాగ చైతన్య అక్కినేని, ఎస్.ఎస్.రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ, రిషబ్ శెట్టి, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీలీల వంటి అతిధులు మెస్మరైజ్ చేశారు. రానా దగ్గుబాటి షో ప్రత్యేకంగా ప్రైమ్ వీడియోలో నవంబర్ 23 నుండి భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా 240 కంటే ఎక్కువ దేశాలు ప్రదర్శించబడుతుంది. ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్‌లు అలరిస్తాయి. వరల్డ్ ప్రీమియర్‌కు 250 మందికి పైగా సినీ ప్రముఖులు హాజరయ్యారు. స్ర్కీనింగ్‌లో రానా దగ్గుబాటితో పాటుసోనాల్ కబీ, డైరెక్టర్ హెడ్ మార్కెటింగ్, ప్రైమ్ వీడియో, ఇండియా, శ్రీమతి. శిల్పా రావు తెనుగుల డైరెక్టర్(ఫిల్మ్స్), ఎంటర్‌టైన్‌మెంట్ సొసైటీ ఆఫ్ మినిస్ట్రీఆఫ్‌ఐఅండ్‌బి, శ్రీమతి తరుణ్ తల్రేజా, జిఎం-ఎన్‌ఎఫ్‌డిసివద్ద ఉత్పత్తి అండ్ పంపిణి మంత్రిత్వ తదితరులు. ది రానా దగ్గుబాటి షో యొక్క మొదటి ఎపిసోడ్‌ను ప్రీమియర్ చేయడంతో పాటు క్రియేటర్, హోస్ట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటితో ఎంటర్ టైనింగ్ ఇంటరాక్షన్, ప్రైమ్ వీడియో అన్‌స్క్రిప్ట్ తెలుగు ఒరిజినల్ సిరీస్ ప్రతిష్టాత్మక ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను అందుకుంది. ప్రైమ్ వీడియోలో






# 'హరికథ' ట్రైలర్ విడుదల

సరికొత్త కంటెంట్‌ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్‌కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ హరికథ అనే మరో సరికొత్త వెబ్ సిరీస్‌ను తీసుకొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్‌గా ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్‌నిర్మిస్తున్నారు. మ్యాగీ హరికథ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డిసెంబర్ 13 నుంచి హరికథ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. హరికథ సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ధర్మం నశించి, అధర్మం పెరిగినప్పుడు తాను మళ్లీ పుడతానని, ధర్మాన్ని స్థాపిస్తానని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు..పరశురాముడు, నరసింహుడు, వామనమూర్తి..ఇలా శ్రీవిష్ణు అవతారాల రూపంలో ఊరిలో నేరస్తులను శిక్షిస్తుంటాడో అపరిచిత వ్యక్తి. ఆ వ్యక్తి ఎవరు?, ఈ హత్యలు ఎందుకు చేస్తున్నాడు? అనే కోణంలో పోలీసుల ఇన్వెస్టిగేషన్ మొదలవుతుంది. ఈ విచారణలో పోలీస్ ఆఫీసర్‌కు ఎదురైన ఘటనలు ఏంటి? అనేది ఆసక్తికరంగా ట్రైలర్‌లో చూపించారు. నాటకాల్లో దేవుడి పాత్రలు పోషించే నటుడిగా రాజేంద్రప్రసాద్ కనిపించగా, పోలీస్ ఆఫీసర్‌గాశ్రీరామ్ నటించారు. మైథాలజీ టచ్‌తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా సాగిన హరికథ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. నటీనటులు: దివి, పూజిత పొన్నాడ, రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు.



# 'ఎర్రచీర- ది బిగినింగ్' తొలి తొలి ముద్దు సాంగ్ రిలీజ్

బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాలయ ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఎర్రచీర ది బిగినింగ్. ఈ సినిమాలో నటుడురాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. ఎర్రచీర ది బిగినింగ్ మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. డిసెంబర్ 20న ఎర్రచీర ది బిగినింగ్ తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సినిమా నుంచి తొలి తొలి ముద్దు సాంగ్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శక నిర్మాత,నటుడు సుమన్ బాబు మాట్లాడుతూ మా మూవీలోని తొలితొలి ముద్దు సాంగ్ రిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా వచ్చిన వీర శంకర్‌కి థ్యాంక్స్. ఎర్రచీర ది బిగినింగ్‌సినిమా హారర్, మదర్ సెంటిమెంట్, యాక్షన్‌తో ఉంటుంది. ఇలాంటి సీరియస్ సబ్జెక్ట్‌లో ఒక మంచి రొమాంటిక్ సాంగ్ రూపొందించాలని అనుకున్నాం. భార్య భర్తల మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ ఇది. ముద్దు అనే పదంతో పాటఉండాలని అనుకున్నాం. మా ఆలోచనకు తగినట్లే జయసూర్య మంచి లిరిక్స్ ఇచ్చారు. అలాగే ప్రమోద్ ఆకట్టుకునేలా కంపోజ్ చేశారు. ఈ పాటలో సెట్ వర్క్ ఆకర్షణగా నిలుస్తుంది. 3 రోజులు ఈ పాట చిత్రీకరించాం. మేము అనుకున్నట్లే బాగా వచ్చింది. మా ఎర్రచీర ది బిగినింగ్ సినిమాను డిసెంబర్ 20న రిలీజ్ చేయబోతున్నాం. డిసెంబ్ 15వ తేదీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తాం. తొలి తొలి ముద్దు సాంగ్ రీల్స్, షార్ట్ చేసి మాకు పంపిస్తే ది బెస్ట్ అనిపించిన వాటికి ఫస్ట్ ప్రైజ్ కింద లక్ష రూపాయలు, సెకండ్ ప్రైజ్‌గా యాభై వేలు, థర్డ్ ప్రైజ్ గా పాతిక వేలు బహుమతిగా అందిస్తాం అన్నారు. అతిథిగా వచ్చిన దర్శకుడు వీరశంకర్ మాట్లాడుతూ "ఎర్రచీర ది బిగినింగ్" సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లేందుకు సుమన్ బాబు తన శక్తిమేరకు కృషిచేస్తున్నారు. సినిమా మీద ప్యాషన్ ఉన్న ఇలాంటి వాళ్లు ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలి. మనమంతా వీరికి సపోర్ట్ చేయాలి. రెండేళ్లుగా ఈ సినిమా కోసం సుమన్ బాబు కష్టపడుతున్నాడు. ఇటీవల సోషల్ మీడియాలో ఎర్రచీర ట్రెండ్ అవుతోంది. యాక్షన్, మదర్ సెంటిమెంట్, హారర్, ఇవన్నీ ఒక కథలో కలిపి చేయడం అరుదైన ప్రయత్నం. ఇది ఇంతే ఫ్రెష్‌గా డిసెంబర్ 20న థియేటర్స్‌లోకి రావాలి. ప్రేక్షకాదరణ పొందాలని కోరుకుంటున్నా అన్నారు. సంగీత దర్శకుడు ప్రమోద్ మాట్లాడుతూ సుమన్ నాకు చాలా కాలంగా తెలుసు. ఆయనకు మంచి మ్యూజిక్ టేస్ట్ ఉంది. ప్రమోద్, ముద్దుపదం హైలైట్ చేస్తూ రొమాంటిక్ సాంగ్ చేయాలని నన్ను అడిగారు. మేమంతా పాట ఎలా ఉండాలో డిస్కస్ చేసుకుని రూపకల్పన చేశాం. హీరో హీరోయిన్స్ పాటలో బాగా పర్ ఫార్మ్ చేశారు. ఈ సాంగ్ మూవీకి ఒక హైలైట్‌గా నిలుస్తుంది అన్నారు. లిరిక్ రైటర్ జయ సూర్య మాట్లాడుతూ, తొలి తొలి ముద్దు పాట కాన్సెప్ట్ సుమన్ గారు ఇచ్చిందే. ఆయన ఇలా ఉండాలి పాట అని సజెషన్ ఇచ్చారు. ప్రమోద్ కంపోజిషన్, లిరిక్స్ బాగా కుదిరాయి. అంజనా సౌమ్య, హేమచంద్ర అంతే బాగా పాడారు. ఎర్రచీర ది బిగినింగ్ సినిమాను ప్రేక్షకుల దగ్గరకు చేర్చేందుకు సుమన్‌బాబు చేస్తున్న కృషికి అభినందనలు అన్నారు. హీరోయిన్ కారుణ్య చౌదరి మట్లాడుతూ, తొలితొలి ముద్దు పాట మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. మా మూవీలో ఈసాంగ్ ఆకర్షణగా నిలుస్తుంది. ప్రమోద్‌పాటను బాగాకంపోజ్‌చేశారు. సినిమాలో ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ముఖ్యంగా కథలో మదర్ సెంటిమెంట్ ఆకట్టుకుంటుంది.



# డిసెంబరులో 'విరూపాక్ష' షూటింగ్

ప్రతిష్టాత్మక, భారీ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థ మరో భారీ ప్రాజెక్ట్‌ను, ఆసక్తికరమైన చిత్రాన్ని నిర్మిస్తున్నట్లుగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని మరో ప్రముఖ నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో నిర్మాణం చేస్తుంది ఎస్వీసీసీ సంస్థ. ఈ సంస్థలు సంయుక్తంగా గత ఏడాది సాయి దుర్గా తేజ్, సంయుక్త మీనన్‌లతో కార్తీక్ దండు దర్శకత్వంలో బ్లాక్‌బస్టర్ మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు విరూపాక్ష చిత్రంతో దర్శకుడిగా తన ప్రతిభను చాటి చెప్పిన కార్తీక్ దండు దర్శకత్వంలోనే ఈ తాజా చిత్రాన్ని భారీ చిత్రాల మేకర్ ప్రముఖ బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ కూడా వన్ ఆఫ్ ద ప్రొడ్యూసర్‌గా ఉండటం ఈ సినిమాకు మరో ఆకర్షణ. కాగా ఈ చిత్రంలో వైవిధ్యమైన చిత్రాలతో ప్రామిసింగ్ కథా నాయకుడిగా పేరున్న యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య హీరోగా నటిస్తున్నారు. శనివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా, ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఒక అద్భుతమైన కన్ను ప్రతీకతో పాటు, రాక్ క్లైంబింగ్ టూల్స్‌తో ఓ పర్వతంపై నిలబడి ఉన్న నాగ చైతన్య కనిపించారు. ఇది ప్రేక్షకులలో భారీ ఆసక్తిని రేకెత్తించింది. విది24 అనే వర్కింగ్ టైటిల్‌తో, ఈ చిత్రం డిసెంబరులో షూటింగ్ ప్రారంభించుకోనుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత ప్రొడక్షన్ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కార్తీక్ దండు ఈ ప్రాజెక్ట్ కోసం అత్యుత్తమ సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకున్నారు. ప్రత్యేకంగా, ఈ చిత్రానికి అధిక స్థాయిలో దిబి వర్క్ ఉండనుంది. ఇది ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ అనుభూతిని అందించేందుకు సహాయపడుతుంది. శ్యామ్ దత్ ఐఎస్‌సి సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్‌కు బాధ్యతలు స్వీకరించగా, విరూపాక్ష చిత్రానికి అద్భుతమైన సెట్స్ రూపొందించిన ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర కూడా ఈ చిత్రంలో భాగమవుతున్నారు. కాంతారా మరియు విరూపాక్ష సినిమాలతో ఆకట్టుకున్న అజనీష్ లోక్‌నాథ్ ఈ థ్రిల్లర్‌కు సంగీతం అందించనున్నారు. చిత్రంలో నటీనటుల వివరాలు, ఇతర సమాచారం త్వరలో ప్రకటించనున్నారు.





శనివారం ఫారెస్ట్ సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి పరుస్తాం

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త:** తెలంగాణ ఊటీగా పేరొందిన అనంతగిరిని అన్ని విధాలుగా పర్యాటకంగా అభివృద్ధి పరుస్తామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం అనంతగిరి అటవీ ప్రాంతంలో, అనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్క్ శంకుస్థాపన, భూమి పూజ చేసి, రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి ఈ ప్రాంతవాసులకు ప్రసాదించిన ప్రకృతి సంపద అని కొనియాడారు. ప్రకృతి సంపదకు భంగం వాటిల్లకుండా ఎకో టూరిజంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతగిరిని రూ.300 కోట్లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి రెండు విదేశీ కంపెనీలు ఇచ్చిన ప్రెజెంటేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను చూశామని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతగిరిలో అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనంతగిరి గుట్టపై మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని భావించిందని, దానివల్ల ఇక్కడ పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతాయనే ఉద్దేశంతో మెడికల్ కాలేజీని వికారాబాద్ పట్టణ సమీపంలో మేకల గండిలో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (చార్మినార్ సర్కిల్) ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అటవీశాఖ అధికారులు అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## ఉద్యోగుల ఆరోగ్యంపట్ల ప్రభుత్వం ప్రత్యేకదృష్టి: మంత్రి సీతక్క

**ములుగు, నవంబరు 23 ప్రభాతవార్త:** సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం, ఉద్యోగుల ఆరోగ్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్తంగా జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు, మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ అక్కేశ్వర్ రావు గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యధిక స్థాయి లో క్షేత్ర స్థాయి ఉద్యోగులు ఉన్న మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా భాద్యతలు నిర్వర్తించడం నాకు ఎంతో సంతోషకరమన్నారు. ఎన్నో ఏండ్ల నాటి నుండి పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరపున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్ మరియు ఇతర ప్రయోజనాలు అందించే ఉద్దేశ్యంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని త్వరలోనే అవి అమల్లోకి వస్తాయని అన్నారు. ఏ నిర్ణయాలు తీసుకున్నా ఉద్యోగుల ఆరోగ్యాన్ని మించిన అంశం మరేదీ లేదనే ఉద్దేశం తో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా ములుగు జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో మనకు తెలియదని, దాన్ని ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులనుండి బయటపడవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ అంగన్వాడీ టీచర్ ఆయాలకు ఈ పరీక్షలు ఉచితంగా అందించాలని ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టినారనీ, జిల్లాలో అన్ని మండలాల వారు లబ్ది పొందేలా ఈ కార్యక్రమం 2 రోజులపాటు నిర్వహిం చాలని నిర్ణయించడం జరిగిందని, రేపు ఐటిడిఏ గిరిజన భవన్, ఏటూర్ నాగారం లో ఆ సమీప మండలాల అంగన్వాడీ టీచర్లు,ఆయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు మాట్లాడుతూ సమాజంలో మా వంతు భాధ్యతగా ఈ ప్రమాదం నుండి మహిళలను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఈ ఫౌండేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తుందని అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎంతో కృషి చేస్తున్న మా అంగన్వాడీ టీచర్లు ఆయాలను ప్రత్యేకంగా గుర్తించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కె .శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ మా అంగన్వాడీ టీచర్లు ఆయాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తో మాతృ హృదయంతో స్పందించి ఇంతగొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రివర్యులు సీతక్క గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ దమ్మ శ్రీకాంత్, బీ హైసియా అధ్యక్షులు ప్రశాంత్ నందెల్లా, నిర్మాణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



శనివారం ఉచిత కేనర్ నిర్ధారణ పరీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి సీత్కక

## 29న పంచాయతీరాజ్ సంఘటన్ సదస్సు

**హైదరాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త:** రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్రస్థాయి సదస్సు ఈనెల 29న జరపుటకు నిర్ణయించామని ఆర్‌జిపిఆర్‌ఎస్ చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 25 మంది ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు. అఖిలభారత రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ నూతన చైర్మన్ హర్షవర్ధన్ సప్కాల్ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మంత్రులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## రోడ్లపై ఇంటింటి సర్వే పత్రాలు

### వివరణ ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్‌ను ఆదేశించిన బీసీ కమిషన్

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** రోడ్లపై ఇంటింటి దరఖాస్తులు పేరిట ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వార్తలు హల్ చేయడంతో.. వాటిపై తెలంగాణ బీసీ కమిషన్ దృష్టి సారించింది. స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ వెంటనే ఇందుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆ దరఖాస్తులు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, మేడ్చల్ మల్కాజ్ గిరికిచెందినవిగా అధికారులు చెప్పడంతో సమగ్రమైన రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు. జవహర్ నగర్ మున్సిపల్ కమి షనర్‌తోపాటు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌లను లేఖ ద్వారా ఆదేశించారు.సంబంధిత విషయాన్ని డీజీపీ దృష్టికి కూడా తీసుకెళ్లారు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్. మేడ్చల్ కలెక్టరు జరిగిన సంఘటనపై సమర్పించిన నివేదిక ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు నంబర్ 27కు సంబంధించిన సర్వే ఫారాలను సూపర్వైజర్ తన వాహనంలో తీసుకుని వెళుతుండగా కింద పడిపోయాయి. వీటిని గమనించిన జలమండలిసిబ్బంది వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వగా వారు ఆ ఫారములను అన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్వైజర్‌ను సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకున్నట్టు కలెక్టరు తన నివేదికలో పేర్కొన్నారు.



శనివారం షాద్‌నగర్‌లోని ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపి డికె అరుణ

## మత కల్లోలాలు సృష్టించేందుకు కుట్ర

### మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ షాద్‌నగర్ ఘటనపై ఆందోళన

**షాద్‌నగర్, నవంబరు 23 ప్రభాతవార్త :** హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్నాయని, కొందరు దుండగులు విగ్రహాలను ధ్వంసం చేసి వికృతానందం పొందుతున్నారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వివేకానంద కాలనీలో గల పురాతన శివాలయంలో శివలింగం అపహరణ, ఇతర విగ్రహాల ధ్వంసం ఘటనపై ఎంపీ తీవ్రంగా స్పందించారు. ఆలయాన్ని పరిశీలించిన ఎంపీ స్థానికులను ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలపై కుట్రపూరితంగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. జానంపేటదేవాలయంలో మాయమైన శివలింగం ఏమైంది, ఈకుట్ర ఎవరు చేశారు అనే కోణంలో పోలీసులు ఇంకా దర్యాప్తు చేయకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తంచేశారు. ఎంపీ డీకే అరుణ వెంట బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, చెట్ల వెంకటేష్, ఎంకనోళ్ల వెంకటేష్, కాసోజు శివ, ఆకుల ప్రదీప్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని తక్షణమే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 23 ప్రభాతవార్త:** మహిళలకు రిజర్వే షన్‌లు అమలు చేయకుండా ప్రధాని నరేంద్రమోదీ కుంటి సాకులతో మోసం చేస్తున్నారని పలువురు మహిళా నాయకురాళ్ళు అగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్‌ల కోసం ఇప్పటికే రెండు దశాబ్ధాలకు పైగా వేచిచూసిన మహిళలు ఇంకెంతకాలం ఎదురు చూడాలని వారు ప్రధానిని నిలదీశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన, నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్‌లు వెంటనే అమలుజేయాలని వారు డిమాండ్ చేశారు. భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) 22వ నిర్మాణ జాతీయ మహాసభల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ 'మహిళా రిజర్వేషన్ చట్టం– 2023'ను జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజనతో సంబంధం లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సదస్సులో నాయకురాళ్ళు ప్రసంగించారు. సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన అధ్యక్షత వహించగా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.రజని సదస్సును ప్రారంభించారు. సదస్సులో సమాఖ్య జాతీయ నాయకురాళ్ళు పశ్యపద్మ, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్‌పావని, సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, కార్యనిర్వాహక అధ్యక్షురాలు మండా సదాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎస్. ఛాయాదేవి తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సులో సమాఖ్య నాయకురాళ్ళు నళినిరెడ్డి, బండి జంగమ్మ, లతాదేవి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శైలజ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 23 ప్రభాతవార్త:** ఫుడ్ పాయిజన్‌తో తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థిని శైలజ కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు.కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో ఆహారం విషతుల్యం కారణంగా అస్వస్థతకు గురై ముగ్గురు విద్యార్థినులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. వారిలో ఇద్దరు విద్యార్థినులకు ఆరోగ్యం మెరుగుపడడంతో ఇప్పటికే ఇంటికి వెళ్ళిపోయారు. కానీ మరో విద్యార్థిని శైలజ ఆరోగ్యం ఇప్పటివరకు కుదుటపడకపోగా, తీవ్రమైన అనారోగ్యంతో పోరాడుతున్నారు వైద్యులు ఇప్పటికీ ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి నిర్ణయం ప్రకటించలేకపోతున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు కవిత ధైర్యం చెప్పారు.

**కొప్పుల ఈశ్వర్ పరామర్శ**

మాజీ మంత్రి, బీఆర్ఎస్‌నేత కొప్పుల ఈశ్వర్ కూడా ఆసుపత్రికి వచ్చి శైలజ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మా ట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గురుకుల రెసిడె న్షియల్ స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తే రేవంత్ సర్కార్ వాటిని తిరోగమనంలో పడేలా చేశాయని విమర్శించారు. శైలజ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సర్కార్ నిర్లక్ష్యం వల్లే ఇప్పటివరకు 42మంది విద్యార్థులు మృతి చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## డిజిటల్ అరెస్టు స్కామ్‌ను అడ్డుకొన్న చాంద్రాయణగుట్ట ఎస్‌బిఐ

**హైదరాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త :** డిజిటల్ అరెస్టు స్కామ్‌ను చాంద్రాయణగుట్ట స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు సకాలంలో అడ్డుకొని సీనియర్ సిటిజన్‌ను సైబర్ నేరగాళ్ళతో మోసపోకుండా కాపాడామని అంతే కాకుండా ఆయన డబ్బు రూ46లక్షలు కొల్లగొట్టకుండా చేశామని ఎస్‌బిఐ మార్కెటింగ్ ఎజిఎం జి రామకృష్ణ తెలిపారు. నవంబరు 22 పిఎస్‌యు రిటైర్డు ఉద్యోగి తన భార్యతతో బ్రాంచిని సందర్శించి ఆర్‌టిజిఎస్ ద్వారా రూ.46 లక్షలను బదిలి చేయడానికి ఒక చెక్కును కౌంటర్‌లో సమర్పించారు . సీనియర్ అసోసియేట్ బి ప్రవీణ్ వినియోగదారుడు అనిశ్చితి అభద్రతతో ఉం డటంతో ఏదో తప్పు మోసంకు వారు గురవు తున్నారని భావించి వెంటనే ఆ జంటను బ్రాంచ్ హెడ్ డా.శివకుమార్ వద్దకు, అక్కడి నుంచి ఎజిఎం వద్దకు తీసుకెళ్ళినారు.లావాదేవిలపై ఆరా తీశారు. వారు తమ బాధకరమైన అనుభవం బ్యాంకు అధికారులకు వివరించారు. సునీల్ గోయల్ అనే వ్యక్తి తన బృందంతో కలిసి తాము సిబిఐకి చెం దినవారమని వీడియో కాలర్‌లో చెప్పి మోసం చేశారనికెవైసి ఆధార్ ద్వారా ఆయన ను గుర్తించామని సదరు వ్యక్తి రూ.100 కోట్లు కుంభకోణం చేశారని ఆయన తెలిపారు. గత మూడు రోజులుగా కస్టమర్ అతని భార్యను వీడియో కాల్‌లో బందిగా ఉంచారు. భార్యభర్తలు ఎవరికి ఏం చెప్పకుండా చేయడానికి మా మనుషులు బయట వున్నారనివారిని బెదిరించారు. వారి ఫిక్స్‌డిపాజిట్‌లోని 46లక్షలు వెంటనే వారి ఖాతలో వేయకపోతే వారి కొడుకును అరెస్టుచేస్తామని బెదిరించారు. నిరాశతో ఖాతా దారుడు మరియు అతని బార్యతో నిధులను బదిలీచేయడానికి ఎస్‌బిఐకి వచ్చారు వారు ఆర్‌టిజిఎస్ ఫండ్ బదిలీ అభ్యర్థనను ఐసిఐసి ఐ బ్యాంక్ ఫుండ్లిక్ నగర్ ఔరంగాబాద్‌కు బదిలీ చేయాలనిసమర్పించడంతో బ్రాంచ్‌మేనేజర్‌కు అనుమానం వచ్చిదంపతులును విచారించారు దీనితో విషయం తెలిసింది.

కస్టమర్ పిల్లలను కూడా సంప్రదించారు. వెంటనే 1930కిఫోన్ చేసి సైబర్ క్రాం హెల్ప్‌కూడా తీసుకున్నారు. కస్టమర్‌పేరుతో ఏదైనా ఖాతా తెరిచి ఉంచారా అని కెనరా బ్యాంకులో కూడా సంప్రదించారు అక్కడ ఏ ఖాతా లేదు సైబర్ నేరగాళ్ళు చేసే కుట్రలకు ఎవ్వరుబలికావొద్దని వారు కోరారు.

## టిశాట్‌ను సందర్శించిన మహేష్ కుమార్ గౌడ్

### ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం ఉంటుందని హామీ



**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి (ఎమ్మెల్సీ) సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ శనివారం టిసాట్ (తెలంగాణ శాటిలైట్ స్కిల్ అండ్ అకడమిక్స్)ను సందర్శించారు. టి సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు మహేష్ కుమార్‌గౌడ్ టిసాట్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సీఈవోని అభినంధించారు. తొలిసారి టి సాట్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షులు కార్యాలయంలోని వివిధ విభాగాలను సీఈవోతో కలిసి పరిశీలించారు. టిసాట్ పనితీరుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా టిసాట్ నిలవాలని పీసీసీ ప్రెసిడెంట్ ఆకాంక్షించారు. ప్రభుత్వ పరంగా అవసరమై సహకారాన్ని అందించేందుకు సహకరి స్తానని మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. అనంతరం మహేష్‌కుమార్ గౌడ్‌ను సీఈవో వేణుగోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

## కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు, సిఎంకు సంబంధంలేదు

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 23,ప్రభాతవార్త:** కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు సిఎం రేవంత్‌రెడ్డికి ఎలాంటి సంబంధంలేదని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి ఒక ప్రకటనలో తెలిపారు. నేను స్వయంగా కొండారెడ్డిపల్లికి వెళ్లి రాత్రి అక్కడ బసచేసి విషయాలు గ్రామస్తులతో చర్చించానని ఆయన తెలిపారు. మాజీ సర్పంచ్ ఇంటికి రోడ్ లేకుండా చేసారని ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవం అని ఆయన అన్నారు. గ్రామస్తుల కోరికమేరకు ప్రభుత్వ స్థలంలో పశువుల ఆసుపత్రి నిర్మించారని ఆయన తెలిపారు.

ఆయన ఇంటికి దారి కూడా వదిలేశారని అయినా కూడా వివాదం లేపుతున్నారని కెటిఆర్ అదే ఆరోపణలు చేడయం విడ్డూరం అని ఆయన అన్నారు. కొండారెడ్డి పల్లి సర్పంచ్ ఇంటికి దారిలేదని కెటిఆర్ నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్దం అని సవాల్ విసిరారు. నేను ఆయన ఇంటికి దారి ఉందని చూపితే కెటిఆర్ శిక్షకు సిద్దమా అని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్దికోసం అబద్దాలు ప్రచారం చేస్తు న్నారని ఆరోపించారు.

వాస్తవాలు తెలుసుకో కుం డా ఆరోపణలు చేస్తున్న కెటిఆర్‌కు ప్రజలు బుద్ధి చెబతారుఅని ఆయన హెచ్చరించారు.రాజకీయ లబ్ది కోసం అసత్యప్రచారాలు చేయడం కెటిఆర్ మానుకోవాలని హితవు చెప్పారు.

## వ్యవసాయోత్పత్తుల సేకరణపై హరీష్ ఆరోపణలు చేయడం తగదు

### 12శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేస్తున్నాం

### కనీసమద్దతు ధర 7120 కింటాల్ పత్తికి చెల్లింపు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త:** వ్యవసాయోత్పత్తులు ముఖ్యంగా వరి,పత్తి సేకరణపై మాజీ మంత్రి హరీష్‌రావు ఖమ్మంలో లేని పోని ఆరోపణలు చేయడం తగదని కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డిఅన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పత్తికి క్వింటాల్‌కు రూ. 7120 కనీస మద్దతు ధర చెల్లిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 3,66,140లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని ఆయన తెలిపారు. మీకంటే మేము మూడులక్షల అధికంగా కొనుగోలు చేశామని హరిష్‌రావు గుర్తుచేసుకోవాలని ఆయన సూచించారు.సగటు నాణ్యతా ప్రమాణాలు ఉండాలంటే పత్తికి 9లక్షల తేమ ఉండాలి కానీ మేం 12శాతం తేమ ఉన్నా కొనుగోలు చేస్తున్నామని ఆయన తెలిపారు. వడ్లుకొని కూడా వారం రోజుల్లోనే బోనస్ పడుతుందని ఆయన వివరించారు. ఎనుముల రేవంత్ అంటేనే ఎగ్గొట్టే రేవంత్ అని హరీష్ అంటున్నారు కానీ ఎనుముల రేవంత్ అంటే ఎస్యూరెన్స్ రేవంత్‌రెడ్డి అంటారని ఆయన భాష్యం చెప్పారు. బట్టి అంటేనే బ్రాండ్ అని హరీష్ గుర్తుపెట్టుకోవాలని సూచించారు.

## ఎండి ఆదేశాలతో మెహదిపట్నంలో రెస్టారెంట్ సివరేజ్ కనెక్షన్ తొలగింపు

**హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** జలమండలి నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న ఓ రెస్టారెంట్ సీవరేజ్ కనెక్షన్‌ను జలమండలి అధికారులు తొలగించారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్3 పరిధి మెహదిపట్నంలోని కింగ్స్ రెస్టారెంట్ యజమానులు అనుమతి లేకుండానే 250 ఎంఎం డయా సివరేజ్ పైపులైన్ కనెక్షన్ తీసుకున్నారు. దీంతో పాటు ఆ రెస్టారెంట్ నుంచి వచ్చే అధిక సివరేజ్ వల్ల మెయిన్ రోడ్‌పై తరచూ సివరేజ్ ఓవర్ ఫ్లో అయ్యేది. ఇటీవల ఎండి అశోక్‌రెడ్డి అక్కడ పర్యటించిన సమయంలో ఈ విషయం బయటపడటంతో కనెక్షన్ కట్ చేయాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. దీంతో ఈ రోజు ఆ రెస్టారెంట్ సివరేజ్ పైపు లైన్ కనెక్షన్ తొలగించారు. అక్రమంగా నల్లా, సివరేజ్ కనెక్షన్లు కలిగి ఉన్న వాళ్లు వాటిని క్రమబద్ధీకరించుకోవాలని ఎండి అశోక్ రెడ్డి వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆసుపత్రులు, హోటళ్లు, బేకరీలు, మాల్స్, తదితర వాణిజ్య, బహుళ అంతస్తు భవన సము దాయాల నిర్వాహకులు తప్పని సరిగా సిల్ట్ చాంబర్లు ఏర్పాటు చేసుకోవాలని పునరుద్ఘాటించారు. జలమండలి అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా తాగునీటి నల్లా, సివరేజ్ పైపు లైన్ కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఎవరైనా అక్రమ నల్లా, సివరేజ్ కనెక్షన్లు గుర్తిస్తే జలమండలి విజిలెన్స్ బృందానికి 9989998100, 9989987135 ఫోన్ నంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.

## డబ్బు ప్రభావంతో మహారాష్ట్రలో బిజెపి గెలుపు

### ప్రియాంక చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన మాజీ ఎంపి వి.హనుమంతరావు



**హైదరాబాద్,నవంబరు 23,ప్రభాతవార్త:** మహారాష్ట్రలో డబ్బు ప్రభావంతో బీజేపీ గెలిచిందని ఇది మోడీ అమిత్‌షా గెలుపు కాదని అదానీ అంబానీ గెలుపని మాజీ ఎంపి హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో వయనాడ్ లో ప్రియాంకా గాంధీ అత్యధిక మెజార్టీ తో గెలిచిన సందర్భంగా ఆమె చిత్రపటానికి వి. హనుమంతరావు క్షీరాభిషేకం చేసి విజయోత్సవం నిర్వహించారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రియాంకా గాంధీ వయనాడ్ ఉపఎన్నికల్లో నాలుగు లక్షల మెజారిటీ తో గెలిచి ఇందిరా గాంధీ మనుమరాలుగా చరిత్ర సృష్టించింది అన్నారు. అక్కా, తమ్ముడు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస పార్టీనుంచి 16మంది ఎమ్మెల్యేలు గెలిచిన ప్పటికి ప్రియాంక విజయంతో యావత్ భారత దేశంలో ప్రియాంక గాంధీ తిరిగితే కాంగ్రెస్ అధికా రంలోకి వస్తదనే నమ్మకం ప్రజలలో కలిగింది. ప్రజలు కాంగ్రెస్‌ను ప్రియాంకను ఆదరిస్తున్నారు. ప్రియాంక గాంధీ వయానాడ్ లో అత్యధిక, రికార్డ్ స్థాయి మెజారిటీ తో విజయం సాధించడం పట్ల వి.హెచ్ హర్షం వ్యక్తం చేసినారు.మొదటిసారి చట్ట సభలలో అడుగుపెఉతున్న ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు వి.హనుమంతరావు తెలిపారు. ప్రియాంక గాంధీకి మంచి రాజకీయ భవి ష్యత్ ఉన్న నేత అని ఆమె మరిన్ని ఉన్నత పద వులు పొందాలని వి హెచ్ అన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో మోడీ అమిత్‌షాలు గెలవలేదని ఆదాని, అంబానీలు వారి డబ్బులు గెలిచాయని అన్నారు.

## నీలోఫర్‌లో పసికందు అపహరణ

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి),నవంబరు 23ప్రభాతవార్త:** వైద్యంకోసం పసికందుతో నీలోఫర్ ఆసుపత్రి వస్తే ఒగుర్తు తెలియని మహిళ వైద్యం చేయిస్తానని నమ్మించి తీసుకుని ఉడాయించిన సంఘటన శనివారం నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం జహీరాబాద్ ప్రాంతానికి చెందిన హసినా బేగం, గఫార్ దంపతులకు నెల రోజుల క్రితం పసికందుకు జన్మనించారు. పసికందు ఆరోగ్య పరిస్దితి నిలకడగా లేకపోవడంతో అక్కడి వైద్యులు చికిత్సనిమిత్తం నీలోఫర్ తీసుకువెళ్లమని సూచించారు. ఈమేరకు శనివారం బాబును నీలోఫర్‌ఆసుపత్రిలో చూపించేందుకుగాను లైన్‌లో నిల్చుంది. గుర్తుతెలియని మహిళ వారి దగ్గరకు వచ్చి తనకు వైద్యులు పరిచయమని తాను బాబుకు వైద్యసేవలు చేయించుకుని తీసుకుని వస్తానని హసినాబేగంతోపాటు,తల్లిని నమ్మించింది. ఆ గుర్తు తెలియని మహిళా మాయమాటలు నమ్మి వారు పసికందును ఇచ్చారు.మీరు ఇక్కడనే ఉండండి అని చెప్పి పసికందును తీసుకుని అక్కడ నుంచి వెళ్లిపోయింది.ఎంత సేపటికి ఆ మహిళా రాకపోవడంతో వారు నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన విషయమై ఫిర్యాదు చేశారు. పోలీసులు కిడ్నాప్‌కు గురైనట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.కాగా బాధితురాలి హాసినా బేగం ఆసుపత్రి సెక్యూర్టీ వైఫల్యం మూలంగానే తమ బాబు అదృశ్యమైనట్లు వాపోయారు.పోలీసులు ఆసుపత్రిలోని సిసి కెమోరాల పుటేజ్‌లతోపాటు బయట పెట్టిన సిసి పుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.



## చైనా టూర్‌లో భారత్ జోడీ అదుర్స్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత పాల్గొంటున్న తొలి టోర్నమెంట్‌లో భారత్ స్టార్స్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ అదరగొడుతోంది. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఈ జంట దూసుకెళుతోంది. ప్రపంచ మూడో ర్యాంక్ ద్వయం డెన్మార్క్‌కు చెందిన కిమ్ అస్ట్రుప్-అండెర్స్ ర్యారప్ రస్ముసేన్‌తో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ 21-16, 21-19తో గెలిచింది. 47 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ తొలి గేమ్‌లో స్పష్టమైన ఆధిపత్యం కనపరిచింది. ఒక్కసారి కూడా స్కోరును సమం కానివ్వలేదు. రెండో గేమ్‌లో మాత్రం గట్టిపోటీనే ఎదురైంది. డెన్మార్క్ జంట తీవ్రంగా పోరాడటంతో పలు మార్లు స్కోరు సమమైంది. చివర్లో స్కోరు 19-19 వద్ద సమంగా ఉన్నప్పుడు భారత్ జోడీ వరుసగా 2పాయింట్లు నెగ్గి విజయాన్ని ఖరారు చేసుకుంది.అలాగే పురుషుల సింగిల్స్ విభాగంలో భారతన నవంబర్ వన్ లక్ష్య సేన్‌కు నిరాశ ఎదురైంది ప్రపంచ 3వ ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన అండెర్స్ అంటోన్సన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 15-21తో ఓడిపోయాడు. 53 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో లక్ష్యసేన్ తొలి గేమ్‌లో మూడుసార్లు ఆధిక్యంలోకి వెళ్లి దానిని వృధా చేసుకున్నాడు. రెండో గేమ్‌లో మాత్రం అంటోన్సన్‌దే పై చేయిగా నిలిచింది.

## ముస్తాక్ ట్రోఫీలో హైదరాబాద్ గెలుపు

### 179 పరుగుల భారీ తేడాతో మేఘాలయ ఓటమి

**ఢిల్లీ:** దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు మేఘాలయను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో భారీగా 179 పరుగుల తేడాతో హైదరాబాద్ జట్టు గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ తిలక్ వర్మ మరో అరుదైన ఘనత సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో ప్రత్యర్థి మేఘాలయపై రెచ్చిపోయాడు. ఇటీవలె దక్షిణాఫ్రికా రెండు సెంచరీలు బాదిన అతడు మరో శతకం చేశాడు. దీంతో టీ20ల్లో వరుసగా మూడు సెంచరీలు సాధించిన తొలి బ్యాటర్‌గా తిలక్ రికార్డు సృష్టించాడు. హైదరాబాద్ కెప్టెన్‌గా బరిలోకి దిగిన అతడు ప్రత్యర్థి జట్టు మేఘాలయపై 67 బంతుల్లోనే 14 ఫోర్లు, 10 సిక్స్‌లతో 151 పరుగులు సాధించాడు.

ఈ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోరర్ శ్రేయస్ అయ్యర్ 147 పరుగులను తిలక్ అధిగమించాడు. టీ20 ల్లో 150+ స్కోరు చేసిన తొలి భారత్ బ్యాటర్‌గాను నిలిచాడు. తిలక్ వర్మ రాణించడంతో హైదరాబాద్ జట్టు 4 వికెట్లు నష్టానికి 248 పరుగులు చేసింది. మరో ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 55 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించాడు. రాహుల్ బుద్ధి 30 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. అనంతరం లక్ష్య ఛేదనలో మేఘాలయ 69 పరుగులకే కుప్పకూలింది. అనికేత్‌రెడ్డి 4/11, తన్మయ్ త్యాగరాజన్ 3/15 దెబ్బకు కుదేలైంది. దీంతో హైదరాబాద్ 179 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.



## ఐసిసి టోర్నమెంట్‌కు నో

### పాక్ పర్యటనకు భారత్ వ్యతిరేకత

### ఇతర దేశాల్లో ఆటకై గతంలోనూ పలు టీమ్స్ నిరాకరణ

**ఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహించే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ పాల్గొనే విషయమై ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. అయితే పాక్‌లో పర్యటించేందుకు భారత్ ఇప్పటికే నో చెప్పింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించే వివిధ టోర్నమెంట్లలో ఆయా దేశాల్లో పర్యటించేందుకు గతంలోనూ పలు క్రికెట్ జట్లు నో చెప్పాయి. ఐసీసీ టోర్నమెంట్ల నిర్వహణ బాధ్యతలు సభ్య దేశాలకు ర్యాండమ్‌గా వస్తాయి. ఇలా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ ట్రోఫీ కోసం ఇండియన్ క్రికెట్ టీమ్‌ను పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించింది. ఇక వివిధ సందర్భాల్లో ఇలా మరో దేశంలో ఐసీసీ టోర్నమెంట్ ఆడేందుకు గతంలో కూడా చాలా దేశాల జట్లు నిరాకరించాయి. ఐసీసీ వన్డే వరల్డ్ కప్-1996కు భారత్, పాకిస్థాన్, శ్రీలంక ఆతిథ్యమిచ్చాయి. ఇందులో నాలుగు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకు శ్రీలంక ఆతిధ్యం ఇవ్వాల్సి ఉంది. ఆస్ట్రేలియా, వెస్టిండీస్, జింబాబ్వే, కెన్యాతో మ్యాచ్‌లు జరగాలి. కానీ టోర్నమెంట్‌కు 14 రోజులు ముందు జనవరి 31న కొలంబోలోని సెంట్రల్ బ్యాంక్‌లో బంబు పేలుడు జరిగింది. భద్రతాకారణాల దృష్ట్యా ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్లు శ్రీలంక వెళ్లేందుకు నిరాకరించాయి. అలాగే తమకు మ్యాచ్ పాయింట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. అయితే దీన్ని శ్రీలంక బోర్డు వ్యతిరేకించింది. దీనిపై ఓటింగ్ నిర్వహించగా, ఇందులో ఒకసారి ఐసీసీ, మరోసారి శ్రీలంక నిర్ణయాలకు మద్దతులభించింది. చివరకు రద్దయిన ఈ రెండు జట్ల మ్యాచ్‌లకు మొత్తం 4 పాయింట్లు సాధించిన లంక పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఆస్ట్రేలియాను ఓడించి ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. అలాగే ఐసీసీ వరల్డ్ కప్-2003లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఈ సారి టోర్నీకి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యా సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చాయి. అయితే అప్పట్లో జింబాబ్వేలో రాజకీయ హింస చెలరేగింది. దీంతో హారారేలో ఆడేందుకు ఇంగ్లాండ్ టీమ్ నిరాకరించింది. మ్యాచ్ క్యానిల్స్ అవ్వడంతో నష్టపోయిన జింబాబ్వేకు పూర్తి పాయింట్లు ఇచ్చారు. దీంతో గ్రూప్ దశలో ఆ జట్టు మొత్తం 14 పాయింట్లు సాధించి సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది. మరో వైపు ఇంగ్లండ్ జట్టు 12 పాయింట్లు మాత్రమే సాధించి టోర్నీ నుండి ఎలిమినేట్ అయింది.

ఇదే టోర్నమెంట్‌లో భద్రతా కారణాలతో న్యూజిలాండ్ కూడా నైరోబిలో కెన్యాతో మ్యాచ్ ఆడేందుకు నో చెప్పింది. దీంతో ఈ మ్యాచ్‌లో కూడా కెన్యాకు పాయింట్లు దక్కాయి. అయినప్పటకీ న్యూజిలాండ్ సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది. ఇక ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2009కు ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చింది. అయితే జింబాబ్వే క్రికెటర్లకు బ్రిటన్ ప్రభుత్వం వీసాలు ఇచ్చేందుకు ఆంక్షలు పెట్టింది. దీంతో ఈ టోర్నీలో ఆడేందుకు జింబాబ్వే నిరాకరించింది.ఫలితంగా ఐర్లాండ్, నెదర్లాండ్స్ తర్వాత మూడవ అసోసియేట్‌దేశంగాఉన్న స్కాట్లాండ్ ఈ టోర్నమెంట్‌కి అర్హత సాధించింది.



## టేబుల్ టెన్నిస్‌లో స్నేహిత్‌కు కాంస్యం

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యుటీటీ) జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ, స్టార్ ప్లేయర్ సురావజ్జుల స్నేహిత్ కాంస్య పతకంతో మెరిశాడు. మోకాలి గాయం నుండి కోలుకుని మెడల్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. గాయం తరువాత బరిలోకి దిగిన తొలి టోర్నీలోనే అతడు సత్తా చాటాడు. హర్యానాలోని పంచకులతో జరిగిన ఈ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్లో స్నేహిత్ 4-11 11-5, 11-7, 8-11, 10-12, 5-12తో పయాన్ జైన్ చేతిలో ఓడి చివరకు కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. తొలి గేమ్‌ను ప్రత్యర్థికి చేజార్చుకున్న స్నేహిత్ వరుసగా రెండు, మూడు గేముల్లో గెలిచి పోటీలోకి వచ్చాడు. అ తర్వాత వరుసగా మూడు గేములు చేజార్చుకుని ఫైనల్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయాడు.

## గవాస్కర్ ట్రోఫీలో 218 పరుగుల ఆధిక్యంలో టీమిండియా

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో భారత్ పట్టు బిగిస్తోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాపై భారత్ 216 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.. తొలి రోజు కెప్టెన్ జస్ప్రిత్ బుమ్రా నిప్పులు చెలరేగడంతో ఆసీస్‌ను ఆలౌట్ ప్రమాదంలో నెట్టిన టీమిండియా రెండో రోజు సంపూర్ణ ఆధిపత్యం చలాయించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లు తడబడిన చోట ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ 90 పరుగులతో నాటౌట్‌గాను, కేఎల్ రాహుల్ 62 పరుగులతో నాటౌట్‌తో కుమ్మేశారు. ప్రపంచ స్థాయి పేస్ దళాన్ని అలవోకగా ఎదుర్కొన్న ఈ జోడీ అజేయ అర్ధ శతకాలతో కంగారూ బౌలర్లను కంగారెత్తించింది. బంతి మరీ బౌన్స్ కాకపోవడంతో నింపాదిగా ఆడుతూ టీమిండియా ఆధిక్యానిన 200 దాటించారు. రెండో రోజు ఆట ముగిసే సరకి భారత్ జట్టు వికెట్ కోల్పోకుండా 172 పరుగులు చేసింది.

దాంతో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా బోణీ కొట్టే దిశగా సాగుతోంది. ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు న్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా జస్ప్రిత్ 5/30, హర్షిత్ రానా 3/48ల ధాటికి తొలి సెషన్‌లోనే కుప్పకూలింది. దాంతో టమిండియాకు పరుగుల ఆధిక్యం లభించింది. అయితే ఆస్ట్రేలియా పేసర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఏ పొరపాటు చేయకుండా ఆడారు. ఓపెనర్ యశస్వీ, రాహుల్ స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు వీళ్లు అదిరే ఆరంభానిచ్చారు. మొదటి రోజులా పిచ్ అనూహ్యంగా బౌన్స్ కాలేదు. దాంతో నఆస్ట్రేలియా పేస్ దళం ఏ మాత్రం ప్రబావం చూపలేకపోయింఇ. కాసేపు ఓపికగా డిఫెన్స్ ఆడిన ఈ ఇద్దరూ ఆ తర్వాత బ్యాట్ ఝుళిపించారు యశస్వీ దూకుడు కనపరిచినా రాహుల్ మాత్రం తొందర పడ లేదు. కంగారూ కెప్టెన్ కమిన్స్ హ్యూహాలను దెబ్బకొడుతూ ఈ ఇద్దరు చకచక సింగిల్స్, డబుల్స్ తీశారు. లియాన్‌ను సైతం సమర్థవంతంగా ఎదుర్కొన్న రాహుల్, యశస్వీల జోడీని విడదీసేందుకు కమిన్స్ ఎన్ని ఎత్తులు వేసిన ఫలించ లేదు. వీరిద్దరూ అర్ధ శతకాలు బాదడంతో రెండో రోజు ఆట పూర్తియ్యే సరిగి టీమిండియా 218 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.












## అదానీకి తెలిసే జరిగాయని అమెరికా కోర్టులో వాదనలు

**వాషింగ్టన్, నవంబరు 23:** అదానీ లంచాల కుంభకోణంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో అదానీ కంపెనీలో టోటల్ ఎనర్జీ పెట్టుబడుల వ్యవహారంపై కూడా పెద్ద చర్చ కొనసాగుతోంది. గౌతమ్ అదానీసాగర్ అదానీలు భారత దేశంలోని అతిపెద్ద సోలార్‌పార్క్‌లో కొంతభాగాన్ని ఫ్రాన్స్‌కు చెందిన టోటల్ ఎనర్జీస్‌కు విక్రయించిన సంగతి తెలిసిందే. పెట్టుబడుల్లో భాగంగా అదానీకి చెందిన రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలో ఫ్రాన్స్ సంస్థ పెట్టుబడులు పెట్టే సమయానికి అదానీకి అమెరికాలో అనుమానాస్పద లంచాల గురించి దర్యాప్తు జరుగుతున్న సంగతి తెలుసని ప్రాసిక్యూటర్లు వెల్లడించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ చూసిన చట్టపరమైన పత్రాల్లో ఉన్నట్లు వెల్లడించింది. సదరు విదేశీసంస్థ ఖవ్డా సోలార్ వాటాను కొనుగోలు చేసినప్పుడు ఆరోపించిన లంచం, మోసం స్కీమ్‌పై యూఎస్ అధికారులు అదానీలను విచారిస్తున్నారని తమకు తెలుసా అనే దానిపై వివరణ కోసం శుక్రవారం చేసిన అభ్యర్థనకు టోటల్ ఎనర్జీస్ వెంటనే స్పందించ లేదు. సోలార్ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి 2024 మధ్యకాలంలో భారతీయ అధికారులకు వాగ్దానంచేసి, ఆ తర్వాత అక్రమచెల్లింపులు చేశారని, భారతీయ వ్యాపారవేత్త గౌతమ్‌అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీతో పాటు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కి చెందిన మాజీ సీఈవో సహా 8మందిపై యుఎస్ ప్రాసిక్యూటర్లు అభియోగాలుమోపారు. సెప్టెంబర్ 2024లో ఖవ్డా సోలార్ పార్క్‌లో 1.15 గిగావాట్ల సోలార్ ఇన్‌స్టాలేషన్‌లలో 50 వాటా కోసం అదానీ గ్రీన్ ఎనర్జీతో జాయింట్ వెంచర్‌లో టోటల్ ఎనర్జీస్ 444మిలియన్ డాలర్లు చెల్లించింది. వాస్తవానికి ఇది లంచం ఆరోపణలకు కేంద్రంగాఉన్న ప్రాజెక్ట్.అయితే ప్రస్తుతం కొనసాగుతున్న క్రిమినల్‌కేసులో ఫ్రెంచ్ ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీ పేరులేదు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై అదానీ గ్రూప్ ఆరోపణలను పూర్తి నిరాధారమైనవిగా పేర్కొంది. నేరారోపణల ప్రకారం ఎఫ్‌బిఐ ప్రత్యేక ఏజెంట్లు అదానీ గ్రీన్ ఎనర్జీ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ సాగర్‌అదానీకి సెర్చ్‌వారెంట్, గ్రాండ్ జ్యూరీ సబ్ పోనాతో మార్చి 2023లో సేవలందించారు.



## సిల్వర్ ఇటిఎఫ్‌లకు డిమాండ్

**కోల్‌కతా, నవంబరు 23:** ఇటీవల కొత్తగా ఈటీఎస్‌ల పెట్టుబడులు ఆకట్టుకుంటున్నాయి. దీంతో యేడాది కాలంగా ఇటిఎఫ్ నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) విలువ నాలుగు రెట్లు ఎగిసింది. వెరసి గత నెల వెండి ఇటిఎఫ్‌ల ఏయూఎం రూ. 12,331 కోట్లను తాకింది. 2023 అక్టోబర్‌లో ఈ విలువ కేవలం రూ.2,845 కోట్లుగా నమోదైంది. ఇన్వెస్టర్లు సిల్వర్‌ను దేశీయంగా పెరుగుదలతో పాటు, రాజకీయ, భౌగోళిక అనిశ్చితులకు హెడ్జింగ్‌గా భావించడం ఇందుకు జతకలిసినట్లు రేటింగ్ సంస్థ పేర్కొంది. ఈ వివరాల ప్రకారం, సిల్వర్ ఇటిఎఫ్‌లకు 2022లో తెరతీశారు. వీటి అందుబాటు, పారదర్శకతల కారణంగా రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి వీటికి డిమాండ్ పెరుగుతోంది. దీంతో సిల్వర్ ఇటిఎఫ్ ఫోలియోల సంఖ్య 215 శాతం జంప్ చేసి 4:47 లక్షలకు చేరింది. 2023 అక్టోబర్‌లో ఇది 1.42 లక్షలు మాత్రమే. ఈ కాలంలో నికర పెట్టుబడులు 24శాతం ఎగశాయి. రూ.643 కోట్లను చేరాయి. మరోపక్క మార్కెట్లో 2023 ఏప్రిల్‌లో 8 వెండి ఇటిఎఫ్‌లు నమోదుకాగా, 2024 ఆగస్టు 12కు పెరిగిన ఇక్రా అనలిటిక్స్ మార్కెట్ డేటా హెడ్, సీనియర్ వీపీ అశ్వినీ కుమార్ వెల్లడించారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, రాజకీయ, భౌగోళిక అనిశ్చితులు కొనసాగుతుండడంతో సిల్వర్ ఇటిఎఫ్‌లకు డిమాండ్ కొనసాగుతున్నట్లు కుమార్ అంచనావేశారు. సులభంగా స్టోర్ చేయగలగడం, తగినంత లిక్విడిటీ, చౌక వ్యయాలు వంటి అంశాలు సిల్వర్ ఇటిఎఫ్‌లకు ఆకర్షణను పెంచుతున్నాయి. ఫిజికల్ కొనుగోళ్లకు జీఎస్టీ వర్తించే సంగతి తెలిసిందే. స్టాక్ ఎక్స్‌చేంజీలలో లిస్ట్ కావడంతో పెట్టుబడులకు లిక్విడిటీ కూడా ఉంటుంది. యూనిట్ల రూపంలో సులభంగా లావాదేవీలు చేపట్టవచ్చని కుమార్ తెలియజేశారు. ఇతరత్రా పెట్టుబడులు ఉత్తమ రిటర్నులను కూడా అందజేస్తాయి. నెలరోజుల్లో 7.6శాతం, 3నెలల్లో 16 శాతం, 6 నెలలు పరిగణిస్తే 20.25 శాతం సగటున రాబడినిచ్చాయి. ఏడాది కాలాన్ని తీసుకుంటే 32.5 శాతం రిటర్నులు అందించాయి. ఇదేకాలంలో గోల్డ్‌ఇటిఎఫ్ రాబడులతో తరచుగా ఇవి అధికం కావడం విశేషం.



## వాణిజ్యం


## ప్రపంచ కుబేరుడిగా ‘మస్క్’

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంలో ఎలాన్ మాస్క్ (ఎలోన్ మస్క్) కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ కారణంగానే ఆయన సంపద కూడా భారీగా పెరుగుతోంది. తాజాగా 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో కనిపిస్తున్నాయి. ఎన్నికల రోజు నుంచి టెస్లా స్టాక్ 40 శాతం పెరగ్గా, శుక్రవారం ఒక్కరోజే 3.8 శాతం పెరిగింది. దీనితో మాస్క్ సంపద 320 బిలియన్ డాలర్ల మార్కును దాటేశారు. ప్రస్తుతం ఆయన 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో ప్రపంచ కుబేరుడిగా చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌తో సన్నిహిత సంబంధాల కారణంగానే మాస్క్ సంపద భారీగా పెరిగినట్లు నిపుణులు వెల్లడిస్తున్నారు. అదేక్రమంలో ట్రంప్ తన కార్యవర్గంలో మసక్కు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఇది కూడా ఓ కారణంగా చూస్తున్నారు. ఇక, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు మాస్క్ మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనతో కలిసి ప్రచారం చేయడంతో పాటు పెద్ద మొత్తంలో విరాళాలు కూడా ఉన్నాయి. ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించాక మసక్కు ఆయన కార్యవర్గంలో కీలక బాధ్యతలు అప్పగించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) సంయుక్త సారథులుగా మాస్క్, వివేక్ రామస్వామిలను నియమించారు.




## స్టాక్ మార్కెట్‌పై మహారాష్ట్ర ఎన్నికల ప్రభావం..

**ముంబై, నవంబరు 23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపిస్తాయా లేదా, చూపిస్తే వచ్చే సోమవారం స్టాక్‌మార్కెట్ తీరు ఎలా ఉంటుంది. గతంలో ఎలా ఉందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్‌పై మహారాష్ట్ర ఎన్నికల ప్రభావం తగ్గుతుందా, పెరగనుందా.. ఈ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్‌లో చాలా సర్వేలు బీజేపీ నేతృత్వంలోని కూటమి గెలుస్తుందని చెప్పాయి. ఈ క్రమంలో వెలువడిన ఫలితాలలో బీజేపీకూటమి మెజారిటీ 145 స్థానాల కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే ఈ ఎన్నికల ఫలితాల ప్రభావం వచ్చే సోమవారం స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపుతుందా.. చూపితే ఎలా ఉంటుందనే వివరాలను ఇక్కడ తెలుసుకుందాం. దీనికి ముందు పలు ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ కూటమి గెలుస్తుందని చెప్పడంతో శుక్రవారం స్టాక్‌మార్కెట్లు పుంజు కున్నాయి. స్టాక్ మార్కెట్లు 7వారాల క్షీణత తర్వాత అద్భుతమైన పునరాగమనం చేశాయి. దీనికి ముందు అదానీ లంచం కేసు కూడా స్టాక్‌మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ నేతృత్వంలోని మహాకూటమి విజయం సాధిస్తే స్టాక్‌మార్కెట్లు ఇంకా పుంజుకుంటాయని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. కానీ మరికొంతమంది మాత్రం తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీలో హంగ్ ఏర్పడే అవకాశం ఉంటే స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకులకు లోను కావచ్చని నిపుణులు చెబుతున్నారు. బీజేపీ విజయం మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరుస్తుందని అంటున్నారు. మరి కొంత మంది మాత్రం స్టాక్ మార్కెట్ ప్రభావాన్ని అతిగా అంచనా వేయవద్దని హెచ్చరిస్తున్నారు. అయితే గతంలో ఎన్నికల సమయంలో స్టాక్ మార్కెట్లు ఎలా ప్రభావితం అయ్యాయనే విశేషాలను కూడా ఇప్పుడు చుద్దాం. గతంలో స్టాక్ మార్కెట్ తీరు మహారాష్ట్ర ఎన్నికల సమయంలో స్టాక్ మార్కెట్ పనితీరు గతంలో ఎలా ఉందంటే, 2004 -2009 సమయంలో నిఫ్టీ 165.43 స్థాయికి చేరుకుంది. (2009 -2014)లో 53, (2014-2019)లో 45.31, (2019 -2024)లో 119.85 పెరిగింది. ఇదే సమయంలో సెన్సెక్స్ 197.04, 59.75, 45.44, 93.62 వృద్ధి చెందింది. ఇది ఆర్థిక వృద్ధి, సంక్షోభాల నుంచి కోలుకోవడం, కోవిడ్19 వంటి సవాళ్ల సమయంలో హెచ్చుతగ్గులకు లోనైంది.



## వచ్చే యేడాది నుంచే టెలికం కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ప్రభుత్వం టెలికాం నిబంధనలను ఎప్పటికప్పుడు మారుస్తుంది. టెలికాం చట్టంలో కొన్ని కొత్త నిబంధనలు చోటు చేసుకున్నాయి. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ సహా దేశంలోని అన్ని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లను ప్రభావితం చేసే ఒక ప్రధాన నియమమార్పు జనవరి 1, 2025 నుండి అమలులోకి రాబోతోంది. రైట్‌ఆఫ్ వే పర్మిట్ రూల్ జనవరి1 నుంచి అమలులోకి వస్తుంది. అన్ని రాష్ట్రాలు దీనిని అనుసరించాలని ఆదేశించింది. ఆప్టికల్ ఫైబర్ లైన్లు, టెలికాం టవర్ల సంస్థాపనను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) సెక్రటరీ నీరజ్ మిట్టల్ ఒక లేఖలో, రో పాలసీలలో రాబోయే మార్పుల గురించి సంబంధిత అధికారులకు తెలియ జేయాలని రాష్ట్రాలను కోరారు. కొత్తఆర్‌ఒడబ్ల్యూ నియమాలు దేశంలో టెలికాం మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని పెంచుతాయని, భారతదేశం అంతటా 5జి టెక్నాలజీని వేగంగా రోల్ అవుట్ చేయడానికి కూడా దోహద పడుతుందని మిట్టల్ చెప్పారు. నవంబర్ 30లోగా సమాధానం ఇవ్వాలి. ఇది ఆప్టికల్ ఫైబర్, టెలికాం టవర్లను ఏర్పాటు చేయడంలో వేగవంతం చేయనుంది. టెలికాం ఆపరేటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు కూడా దీని నుండి చాలా సహాయం పొందబోతున్నారు. ఈ విషయమై అన్ని రాష్ట్రాల కార్యదర్శులకు డీఓటీ సెక్రటరీ నీరజ్ మిట్టల్ లేఖ రాశారు. నవంబరు 30 లోగా ప్రతి ఒక్కరూ భరోసా కల్పించాలని. జనవరి 1 నుంచి రో పోర్టల్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయని తెలిపారు.కొత్త రూల్ జనవరి 2025 నుండి అమలులోకి రావాలని, ప్రస్తుతం ఉన్న రో రూల్ ఇక్కడితో ఆగాలని లేఖలో పేర్కొన్నారు. అంటే ఇప్పుడు కొత్త రూల్ అమల్లోకి రానుంది. కొత్త రూల్ వచ్చిన తర్వాత, రాష్ట్రాలకు మరింత అధికారం ఇవ్వనుంది. తద్వారా ఈ విషయంపై అధికారానికి స్పష్టత ఇవ్వవచ్చు. రో రూల్ అంటే ఏమిటి? ఆర్‌ఒడబ్ల్యూ నియమం అనేది ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తిపై మొబైల్ టవర్లు, ఇతర టెలికాం స్థాపన కోసం ప్రమాణాలను తప్పనిసరి చేసే సూచనల సమితి. ప్రజా భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తుంది. అందుకే ఈ నియమాన్ని ఆస్తి యజమానులు, టెలికాం ప్రొవైడర్లు ఇద్దరూ తప్పనిసరిగా అనుసరించాలి. ప్రాపర్టీ యజమానులు, టెలికాం ప్రొవైడర్లు రో నియమాలను మాత్రమే అనుసరిస్తారు. ఎందుకంటే దీని కింద ప్రజల భద్రత, పారదర్శకతకు చాలా ప్రాముఖ్యతఇస్తుంది. జనవరి1, 2025 నుండి కొత్త నియమం రాబోతోంది.



## బిట్‌కాయిన్ ఆల్‌టైమ్ రికార్డు

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికలో ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం విదితమే. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ విలువ క్రమక్రమంగా పెరుగుతోంది. ఫస్ట్ టైం 99వేల డాలర్లు దాటి రికార్డు సృష్టించింది. త్వరలోనే బిట్‌కాయిన్ విలువ లక్ష డాలర్లకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాగా క్రిప్టో కరెన్సీల విషయంలో ట్రంప్ వైఖరి పాజిటివ్‌గా ఉండొచ్చనే అంచనాలే ఈ కాయిన్ వాల్యూ పెరగడానికి కారణమని విశ్లేషిస్తున్నారు. గత రెండు వారాల్లో బిట్ కాయిన్ విలువ 40శాతం పెరిగింది. 2022లో 17వేల డాలర్లుగా ఉన్న క్రిప్టో కరెన్సీ వాల్యూ ఆ తర్వాత రెండేళ్లలో లక్ష డాలర్ల రికార్డుకు చేరువవ్వడం విశేషం. మరోవైపు మునుపెన్నడూ లేని విధంగా బిట్‌కాయిన్ వాల్యూ పెరగడంతో సెంట్రల్ బ్యాంకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. క్రిప్టో కరెన్సీ విలువ ఇలానే పెరిగితే పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదముందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.